శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము,

ఉద్దాలకోపాఖ్యానము.

పూర్వము చిత్తోపశాంతినిమిత్తమై మాయావైచిత్ర్యంబు చెప్పఁబడియె. ఇప్పుడు చిత్తంబు చంచలంబైనను దృఢమైన యోగాభ్యాసంబువలన నుపశమించునని యుద్దాలకోపాఖ్యానంబున నిరూపింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె, ఓ శ్రీరామచంద్రా! అకరితగా నతివిస్తారమైనట్టియు దుర్జయమైనట్టియు మిక్కిలి మోహకారిణియైనట్టియు విషమైనట్టియు పరమాత్మునియొక్క శక్తియగుటచేఁ బరమాత్మసంబంధమైన యీమాయ యిట్లు ప్రకాశించుచున్నది. కావున నీమాయ యెప్పుడు విషమమైనది. ఇది ప్రమత్తచిత్తనియతిసంకటము నొందించుచున్నది. కావునఁ జిత్తము నాక్రమించడపుమాత్రమైన పరమపురుషలంబుకంటె వినాగా నే ప్రయత్నముచేతనైన నీమాయవలన సంభవించిన సంసారము చెడి మహారోగము శమింపదు, సమాధివలన బహిర్ముఖమైనప్పుడు వర్ణాశ్రమక్రమవశంబునఁ బ్రాప్తమైన వర్తమానకార్యమును మాత్రము ననాదరబుద్ధిచే క్షణమాత్రము పొందుచున్నట్టియు భూతభవిష్యత్కాలములయందుఁ జేయఁబడని చిత్తము చిత్తరాహిత్యమునఁగా నిర్వికల్పత్వమును బొందుచున్నది. నేనిట్లు చేయఁగలనన్న మనోవ్యాపారరూపమైన సంకల్పమును, ఇది నాకుఁ గలుగుఁ గాక యనెడి ప్రార్థనారూపమైన యాశను, గడచినదానిని స్మరించుటయనెడి యనుసంధానమును ప్రతిక్షణమందు వర్జించియుంటేని వెంటనే పవిత్రమయిన యుత్తమత్వమునఁగాక జీవన్ముక్తరహితమయిన పదవిఁ బొందఁగలవు.

ప్రత్యగాత్మలక్షణము.

రిక్తచిత్తమనఁగా వికల్పరహితమయిన చేతనమే దిగ్దేశకాలపరిచ్ఛేదరహితమైన యాత్మచైతన్యమే ప్రత్యగాత్మయనఁబడుచున్నది. అది నిర్మలస్వస్వభావముగలదగుటవలన నా ప్రత్యక్చైతన్యమందుఁగల నామరూపములనఁగా నవిద్యావల్లనైన కళంకము లేదు. ఏదశయందు మనస్సు నష్టమగుచున్నదో ఆదశయే జీవన్ముక్తదశయు నదియే విదేహముక్తియు నదియే పరమాత్మసంబంధమయిన యవస్థయు నదియే సర్వజ్ఞతయు నదియే తృప్తియు నానందతయు నగుచున్నది. సోఽహమనఁగా నుత్సాహముతోఁగూడిన నిశ్చయము. అనఁగా నాత్మానాత్మవివేకహేతువులైన ప్రమాణతర్కములచేఁ దనచిత్తమును దేహాభిమానముచేతి యవివేకమునుండి పైకి లేవనెత్తి పౌరుషప్రయత్నముచేత నధ్యాత్మశాస్త్రంబులతో నాత్మవేత్తలైన సత్పురుషుల సదాచారక్రమంబులతోటి గూర్చవలయును. ఓ శ్రీరామచంద్రా! ఇంక నాత్మానుసంధానక్రమంబును జెప్పెద నాకర్ణింపుము.

—◆—

ఆత్మానుసంధానక్రమము.

ఓ శ్రీరామచంద్రా! పలుకుచు, విడుచుచు, గ్రహించుచు, కన్నులు తెఱచుచు, మూయుచు, నిట్టులే జ్ఞానస్వరూపము నాశ్రయించి యీ ప్రలాపాదులను సల్పుచున్నావో అట్టి ప్రలాపాదులను స్వసన్నిధిమాత్రముచేఁ బ్రవర్తింపఁజేయుచున్నట్టియు సర్వసాక్షియైనట్టియు నిర్వికల్పమైనట్టియు ననంతమైన చిన్మాత్రమనఁగా జ్ఞానమాత్రమునందే యెల్లప్పుడు నిస్సంకల్పుఁడవై తత్పరుఁడవుగమ్ము. అనఁగా నేజ్ఞానంబుచే సకలవ్యవహారంబులు చేయుచున్నావో అనంతమైన యాజ్ఞానమే నేనని భావించుచు నిస్సంకల్పుండవై యుండుమని తాత్పర్యము.

శుభాశుభములన్న భేదదృష్టిలేనివాఁడవై యాశారూపమైన విషూచికను శాంతిఁ బొందఁజేసి నష్టమైన యిష్టానిష్టములన్న దృష్టులు గలవాఁడవై జ్ఞానసారమునందు తత్పరుఁడవుగమ్ము? నేను, అతఁడు, ఇతఁడు, అది, ఇది, నీది యనెడి భేదవాసనలను విడిచిపెట్టి సకలమైనసృష్టికి నధిష్ఠానమైన బ్రహ్మమొక్కటే సత్యమన్న నిశ్చయంబుచే నంతస్థమైన జ్ఞానమాత్రమందు తత్పరుఁడవుగమ్ము. అహంకారరూపమైన పాశమూలము నిశ్శేషముగా ఛేదించి దృశ్యము చెడిపులమును విడిచిపెట్టి మనస్సును మిక్కిలి నిర్మలముగాఁ జేయుచు స్వకీయమైన సంవిత్తియనఁగా జ్ఞానమందుఁ దత్పరుఁడవుగమ్ము. చేతనాచేతనాత్మకమైన జగంబునందుఁ దాను పరుఁడను అనే భేదభావనను విడిచి కేవలముగా నాత్మానుసంధానము గల్గి వజ్రస్తంభమువలె స్థిరుఁడవై నిర్వికల్పుఁడవుగమ్ము.

ఆకారరహితమైనట్టియు, నిశ్చలమైన స్వసంవిత్తియనఁగా నాత్మసంబంధమైన జ్ఞానమునం దెప్పుడు స్థితిగలుగుచున్నదో అప్పుడు సంసారభ్రమకు కారణమైన మోహము క్షీణించుచున్నది. ఎల్లప్పుడు నాత్మస్వరూపమును బరోక్షమనఁగా తాను గాఁజూచుచున్నట్టియు నందువలననే యానందమయమైన స్థితిగలపురుషునికి మధురమైన రసాయనము ప్రతికూలమైన విషమువలె నున్నది అనఁగా నాత్మానందముకన్న నితరమయిన యానందము లభించుటలేదని తాత్పర్యము.

సంసారవాసనలచేఁ జిత్తము పీవరత్వమును బొందినట్లగుచుండఁగా నంతరిక్షమందు మేఘములు గ్రమ్మినప్పుడు కాంతి లక్ష్మివలె నాత్మజ్ఞానము మూఁడగుచున్నది. ఆచిత్తమునకు పీవరత్వమనఁగా స్థూలత్వము. అదియెట్లనిన వినుము.

ఆత్మగాని దేహాదికము నాత్మయని భావనవలన దేహమాత్రమందే యాస్థగలబుద్ధి దేహసంబంధమైన పుత్త్రకళత్రాదులచేతను భృత్యాదిబాహ్యవర్గముచేతను చిత్తము పీవరత్వమును బొందుచున్నది. ఈదేహమునేనన్న యహంకారాభిమానముచేతను యిది నాదియనే మమతారూపమైన మలవిలాసముచేతను చిత్తము పీవరత్వమునొందుచున్నది. ఆధులనే మనోదుఃఖములయొక్క వ్యాధులనే శరీరదుఃఖములయొక్క విలాసముచేతను సంసారమందు సత్యమన్న విశ్వాసముచేతను ఇది హేయమనఁగా విడువఁదగినదనియు ఇది ఉపాదేయమనఁగా గ్రహింపఁదగినదనియు ఈవిభాగముచేతను చిత్తము పీవరత్వమును బొందుచున్నది. పుత్త్రమిత్త్రదారాదులయందైన స్నేహముచేతను అపారమగుశ్రీయమనఁగా వస్తుతత్త్వము విచారించనంతవఱకు రమ్యముగాఁ దోఁచుచున్న స్త్రీలయొక్క రత్నములయొక్క లాభముచేఁ బ్రవర్తించిన ధనలోభముచేతను చిత్తము పీవరత్వమును బొందుచున్నది.

చిత్తము వైశిష్ట్యము దురాశలనెడి క్షీరపానములచేతను భోగములనెడి వాయుబలముచేతను పదార్థంబులయందైన రుచులనెడి స్వేచ్ఛాసంచారంబుచేతను స్థూలత్వంబు నొందుచున్నది. కావున కట్టిచిత్తపీవరత్వము నివారించుటకొఱకు ముందుగా నుద్దాలకుఁడువలె వైరాగ్యయుక్తమైన బుద్ధిచేఁ బంచభూతంబులను భేదింపఁబడినవిగాను క్షీణించినవిగాను గాంచి ధీరుఁడవైయంతఃకరణయందు విచారింపుమని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. ఓ భగవంతా ! యుద్దాలకమహాముని భూతపంచకముచే గ్రమంబుగా భేదించి యంతస్సునందు విచారణచేసెనో యావృత్తాంతంబంతయు నానతీయుమని పల్కఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఉద్దాలకుని వృత్తాంతము.

ఓ శ్రీరామచంద్రా ! పూర్వంబునందుద్దాలకమహాముని భూతబృందములవిచారణవలన పవిత్రమైన పరమదృష్టి నెట్లుపొందెనో యావృత్తాంతంబంతయుఁ జెప్పెద నాకర్ణింపుము. మహోన్నతమైన గంధమాదన పర్వతమునందొక ప్రదేశమునందు వికసించినపుష్పసమూహంబులుగలకర్పూరవృక్షంబులచే వ్యాప్తమయినదియు, సకలఋతువులపుష్ప వృక్షములుగలదియొక్క పరిసరంబునం దుద్దాలకుండనే యొకమునీంద్రుండుండెను. అతండు ముందుగా నల్పమైన ప్రజ్ఞగలవాఁడు విచారశూన్యుఁడును పొందబడని యాత్మపద విశ్రాంతి గలవాఁడునునయి పరకాలముండె. పిమ్మట శుభమైనబుద్ధి యుదయించెను.

పిమ్మట క్రమంబుగా యమనియమంబులచేతను, తపమాచరించుటచేతను, వేదాంతశాస్త్ర పర్యాలోచనముచేతను సంసారదుఃఖ నాశకరమైన వివేకముపుట్టఁగా నిట్లాలోచించెను. ఏవస్తువు

నందు విశ్రాంతినొందినవాఁడు దుఃఖింపఁడో, ఏవస్తువును బొంది మఁగల జననమరణంబుల నొందఁడో పొందఁదగిన వస్తువులలోఁ బ్రధానమైన యావస్తువెద్ది? సకలమైన మనస్సంకల్పములచే విడువఁబడి నట్టియు, పరమపావనమైన యట్టి పదంబునందు మేరుగిరిశిఖరంబున క్షేమంబుగఁ జిరకాలమె ప్పుడు విశ్రాంతినొందెదను? దీని ననుభవించితిని ఇఁకనిది యనుభవింపఁదగినదియనెడి చంచలంబు లయిన భోగసంపదలు మరలఁబుట్టినట్లుగా నిశ్శేషముగా నాయంతస్సునందే జీర్ణత్వము నెప్పుడు పొందుచున్నది.

సంకల్పంబులనే తరంగములు గల్గినట్టియు, విస్తారమైన తృష్ణయనెడి నదిని యుత్తమమైన చిత్తమనెడి నౌకచే నెప్పుడు తరించెదను. ఇచ్ఛానిచ్ఛలు లేకయు హేయోపాదేయంబులు లేకయు స్వప్రకాశస్వరూపమైన పదంబునందు ముదంబందుచు నెప్పుడుండఁగలను? శాంతిఁ బొందిన మనమునఁగా సంకల్పములు లేనిదై నిర్వికల్ప సమాధిచేఁ బర్వతగుహయందుండి యిటునటు చలింపకుండ [illegible] మెప్పుడు పొందెదను. అంశవిభాగములేని పరమాత్మయొక్క ధ్యానరూపమయిన విశ్రాంతి యనఁగా నిర్వికల్పసమాధియేది గలదో దానికే మాన్యత్వమును బొందియున్న నా యొక్క శిరస్సునందు [illegible] పక్షులు తృణములచే నిర్మింపఁబడిన గూఁడువలె నెన్నఁడుంచగలవోయని యిట్లు చింతాపరుండై [illegible] స్థలమందు సుఖంబుగాఁ గూర్చుండి మాటిమాటికిని ధ్యానాభ్యాసము చేయు [illegible] మర్కటంబువలెఁ జంచలమైన చిత్తంబు విషయంబులవలన నపహరింపఁబడుచుండఁగా [illegible] సమాధియందు స్థైర్యంబు నొందఁడాయెను.

ఓ రామా! యొకప్పుడు పయినున్న విషయంబులను బరిత్యజించియు పిమ్మట కపిచంచలంబైన చిత్తంబాంతరంబులయిన మనోరథ కల్పితవిషయంబుల నొందుచుండెను. మఱియొకప్పుడు [illegible] యమ్మైన యా యాంతర విషయంబును గూడ వదలించు [illegible] యత్ననిమనంబు బాహ్యవిషయంబుల నొందకుండ [illegible] పక్షివలె [illegible] పోవును ఒకప్పుడు రజోగుణంబధికమయి నప్పుడు [illegible] నంబుదయించిన సూర్యుని కాంతి వంటి విస్తారమైన తేజఃపుంజమును గాంచుచు సత్వగుణంబధికంబగు నప్పుడు నిర్మలమైనయాకాశంబును చూచుచుండెను. తమోగుణంబధికంబగునపుడు మిక్కిలి సాంద్రమైన తమస్సును గాంచుచుండెను. గుణత్రయంబు నణఁగినప్పుడే తెలియుటే కదేదియుఁ దెలియకయుండును

ఇట్లా మునీశ్వరుఁడు మిక్కిలి వ్యాకులచిత్తుడై ధ్యానవృత్తియందుఁ జరించుచు [illegible] గుచు నగ్గిరి గుహాంతరంబుల [illegible] నంతట సకలజనులకును బొందశక్యముగానట్టియు, మృగపక్ష్యాది జంతువిరహితంబైనట్టియు, అట్టి పర్వతశిఖరాగ్రమందైన యొకగుహను మోక్షదశను వలెఁ బొంది యందుఁ బుష్పంబులతోఁ గూడిన పత్రంబులచేనాస్తరణము నుగల్పించి యందున్న [illegible] బఱచి చిత్తవృత్తిని [illegible] బునొందించుచు [illegible] పద్మాసనంబుగఁగా రెండుపాదంబులను రెండుతొడలమీదట నునిచియా పాదమూలంబులచే, వృషణంబుల [illegible] హస్తంబులు [illegible] తగులునట్లు [illegible] నిశ్చలమైన దృష్టిచే నాసాగ్రమునుఁ జూచుచుఁ జంచలములయిన మనస్సునే

మృగంబును వాసనాజాలంబున మునుంగకుండ లేదనే త్త్రిలనఁగా వానియందాసక్తి నొందకుండఁ జేసి నిర్వికల్పసమాధిస్థుఁడై యిట్లు విచారించెను. ఎట్లనిన.

మూఢమైన యోమనస్సా! యీసాంసారిక వృత్తులచే నీకేమి ప్రయోజనము? అత్యంతదుఃఖములను సంగతి కార్యంబులను క్షణంబు లాచరింపఁదగదా? ఉపశమంబనెడి యమృతంబును విడిచి పెట్టి భోగంబులను గుఱించి యెందుకు పరుగెత్తుచున్నావో? వాంఛాకల్పవృక్షవనమును విడిచిపెట్టి విషవృక్షంబుల వనంబు నొందుచున్నావు. ఓమనస్సా నీవు పాతాళంబునకేగినను, బ్రహ్మలోకంబునకేగినను, ఉపశమమనెడి యమృతంబు వినాగా మోక్షంబు నొందఁజాలవు. భావాభావమయంబులనఁగా దృశ్యాదృశ్యంబులైన సదసద్వస్తువుల విషయంబైనస్వరూపంబుగలిగినట్టి విచిత్రంబులైన యీజగత్కల్పనలన్ని భయంబుచేతనే దుఃఖంబుకొఱకే యగుచున్నవి గాని యెక్కుడును సుఖంబుకొఱకు గావు.

కావున నోమూఢచిత్తమా! శబ్దాదివిషయములైన యీచెడువృత్తులతోఁ గూడికొన్నవలె వ్యర్థంబుగా నేలకుఁ దిరుగుచున్నావు? విశేషంబునలన క్రియ్యారూపమయిన కించిత్తుప్రయోజనంబు నొందఁగలవో యేశమంబుగల్గుటచే స్వరూపసుఖంబునొందఁగలవో అట్టిశమంబునందు నీవెందుకు స్థిరత్వము నొందవో చెప్పుమా. శబ్దమును వినవలయునన్న యిచ్ఛచేత వ్యర్థంబుగా శ్రోత్రేంద్రియత్వంబునొందితివేని గానమందాసక్తిగల మృగమువలె క్షయము నొందకుమా.

ఓమూఢచిత్తమా అస్పృశ్యసుఖంబునను భోగించెదనని యిచ్ఛచే కేవలదుఃఖంబుకొఱకే త్వగింద్రియత్వంబునొంది స్త్రీసంబంధమైన స్పర్శసుఖమందాసక్తిగల గజేంద్రమువలె బంధము నొందకుమా. దుష్టాన్నమును భుజించు యిచ్ఛచే జిహ్వేంద్రియత్వంబు నొందితివా ముదిపరను మాంసఖండంబునం దాసక్తిగల మత్స్యంబువలె నాశమొందకుమా. సుందరమైనరూపంబును చూడఁగోరి నేత్రేంద్రియత్వంబునొంది యగ్నిజ్వాలయందాసక్తిగల మిడతవలె దహింపఁబడకుమా? గంధమందాసక్తిగలిగి ఘ్రాణేంద్రియత్వంబునొంది శరీరంబనెడి పద్మకోటరంబునఁ దుమ్మెదవలె బాధంబునొందకుమా.

ఈప్రకారముగా మృగాదులొక్కొక్క విషయంబుచేతనే యాసక్తిచే నశించుచుండఁగా నీశబ్దాదులన్నిటిచేతను వ్యాప్తమైన నీకు సుఖమెట్లుగలుగుచున్నదో యాలోచించుము. నిన్నట్లు బంధించుటకై వాసనాజాలము దట్టముగ వ్యాపించియున్నది. కావున నా యా వాసనలను విడిచి శమము నొందితివేని సకలసంతోషములు గలుగుచున్నవి. నిన్నిప్పుడిట్లు శాసించవలెను. అట్లుకంటె వేఱుగా చిత్తమనేదియేది యనేవిచారముగలపురుషునకుఁ జిత్తము కనఁబడదు. అనఁగాఁ జిత్తస్వరూపము విచారించక యున్నంతవఱకును చిత్తముసిద్ధముగానున్నది గాని చిత్తమేదియని విచారించినప్పుడు చిత్తమెచ్చటను గనఁబడదని తాత్పర్యము.

మనుబిల్వఫలంబులోనే యుండు బ్రహ్మాండంబట్లు సంభవించదో దేశకాలాదులచే హద్దుగని మాత్మతత్త్వము సూక్ష్మమైన నామరూపసంబంధ యగునట్టుగా నే సంభవించదు; ప్రాగంగము మొదలు

కొన్ని శిరస్సుపర్యంతము వేర్వేరములుగా నాచే విచారింపఁబడినప్పటికి నీదేహమందు నహంకర్తమున కర్తృత్వమైన జీవస్వభావమెన్నటికిని బోలఁజాలదుగదా. జీవని వ్యవహరించుచున్న పదార్థమేమిట? ఏవస్తువున కీయుర్వియనఁగా నింతయనే ప్రమాణము, ఏకత్వమనఁగా నొకటియను సంఖ్యయును అన్యతయనఁగా దనకంటె భేదమును మహత్త్వాణుత్వములనెడి పరిమాణభేదంబులు మననేయిట్టి కల్పనలు లేవో తనకన్న నన్యమైన ప్రకాశమునఁ బ్రకాశింప జేయఁబడనట్టియు, అన్నిటిని వ్యాపించినస్వరూపము గలయొక్క సంవేదనమనఁగా జ్ఞానమాత్రముననే జగత్త్రయంబునను పూరింపఁబడిన దివ్యగుణములెల్లను గలదానిగాఁ భావించుచున్నాము.

ఓ చిత్తమా! ఇట్లు జ్ఞానస్వరూపుఁడనగుటచే స్వయంప్రకాశస్వరూపుఁడనైన నాయందు నీవు దుఃఖమునకుఁ గారణమైన దానవైతివి. గావున నిట్టి నీవు వివేకమువలనఁ బుట్టినబోధచే నావల్ల సంహరింపఁ బడుచున్నావు. ఇదిమాంసము, ఇదిరక్తము, ఇవి యెముకలు, ఇవి ప్రాణవాయువులు ఇట్లు ప్రకాశించుచున్న దేహమందు అహంకారమునకు ఫలమైన నేను నేనని చెప్పఁదున్నాఁడు. అనఁగా నిదంతా అహంతలనఁగా నిదియనునదంతకును నేననేయహంత్వమునకు బోధంబువలన నిదియని ఇదంతచే గ్రహింపఁబడెడి గత్తము నామములయందహంతచే గ్రహింపఁబడెడి నేననే పదార్థమేదియుఁగాదని భావము. జ్ఞానేంద్రియకర్మేంద్రియ వ్యాపారంబులను నాయందు వ్యవహరింపఁ బడుచున్నందున నాత్మకన్న నన్యంబులుగాఁ జూపఁబడుచున్నవి గావున నేనని యహంత నీయందు ప్రయోగించదు. అనఁగా నిది నాదియని తనకంటె భేదంబుగా వ్యవహరింపఁబడుచున్నందున నీవే నేనని యభేదంబుగా వ్యవహరింపంబడదని భావము.

ఘ్రాణజిహ్వాత్వక్ శ్రోత్రనేత్రములును కర్మేంద్రియంబులును నావియని చెప్పఁబడుచున్నందున నేను గాను. ఈజగమంతయుఁ గనఁబడుచున్నవన్నియు నేనుగాదు. లేక యీజగత్సంబంధమైనవేవియు నేను గానని స్థిరమైనను ప్రకాశించెడి దృష్టిరూపి గలదో యదియే స్వప్రకాశమైనదిగాని శరీరసంబంధపరిచ్ఛిన్నమైన యహంతయనఁగా శరీరమాత్రమే నేనను నట్టి భావమువాస్తవంబుగాదు. అజ్ఞానమువలనఁ బుట్టినందున భూతత్త్వమైన బహిర్భిన్నాహంకారమనఁగా బహిర్భిన్నమైన యాకారమున్నదనెడి యహంకారమను మహారణ్యంబున మదించిన గోమాయువుచే గోత్రనాశకమువలె నేను చిరకాలము బాధింపఁబడితిని. ఇప్పుడీయజ్ఞానరూపమైన తస్కరుఁడు నాయప్రమత్తత నాచే తెలియఁబడెను గావున స్వరూపమనెడి సర్వస్వమును నపహరించిన యీయజ్ఞానతస్కరుని మరల నాశ్రయింపను.

మూర్ఖతాములైన యో చక్షురాదీంద్రియములారా! వాసనలనఁగా నిట్లు ప్రవర్తించుమను శక్తి యిన్నులేనప్పటికిని పూర్వజన్మముల యనుభవించిన వ్యసనరూపములైన పాపములయందు ప్రవర్తించు సామర్థ్యము గలిగినందున మీకు వాసనలు కారణముగావు. గావున వాసనలను విడిచిపెట్టి అనఁగా వాసనాశక్తిలేకుండ మీవ్యాపారములయందు ప్రవర్తింపుఁడి. లేదా దుఃఖంబునొందెదరు. ఇంద్రియములనే యోభావములారా! తనువలనఁ బుట్టినశరీరములలో గోత్రనాము పురుగులు నలె మీరును బుట్టినతృష్ణచే మీరు వ్యర్థకాలంబుగా నశించుచున్నారు.

సర్వేంద్రియంబులను కోశమనఁగా ధనాగారమువలె జీవింపఁదగిన యోచిత్తమా! నీవుపూర్వోక్తమైన కారణంబనఁగా వాసనవలన నేంచుచున్నావుగావున నిర్వాసనముగా సకలేంద్రియములలో నేకత్వము నొంది యంతకంటేమేలుగా నీస్వరూపమును లేనిదిగావిచారించి యేకమైనట్టియు, నిర్మలమైనట్టియు, బోధస్వరూపము గలదానవగునట్లుగాను శమించిన వ్యాపారము గలదానవై నిర్వాణంబునొందుమా. అనంతమైనట్టియు, విషయంబులవలనఁ బుట్టినట్టియు, విషరూపమైన విషూచికను అహంకారరూపమైన వాసనను, ఇష్టవస్తుపరిత్యాగ రూపమైన మంత్రయోగంబుచే నేర్పుగాఁ బోఁగొట్టి భవరహితమైనట్టియు, భయరహితమైనట్టియు, భగవంతుండవు కమ్ము. అనియిట్లు **పల్కి వెండియు నుద్దాలకుండిట్లనియె.**

సంకల్పంబులనెడి వృక్షంబులు గల్గినట్టియు, తృష్ణలనెడిలతలు గలిగినట్టి మనస్సనెడి యరణ్యము ఛేదించి చిదాకాశస్వరూపమగు విస్తారమైన భూమిని బొంది యథేచ్ఛముగా విహరించెదను. ఎందువల్ల నిర్మనస్కుండనగుటచే కేవలస్వరూపుండనైతినో అందువల్ల బ్రహ్మభావము నొందితిని.

కావునఁ దాపత్రయశాంతిచే నిర్వాణస్వరూపుండనైతిని పరిపూర్ణుండనగుటచే నిరంతుండనైతిని. సకలకామంబులను బొందినవాఁడనగుటచే నేకాంక్షయు లేనివాఁడనైతినిగావున దేహమందునిచ్ఛలేనివాఁడనైతిని. నిష్కృతియుండనైతినిగావున విజయుండనైతిని. ఇంక స్వచ్ఛతయనే మకిలముల రాహిత్యము, ఊర్జితయనెడి ధైర్యహీనత్వతయు, సత్తయచే సద్రూపత్వము, హృద్యయనె సర్వప్రియత్వము, సత్యతయనెడి యబాధ్యత్వము, జ్ఞతయనే జ్ఞానపరిపూర్ణత్వము, ఆనందితయనెడి ఆనందరూపత్వము, ఉపశమితయనె నిర్వికారతయు, సదోదితయనేయు స్వయంప్రకాశత్వము, ముదితయచే పుణ్యకర్మప్రీతియు, పూర్ణతయనే వ్యాప్తతయు, సత్యయచే వాస్తవతయు, ఉదారతయనె ఉత్కృష్టతయు, శాంతిమత్తయనే బ్రహ్మవేత్తృత్వంబును దెలియజేసి సుఖకాంతిగలుగుటయు సమతయచే శీతోష్ణాదిసామ్యంబు, ఏకతయచే భేదాభావంబును, సర్వేకతయనె సర్వాత్మకత్వంబును నిర్భయతయనే నిర్భాసంబును, క్షీణద్విత్వ వికల్పయనే ద్వైతాద్వైతవికల్పంబులు లేకపోవుటయు నవిచేయిట్టి నిత్యాభ్యుదయములు గల్గినట్టియు, స్వచ్ఛమైనట్టియు సౌభాగ్యాభ్యుదయంబు గల్గినట్టియు, హృదయకల్పములైన యీస్వచ్ఛతాదులగు శాంతులు నిత్యంబును నాత్మయందే రతిగల నారుమ్యతావశయందనఁగా సమానిపదలిపెట్టిన సముద్రంబున నాహృదయంబును విన్నోదింపఁజేయుచున్నవి.

అనఁగా బహిర్ముఖుండైనప్పుడు స్వచ్ఛతాదులు గల్గియుండునని భావము. అని యిట్లాయుద్దాలకుండు శుద్ధమైనమనస్సుచే నిట్లు యుంచి, బద్ధపద్మాసనుండై యధర్వ నిమీలితాక్షుండైయుండి గట్టిగాఁ గొట్టఁబడిన ఘంటానాదముగల్గినట్టియు, అంతవల్లనంతటా వ్యాపించిన నాదము గల్గినట్టియు కుండలంబువలె మండలాకారంబుగల ఘంటయొక్క నాదంబునువలె నత్యుచ్చతరమైన నాదముగల యోంకారంబును బ్రహ్మరంధ్రపర్యంతము వ్యాపించిన నాదముగలుగునట్లుగాఁ గావించెను.

ఇట్లోంకారము నుచ్చరించుచున్న యుద్దాలకు నకు స్వరూప చైతన్యంబనఁ బోంకా

సుషుమ్నస్తంభి యూర్ధ్వముఖంబుగా వ్యాపించుచుండఁగా నర్ధమాత్రతోఁగూడిన త్రిమాత్రలుగలయకారోకార మకారాత్మకమగు ప్రణవముయొక్క యేకప్రకారంబగు నత్యుత్కృష్టమైన ప్రాణవాయువుగల యకారాత్మకంబగు ప్రథమభాగంబు స్ఫుటమై ధ్వనిగలదై యాధ్వనితోఁగూడినశరీరమునిగలదయి యుండఁగా రేచకమనే పేరుగల ప్రాణవాయువుయొక్క నిష్క్రమణంబనఁగా బయటవెడలుటక్రమము సముద్రోదకంబును పానముచేసిన యగస్త్యముని యాసముద్రంబును బలహీనస్వంబుగా గావించినట్లుగా సకలశరీరంబును వాయుహీనంబుగాఁజేసెను.

అట్లుచేయఁగా రేచకంబుచేవిడువఁబడిన ప్రాణవాయువు చైతన్యంబుచే బాధింపఁబడిన యంబరంబునఁదరికట్టఁబడియుండఁగా నప్పుడు హృదయాగ్ని రేచకంబుచే ప్రజ్వలింపఁబడిన దైనందునమున్న జ్వాలామాలికలుగలదై పాపరూపమైన దేహంబును దహించెను. ఈప్రాణాయామముయొక్క ప్రథమక్రమంబగు రేచకరూపమైన యీయవస్థయు నిద్రాసమవృత్తిపర్యంతము చేయఁబడినదే గానిదుఃఖప్రదమైనట్టియు, మహామునీంద్రులవల్ల బలాత్కారంబుగా ప్రాణనిరోధ ద్వారామునో నిరోధమును జేయఁదగిన హఠయోగంబువలనఁ జేయఁబడినది కాదు.

ఇట్లుచిద్రసంబుచే సంతర్పింపఁబడిన యంబరంబున ప్రాణవాయువు నరికట్టినయనంతరంబున దేహివలనఁజిత్తంబునకు సమసిద్ధిగలుగుచున్నదో అట్టి ప్రణవముయొక్క ఉకారాత్మకంబగు రెండవభాగముయొక్క మూర్తిధ్యానావసరంబున నుంకారాంతంబునున్న యుదయముద్రాలకునకు నిష్కంపమనఁగా నిశ్చలమైనకుంభకంబచే ప్రాణాయామక్రియంబుగల్గెను. అనఁగా బ్రహ్మవిష్ణు రుద్రస్వరూపంబులైన యాకారోకారమకారంబులకు వర్ణత్రయము స్వరూపముగాఁ గలదగుటవలన నాయామూర్తి ధ్యానపూర్వకంబైన ప్రణవజపంబుచేఁ ప్రాణాయామప్రకారము ప్రతిపాదింపఁబడుచున్నదనిభావము.

అట్టికుంభకమందుశరీరముయొక్క బాహ్యాభ్యంతరములయందు దేహాకాశప్రదేశంబునఁ ప్రాణంబరికట్టఁబడుచున్నను యాప్రదేశంబునకు క్రిందను మీదను చలించకుండా వాయువు చక్క భస్త్రికయనఁగా తిత్తిలో సంక్షేపింపఁబడినట్లు సంక్షోభము నొందగా దేహాగ్ని చేదేహరూపమైనవపురముదహింపఁబడెను. ఆయగ్నిపేడునవలె తృణమాత్రములో శాంతింపఁగా తెల్లటితెల్లటిదయే భస్మకుంకుకర్పూరపు శయ్యయందుముఖంబుగాఁ బదులడినట్లు శరీరస్థలుగఁబడుచున్న అట్టిశరీరసంబంధమైన భస్మమొక్కటియే చూడఁబడియెను.

అట్టిభస్మంబు చంద్రవాయువుచేఁ బ్రకేగరఁగొట్టఁబడి శరత్కాలంబున సంపూర్ణమైన మేఘంబువలె గగనంబునవ్యాపించి తృణమాత్రంబున నదృశ్యంబయ్యె. ఈప్రాణాయామముయొక్క రెండవక్రమంబునందైన యీకుంభకరూపావస్థయు సుఖప్రదంబగు హఠయోగంబునను సరింపకయేయువ్యాపన్నవృత్తి పర్యంతంబనుసరింపఁబడియె. అంతచిత్తోపశాంతికి హేతువగు నోంకారముయొక్క మకారాత్మకంబైన మూఁడవభాగంబున మూర్తిధ్యానావసరంబున నోంకారోచ్చారణంబుగావించుచున్న యుదానంబునకు వాయుపూరకమనఁబడు పూరకంబనదె ప్రాణాయామక్రియంబుగల్గె. అప్పుడు ప్రాణవాయువు గగనంబునఁ జేరనసంబంధమైన యామృతముయొ

క్క మధ్యంబున నున్న హైమంబు స్వర్ణశేషిత ప్రాంతమును బోయుక్రమంబుగా గగనమధ్యమున నున్న యా ప్రాణవాయువులు గగనంబున నున్న ధూమంబులు శీతలమైన మేఘత్వంబును బొందెను; చంద్రమండలత్వంబు నొందెను. అట్టికళల సమూహంబుచే సంపూర్ణమైన చంద్రమండలంబున నట్టి ప్రాణవాయువులు సుధాధారారూపత్వంబును బొంది హృదయాకాశభాగంబున భాగీరథివలె శేషమైన శరీరభస్మరుమందంబరంబును దడిపెను. అంతట నా యుద్దాలకుని శరీరంబు చంద్రబింబంబువలె సుందరంబైన నాలుగుబాహువులుగల్గి శుభకరంబైన శ్రీమన్నారాయణాకారంబై ప్రకాశించెను. అందువలన నత్యంతమయంబులయిన ప్రాణవాయువులా శరీరంబును బూరించి యుత్కృష్టమైన కుండలినీశక్తిని యూర్ధ్వ బరివేష్టించి యంతట బరిపూర్ణములయి యుండగా నాయుద్దాలకుండు దేహస్థితిని దృఢముగా గావించి బద్ధపద్మాసనుండై స్తంభమందు గజంబును బంధించినట్లు గా నింద్రియసంచరంబును బట్టి బంధించి చంచరీకంబునవలె సతిచంచలంబగు మనంబును జింతలనెడు బావి హృదయస్థానంబు నాందించి సేతువనగా గట్టు లనునది బంధించినట్లుగా బలాత్కారంబుగా బంధించి నిశ్చలంబైన తారకలనగా కనీనికలును రెప్పలును గల నేత్రములను సంధ్యాకాల పద్మంబులభంగి నర్ధనిమీలితంబులుగా గావించి నాళ్ళియములుగల్గి ముఖంబున నుచ్ఛ్వాస నిశ్వాస రూపంబుగా బ్రవహించుచున్న ప్రాణాపానవాయువుల వేగంబు నుపశమింపంజేసి యింద్రియార్థంబులవలన సకలేంద్రియంబులను దొలుపట్టి యునగా విషయంబుల వంటకొండజేసి వానివట్ల ప్రాప్తంబులయిన బాహ్యభోగంబులను ధీరబుద్ధిచే దూరంబుగా విడనాడి అంతరభోగంబులను వ్యక్తిజ్ఞానమున్నందగుటచే జీవశక్తిని బంధించి పద్మాసనంబున మూలాధారంబును నిరోధించుటవలన ముఖంబున నిరోధింపబడిన కుంభముయొక్క సూక్ష్మమైన యితరరంధ్రములయందున్న వాయువులు నిరోధింపబడినట్లుగా నితరమయిన నవద్వారంబుల వాయువులను నిరోధించెను. అనగా కుంభముయొక్క ముఖమును నిరోధింపబడినందున సూక్ష్మమయిన యితరరంధ్రవాయువులను నిరోధింపబడినట్లుగా మూలాధారము నిరోధింపబడినందున నితరములయిన నవద్వారంబుల వాయువులను నిరోధింపబడెనని తాత్పర్యము.

ఆత్మతత్త్వప్రకాశముచే వ్యాప్తముయినట్టియు, పుష్పమాలికలచే నంతటను నలంకరింపబడిన కంధరంబును మేరుగిరి శిఖరంబునుంబలె ధరించెను. శిక్షింపబడిన తన మనంబును దహరమను నేరుగల హృదయాకాశంబున నను పాయంబులచే వశీకృతమయిన మత్తగజంబును వింధ్యప్రాంతమందయిన గాతమునందు వలెనిల్పి రక్షించెను.

పిమ్మట నా యుద్దాలకుండు శరత్కాలనభంబువలె వదిసర్గలంబయిన సౌమ్యత్వంబొందిప్రతిభాసవశంబున బుట్టిన వికల్పంబులను బోగొట్టి ప్రారబ్ధవశంబున బ్రాప్తమగుచున్న ప్రతిభాసంబులను యుద్ధంబున శూరుండు శత్రువులను ఖడ్గంబుచేతను వలెమనంబుచే ఛేదించెను. అట్టివికల్పసమూహంబు ఛేదింపబడగా నాయుద్దాలకుండు హృదయాకాశంబునగప్పబడిన వివేకంబను సూర్యుడుగల్గినట్టియు నల్లనికజ్జలంబనగా గాటుకను తిరస్కరించెడి తమస్సును జూచెను. అనగా వికల్పంబులకు హేతుభూతంబయిన యజ్ఞానంబును జూచెనని తాత్పర్యము.

ఆయుద్దాలకునిచే తమంబును శుద్ధసయుక్తకరణయందయిన వివేకంబుచేఁ బోఁగొట్టఁగా మహోహరంబయిన ప్రకాశరూపంబగు సత్త్వగుణ ప్రవృత్తిని బొందెను. పిమ్మట నాతేజస్సును బోఁగొట్టిన యనంతరంబున నతనిమనస్సు విశ్రాంతిఁ బొందక ఘనీభూతయు మందంబగుచు మాటిమాటికిఁ దామసవృత్తి రూపంబయిననిద్రను బొందెను.

పిమ్మట నామునీంద్రుఁడా నిద్రనుఁ గూడఁ బోఁగొట్టఁగా శూన్యాకారంబయిన వ్యోమసంవిస్తృతంబయ్యెను అదియును బోఁగొట్టఁబడఁగా నతనిమనస్సు జడత్వము నొందెను. పిమ్మట సూర్యుఁడు మంచునువలె నామోహంబును గూడఁ బోఁగొట్టఁగా నంతట సత్త్వాదిగుణ పరిణామ రూపమయిన శేషస్తత్త్వోన్ముఖాది చేతనాలన్నే ముక్తంబయిన యతనిచిత్తంబు నిర్వికల్పసమాధ్యవస్థను బొంది క్షణమాత్రము స్వాత్మయందు విశ్రమించి సేతువునఁగా గట్టుచేత నరికట్టఁబడిన ప్రవాహోదకము మళ్ళికరల స్వస్థానమును బొందినట్లుగా విశ్వస్వరూపమయిన సర్వాత్మక స్వరూప చయితన్యమును అనఁగా బ్రహ్మైక్య స్వరూపమయిన సంవిత్తును బొందెను.

అందు చిరకాలము స్వరూపానుసంధానవశమువలనను స్వాత్మానందంబు నాస్వాదించుచున్నను అతనిమనస్సు సువర్ణము నూపురత్వమును బొందినట్లు చిన్మయత్వంబు నొందెను. పిమ్మట నతనిచిత్తము చిద్రూపత్వమును విడిచి చిత్తుయొక్క వాస్తవరూపత్వంబు నొందినదగుచు ఘటమందున్న పంకము జలమింకిపోయిన పిమ్మట కొంతకాలంబున కాపంక రూపంబును విడిచిపెట్టి లోష్ఠముఁగా మెరుపకున్నట్లు స్వకీయమయిన చిత్తరూపంబును విడిచి యనన్యమయిన చిన్మాత్ర స్వరూపమాయెను. చిత్తమయి దృశ్యంబుఁగా దృశ్యంబును విడిచి శుద్ధమయినదయి సముద్రము తరంగాది భేదంబును విడిచి యేకాకారబుద్ధి గోచరంబయిన శుద్ధజలభావంబునువలె చిత్సామాన్యమునగా సర్వానువృత్తమయిన చిన్మాత్రరూపంబు నొందెను.

ఇట్లుస్వరూప సాక్షాత్కారంబు నొంది విదుషుండైన బాహ్యాభ్యంతరములయిన యింద్రియ వృత్తులుగల్గినట్టియు, విక్షేపరహితమయినట్టియు, శుద్ధమయినట్టియు, విస్తారమయిన చిదాకాశంబాయెను చిదాకాశంబునం దస్పృతరూపమయిన సముద్రంబునువలె దృశ్యదర్శన వర్జితంబయినట్టియు, ఉత్తమాస్వాదంబుగల యనంతమయిన యానందంబు నొందెను.

ఇతఁడు జీవభావంబు నతిక్రమించి చిదాకాశరూపమయిన యొకానొక భూమిని బొంది సత్తాసామాన్యనిష్ఠ మహానందసాగరుండయి యుండెను. పరమానందము నొంది సరోవరంబున నయ్యుద్దాలకుని చయితన్యంబు నదిరాజహంస శరత్కాల నిర్మలాకాశంబునఁ బూర్ణచంద్రుడువలె నుండెను. నిర్వాతస్థలస్థిత దీపంబు రీతిను, చిత్రలిఖిత ప్రతిమవలెను, నిస్తరంగసముద్రమువలెను వర్తించుటచే నిశ్చలుండయిన మేరువువలె నుండెను.

పిమ్మట సిద్ధలోకంబున నాయుద్దాలకుండు చిరకాలముండి యుత్తమ సిద్ధులను దేవతలను, అసంఖ్యాముగా జూచెను. అట్లప్పుడు గణంబులతోఁ గూడి వచ్చినట్టియు, శక్రసూర్యాది పదంబుల నొసంగఁదగినట్టియు, విస్తారంబయిన యానిదర్శనంబులగాంచి గంభీరంబైన తుం

బునకు మనసునకగలవాఁడగుటచే నాసిద్ధబృందంబులను బాల్యలీలనువలె నాదరింపవలసెను. ఇట్లా యుద్దాలకముని సూర్యుఁ డుత్తరాయణంబున నున్నట్లుగా నా మహానంద మందిరంబున నా లు మాసంబులుండెను. ఏజీవన్ముక్తపదంబున బ్రహ్మరుద్రాదులు సిద్ధసాధ్యాదులు నుందురో యట్టిజీవన్ముక్త పదంబునొందెను.

ఏ కారణంబున నాయుద్దాలకుం డానందరూపంబుచేఁ బరిణమించిన వాఁడగుటచే స్వస్వాతిరిక్తానంద రహితమైన పదంబునొందెనో యాకారణంబున సతనిసంవిత్తనఁగా జ్ఞానముస్వరూపాతిరిక్తమయిన యితరానందముగలది కాదాయెను. ఆనందరూపముచే స్వరూపమంతటఁ బ్రకాశించు చున్నందున నానందరహితమయినది కాదాయెను.

ఈవిధముగా సాధువులొక్క క్షణంబయినా మూరేంద్రయనసే పదంబునొంది మరలజననకారిణియగు ప్రపంచదృష్టినొందరో యట్టిశాశ్వతంబయిన శాంతంబగు పదంబునొంది యాయిమాసంబులనంతకు దూరంబుగా విడువఁబడిన స్వర్గాదులుగలవాఁడయి యుండి యనంతరంబున కనువిచ్చి పూర్ణచంద్రునితో సమానులయిన సిద్ధులనుజూచెను. స్త్రీలతోఁగూడిన విద్యాధరాధిపతులను జూచెను.

వారలు నాయుద్దాలకునిఁజూచి యోభగవంత! మాయొక్కలను గయికొని యనుగ్రహంబుతోఁ దమ్ముదుగనుంగొనుము. ఈవిమానంబు నధిష్ఠించి స్వర్గంబునకురమ్ము. స్వర్గమునొందుట కే గదా సకలమైనతపస్సులు మొదలైన కాయకష్టముల వల్లనైన నిఖిలకర్మంబులును జేయఁబడుచున్నవి. సకలలోకంబులయందయిన సంభోగసంపదలకెల్ల స్వర్గమే హద్దుగావున బ్రహ్మకల్ప పర్యంతము నీకభిమతంబులైన భోగంబులనుభవింపుమని యాసిద్ధాదులు ప్రార్థించుచుండఁగా వారలనాయుద్దాలకుండు గాంచి వీరలిటువచ్చినారని యథావిధిగ వారలఁబూజించి స్వర్గమందయిన సంసర్గాదుల యందాసక్తిలేనివాఁడయి యోసిద్ధులారా! మీరుయథేచ్ఛముగాఁజనుఁడనిపల్కి స్వవ్యాపారపరుండై యుండఁగా మిమ్మటనాసిద్ధాదులట్లు స్వవ్యాపారపరుండైనట్టియు, భోగాదులయందాసక్తిలేనట్టియు, ఆమునీంద్రునిగొన్ని దినంబులు సేవించి వారివారి స్థానంబులకుఁజనిరి. పిమ్మట జీవన్ముక్తుఁడైనయామునివర్యుఁడు వనాంతరములయందు మున్యాశ్రమంబులయందును యథేచ్ఛముగా సుఖంబుగావిశ్రమించుచు ననంతరంబుననిరంతరసమాధినిష్ఠుఁడై యొకప్పుడు పక్షంబునకు, నొకప్పుడుమాసంబునకు, నొకప్పుడు రెండుమాసంబులకు, నొకమారారుమాసంబులకు, నొకతఱివత్సరంబునకు,మఱియొకతఱిబహువత్సరంబులకు, సమాధినుండి బహిర్ముఖుఁడైలేచి స్వవ్యాపార పరుండయుం దిరుగుచున్నప్పటికి నేకమయిన చిత్తత్వంబుతో నేకీభవించి యెల్లప్పుడు నాత్మతాదాత్మ్యాభ్యాసంబువలన జగంబునందు సూర్యతేజంబువలె వంతటాసమతచేఁబరిపూర్ణ చిద్భావంబునొంది ఇట్టిసత్సామాన్యము యొక్క చిరకాలాభ్యాసంబువలనసత్తా సామాన్యమనఁగానెంతటుచిత్స్వరూపుఁడయినతా వేయున్నానన్న సత్యతనొంది యాదృశ్యమందు చిత్రలిఖితసూర్యుంభువలెనుదయాస్తమయంబులు లేనివాఁడై, యిట్టిజీవన్ముక్తపద లాభంబునొంది శంకాంత చిత్తుఁడును, విగళితజన్మపాశుండయు, క్షీణసందేహుండయి శరత్కాల గగనంబువలె శాంతుండయి, వ్యక్తంబయి,పూ

జీవితంబయి, స్ఫుటంబయి, అమలంబయి, అలేపకంబై, యొప్పెడి చిదాకాశంబునొందజనని వసిష్ఠముని శ్రేష్ఠుండానతిచ్చిన విని శ్రీరామభద్రుం డిట్లనియె.

ఆత్మజ్ఞానంబనెడి దినంబునకు సూర్యుడవు సంశయంబనెడి తృణంబున కనలుండవు, అజ్ఞానంబనెడి తాపంబునకు జంద్రుండవు నైనయో మహాత్మా! సత్తాసామాన్యంబనగా నేమి? ఆనతియ్యుడని వేడగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

సత్తాసామాన్య లక్షణము.

ఓ శ్రీరామచంద్రా! శాస్త్రంబులచేతను, యుక్తులచేతను, అనుభవముచేతను, లేశమయినను దృశ్యములేదన్న యభ్యాసముప్పల్లనగా భూతభవిష్యద్వర్తమానములనెడి కాలత్రయమందును వాస్తవంబుగా దృశ్యప్రపంచము లేదని నిరంతరానుసంధానవశంబున చిత్తమెప్పుడు భోక్తగా క్షీణించుచున్నదో అప్పుడు చిత్సామాన్యమనగా చిన్మాత్రస్వరూపుడయిన ఆత్మయనగా జ్ఞానస్వరూపుడయిన తానంతట సహజముగా బరిపూర్ణుడైయున్నానన్న యెఱుకయే చిత్సామాన్యమనబడుచున్నది. ఇదియె సంవిత్సామాన్యము.

ఇట్టి చిత్సామాన్య స్వరూపుడైన ఆత్మకప్పుడె సత్తాసామాన్యము గల్గుచున్నది. అనగా నంతట తానె సమముగా నున్నానన్న నిశ్చయమే సత్తాసామాన్యమనబడుచున్నదనియు, విశేషమనగా దృశ్యానుసంధానమునకు హేతువయినచిత్తము భోక్తగా లేనందున నాత్మకు స్వరూపసత్తయనగా తానేయున్నానన్న సత్తయే మిగులుచున్నదనియు భావము. చిత్తములయమయినందున నాచిత్తవృత్తియందు ప్రతిఫలించిన చైతన్యము నాచైతన్యదృశ్యములకు సంబంధమును గలుగజేసెడి చిత్తము లేనుగావున దృశ్యసంబంధ రహితమయినదగుచు నతిస్వచ్ఛమయినదయి రూపరహితమయినదివ్వలె నెప్పుడాత్మయందు లీనమగుచున్నదో అప్పుడనుభవించినదనగా చిత్తజీవాది కల్పనలేని కేవలచిదాత్మకు సత్తాసామాన్యత లభ్యమగుచున్నది.

చిత్తము బాహ్యాభ్యంతరములయందు స్ఫురించియే యీసకలము కించిత్తైనను లేదని నిశ్చయించి యెప్పుడాత్మయందు లీనమగుచున్నదో అప్పుడు సత్తాసామాన్యత సంభవించుచున్నది. దృశ్యస్ఫురణకాధారమయిన చిత్తము తనయుల్లాసమునగా దృశ్యకల్పనను బరిత్యజించి యంతర్ముఖమునగా స్వాత్మయందుంబయి యుండుటవలన మనస్సువలన స్ఫురించే దృశ్యంబులన్నియు స్ఫురింపకుండ కార్యముయొక్క అనయప్రంబులవలె క్రియాశూన్యము వినాగా వానంతట నవే స్వాత్మయందెప్పుడు లీనమగుచున్నవో అప్పుడు సత్తాసామాన్యత గల్గుచున్నది. తుర్యాతీతపదంబనగా జాగ్రత్స్వప్న సుషుప్తులనెడి యవస్థాత్రయమందు నభిమానముగల విశ్వతయిజస ప్రాజ్ఞులనెడి జీవత్రయంబుకంటె వేఱైనదయినట్టియు, జాగ్రత్స్వప్న సుషుప్తులనెడి యవస్థాత్రయమందు ననుసరించియున్న యేసాక్షి చైతన్యముగలదో అనగా సర్వమాత్మయేగాని యన్యమయినదేమియు లేదన్న పరిపూర్ణజ్ఞాన దృష్టిస్వరూపమయిన సాక్షిచైతన్యము తురీయమనబడుచున్నది. ఇదియే సంవిత్సామాన్యము.

ఇదిస్వాత్మయందు లీనమగుచుండగా నీనాల్గింటి నతిక్రమించి మిగిలిన సత్తాసామాన్యత తుర్యాతీతమనఁబడుచున్నది. ఇట్టితుర్యాతీతపదమనే యీపరమదృష్టి యనఁగా నిట్టిజ్ఞానావస్థ దేహముగల్గినట్టియు, దేహరహితు లయినట్టియు, ముక్తులయందే సంభవించుచున్నది. అనఁగా జీవన్ముక్తవిదేహముక్తులయందు సంభవించుచున్నదని భావము.

• ఈచెప్పఁబడిన స్వస్వరూపజ్ఞానమువలనఁగలిగెడి జ్ఞానదృష్టి సమాధినిష్ఠుఁడయినట్టియు లేక బహిర్ముఖుఁడయినట్టియు, కేవలజ్ఞానికే గలుగుచున్నదిగాని అజ్ఞానికెంతమాత్రము గలుగదు. అనఁగ బ్రహ్మమొక్కటియే యున్నదిగాని తదితరమేమియు లేదన్న జ్ఞానదృష్టి తుర్యమందున్నను తుర్యాతీతావస్థయందు బ్రహ్మమందు లీనమయిన నిట్టిజ్ఞానికి ముక్తిగలుగుచున్నదిగాని జ్ఞానశూన్యుఁడయినయట్టి యీదృష్టిలేని కేవలాజ్ఞునికి ముక్తిగలుగదని భావము.

జీవన్ముక్తులయిన సకలమహాత్ములు భూమియందు వర్తించుచున్నట్లును గగనవీథియందు వాయువులున్నట్లును, ఈజ్ఞానదృష్టియందే యుందురు. ఓశ్రీరామచంద్రా ! మేము మొదలయిన మునులు, నారదాదులును, బ్రహ్మవిష్ణుమహేశ్వరాదులు, ఈజ్ఞానదృష్టియందే యున్నాము. ఉద్దాలకముని సకలభయములను హరించెడి యీపదవి నవలంబించియీజగద్గృహంబున యథేచ్ఛముగా నుండి చాలాకాల మతిక్రమించిన పిమ్మట తుచ్ఛమయినదేహంబును విడిచి విదేహముక్తుఁడ నయ్యెదనని నిశ్చలబుద్ధిచే నిశ్చయించి పర్వతగుహాయందుఁ బల్లవంబులయందుఁ గూరుచుండి బద్ధపద్మాసనుండయి సగము మూయఁబడిన నేత్రంబులు గలవాఁడయి యాగురునిరోధంబువలన నవద్వారంబులను నియమించి మనస్సుచే విషయంబులను నింద్రియంబులను నియమించెను.

చిద్ఘనమనఁగా జ్ఞానసాంద్రమయిన స్వాత్మను భావించుచు ప్రాణనిరోధంబు గావించి సమముగానుంచఁబడిన కంఠంబుగలవాఁడయి ఖేచరీముద్రకను గుణంబుగాఁ దాలుమధ్యంబున జిహ్వామూలమును వ్యత్యయముగా లగ్నమగునట్లు గావించి బాహ్యాభ్యంతరములయందును పూర్వాపరోర్ధ్వాధోభాగంబులయందును శూన్యమందును భావాభావంబులయందును ప్రసరించని మనోవృత్తులు గలవాఁడయి దంతంబులచే దంతంబులు స్పృశింపక ప్రాణనిరోధంబుచే సమంబును స్వచ్ఛంబునగు ముఖకాంతిగలవాఁడై స్వస్వరూపసాక్షాత్కారమువల్లనైన సంతోషంబుచే పులకాంకురములు గలవాఁడయి స్వరూపచైతన్యము యొక్క నిరంతరానుసంధానమువల్ల సర్వానువృత్తమయిన చిత్సామాన్యమనఁగాఁ బరిపూర్ణజ్ఞానాకారవృత్తినిబొంది యిట్టిచిత్సామాన్యము యొక్క నిరంతరాభ్యాసమువల్ల సంతస్సునందుత్తమమయిన యానందరసాస్వాదంబునొంది యారసానుభవంబువలన లీనమయిన చిద్వృత్తి స్ఫూర్తిగలిగినట్టియు ననంతంబును, పరిపూర్ణంబును, అపరిచ్ఛిన్నంబుమనగు సత్తాసామాన్యంబునొంది సర్వసమంబయిన శమాభోగంబుగలవాఁడయి యత్యుత్కృష్టమైన విశ్రాంతి నొందెను.

ఇట్లు మల పవంబునొందినంతనున్న పులకాంకురములు లేనందుచే నానందరహితమైన చిదివలె నున్నట్టియు, ఆనందమయమయినందున మనోహరంబయిన ముఖకాంతి గలవాఁడై చిరకాలము క్షీణించిన మననాది ప్రవృత్తి గలవాఁడై సమానమయిన ప్రకాశానందములుగల వాఁడగుటచే

చిత్రలిఖిత ప్రతిమవలెనున్నవాఁడై షోడశకళా పరిపూర్ణుండయిన శరత్కాలచంద్రునివలెనుండి కొన్నిదినంబులు గడిచినపిమ్మట సంసారదశ నతిక్రమించి సూర్యకిరణముల వల్లనైన వర్షమువలన గలిగిన తరుగుల్మాదుల రసము శరత్కాలాంతమందు స్వకారణంబయిన సూర్యకిరణములయం దపసంబగునట్లా యుద్దాలకముని విమలమయిన స్వరూపమునందే యుపశమించెను.

సకలవికల్ప రహితుండై నిర్వికారుండయి మనోరహితుండయి సకలవిద్యా విలాసంబులవలన విడువంబడినవాఁడై యుద్దాలకుండు సుఖంబునందు నింద్రసంపదయు సముద్రంబునకు దృణంబువలె నతితుచ్ఛంబగుచున్నదో నిష్కళంబు నాద్యంబును గు నట్టిసుఖంబు నొంది పిమ్మట నపరిమితమయిన యాకాశమునందును దిక్కులయందును పరిపూర్ణమయిన సకలభువన నిర్మాణశీలంబయి భవ్యులచే సేవింపఁదగినదయి గుణరహితములు లేనిదయి సత్యానందస్వరూపంబై యాద్యంబయి యొప్పెడి సుఖస్వరూపుఁడాయెను.

గద్య, ఇదిశ్రీమదార్వాసాన్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్రితత్స
దృఢశ్రీసుందరరామశాస్త్రిఛాత్ర సూర్యనారాయణసోమయాజి నామ
ధేయవిరచితంబగుసంసారతరణివితరణమను వాల్మీకీయవాసిష్ఠరామా
యణవచనకావ్యమునం దుపశమప్రకరణంబునందుద్దాలకోపా
ఖ్యానంబను నిరువదినాల్గవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచనకావ్యము.

సురఘూపాఖ్యానము.

మున్ను యోగాభ్యాసమువలనఁ జిత్తవిశ్రాంతిఁ గలుగునని యదిసమాధిశబ్దనుతమావస్థయని చెప్పఁబడియె. ఇప్పుడు ఆచిత్తవిశ్రాంతియే జీవన్ముక్తికి హేతువని సురఘూపాఖ్యానంబుచే నొకటిగింప గలవాఁడై ముందుహితముపదేశింపఁదలఁచి శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ఈయుద్దాలకుని సమాచారక్రమంబుగా సంచరించుచు నిరంతరము నాత్మవిచారముచేయుచు వ్యాప్తంబగు నాత్మపదంబునందెల్లప్పుడు విశ్రాంతినొందుము. సకలదృశ్యము లేదన్న యభావాభ్యాసమువల్ల పరమపదంబు నెంతలోఁ బొందెదవో అంతవఱకు వేదాంతశాస్త్ర గురూపదేశ మననములచే వస్తువిచారము సల్పుచుండుము.

వైరాగ్యము సర్వదృశ్య విలయము యొక్క యభ్యాసము, అధ్యాత్మశాస్త్ర విచారము, ప్రజ్ఞయు గురూపదేశము, యమనియమాది క్రమము వీనిచేఁ బవిత్రమయిన పరమపదమును బొందఁబడుచున్నది. లేక యొక్కప్రజ్ఞచేతనైనను బొందఁబడుచున్నది. సుప్రబోధ యుక్తమైనట్టియు సూక్ష్మమైనట్టియు తీక్ష్ణమునఁగా వస్తుస్వరూపమును దెలిసికొనఁదగినట్టియు నిష్కళంకమైన మతి పూర్వోక్తమైన వైరాగ్యాదిసామగ్రి లేకపోయినప్పటికి శాశ్వతమైన ప్రాప్యవస్తువును బొందుచున్నదని వసిష్ఠమునిపల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె.

ఓభగవంత! భూతభావన యొకానొక ముముక్షువు ఒకప్పుడు సమాధి సుఖంబునొంది యితరకాలంబున నిద్రనొంది లేచినవాఁడువలె వ్యవహారపరుండగుచు విశ్రాంతినొంది స్వాత్మయందే సంతసింపుచున్నాఁడు. మఱియొకండెల్లప్పుడు నేకాంతస్థలమందే యుండి నిరంతరసమాధినియమమం దుండుచున్నాఁడు. ఈయిద్దరిలోను శ్రేయస్సు నెవఁడు పొందఁగలఁడో యానతీయుమని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! సత్త్వాది గుణగణస్వరూపమయిన యీప్రపంచమంతయు నాత్మగాదని చూచుచున్న పురుషునికి నంతఃకరణమందు నుదయించిన శీతలత్వముచేఁగా నమృతసముద్రము నందు మునిఁగినవానికివలె సంతాపనివృత్తి యేదిగలదో అదియే సమాధియనఁబడుచున్నది. నాకెప్పుడు దృశ్యము సంబంధములేదని అంతఃకరణమందు నిశ్చయించుకొని శీతలత్వము గల్గి వ్యవహారపరుఁడైన లేక సదాధ్యాననిష్ఠగలవాఁడైనను వీరిరువురును అంతఃకరణము శీతలత్వము గల్గుటచే

సమములేవు గాని వీరికిఁ దారతమ్యములు లేవు ఎందువల్లనంటె అంతస్సునందున్న శీతలతయే అనంతమైన తపస్సునకు ఫలమయినందున నట్టి శీతలత్వ రూపమయిన చిత్తవిశ్రాంతియే ప్రధానమయినదని చెప్పఁబడుచున్నది. ఉత్తమసమాధియందున్నవాని చిత్తము హర్షవిషాదములచే క్షోభ నొందిన నట్లాయెనా ఆసమాధి పిచ్చివాని తాండవమువంటిదే యగుచున్నది. పిచ్చివానివలెఁ దాండవము చేయుచున్న వాని మనస్సు ఏవాసనలు లేనిదయినట్లాయెనా ఆతాండవము జ్ఞానియొక్క సమాధివంటిదే యగుచున్నది. తానుగాఁ బొందఁబడిన యాత్మతత్త్వముగలవాఁడై వ్యవహారము చేయుచున్నను లేక నిరంతరము ధ్యానమందున్నను వీరుభయులకు నిస్సందేహముగా నాత్మవేత్తలయినందున సమములనే నిశ్చయింపుము. చిత్తము వాసనారహిత మయినట్లాయెనా అది కర్మము చేసినప్పటికిని అకర్తయే యగుచున్నది.

దూరమునందున్న మనస్సుగలవాఁడు దగ్గఱ చెప్పఁబడుచున్న పురాణకథను వినుచున్నప్పటికి నెట్లు వినఁడో అట్లుగానే వాసనలేని చిత్తము అకర్తయే యగుచున్నదని భావము. చిత్తము ఘనమయిన వాసనలు గలదయినట్లాయెనా అది యేమియు చేయకపోయినను అన్నియు చేసినదే యగుచున్నది. నూతిలోఁ బడినట్లు కలగన్నవాని శరీరము కదలకుండ శయ్యయందుండి యున్నప్పటికి మనస్సు కర్తయగుటచే భయకంపాదులకు హేతువయినట్లుగా మనస్సే కర్తయగుచున్నది. కాఁబట్టి మనస్సునకు నే వాసనలు లేకపోవుటే అకర్తృత్వము. అట్టి యకర్తృత్వమే ఉత్తమమయిన సమాధియు కైవల్యమును, ఉత్కృష్టమయి శుభమగు నిర్వాణసుఖము.

చిత్తము సకలవృత్తులను విడిచి నిశ్చలముగా నున్నట్లాయెనా ధ్యానదృష్టికిఁ గారణమగుచున్నది. అట్లుగాక సకలవృత్తులతోను గూడి చలించుచున్నట్లాయెనా ధ్యానదృష్టికిఁ గారణముఁ గాదు. కావునఁ జిత్తమును నిర్వాసనముగాఁ జేయవలెను. నిర్వాసనమయిన చిత్తమే స్థిరముగా నుండుచున్నది. కావున నట్టి చిత్తమే ధ్యానము. అదియే శాంతపదము నదియే కైవల్యము. స్వల్పవాసనలుగల మనస్సే యున్నతపదమునకు నయుక్తమగుచున్నది. నిర్వాసనమయిన మనస్సు అకర్తయగుటవలన దానిచేతను అట్టిపదము పొందఁబడుచున్నది. ఘనమయిన వాసనలుగల మనస్సు కర్తృత్వమును భావించుచు సకలదుఃఖంబులకు స్థానమగుచున్నది. కావున వాసనలను తనుత్వము నొందించుము.

సర్వభావములను గోచరించే భావనను మనస్సుచేఁ బరిత్యజించి ఎట్లుండెదవో అట్లు గిరిగుహయందయినను గృహమందయినను నుండుము. అహంకృతి దోషరహితులగు సమాహితచిత్తులగు గృహస్థులకు గృహంబులే జనసమ్మర్ద రహితమయిన వనభూములు. ధ్యానవీధినున్న జనులు సంచరించుచున్నప్పటికి దేశాంతరమునుండి వచ్చిన మార్గస్థునకు వారలసంబంధము లేనందున వారున్న లేనట్లుగానే యెందుకు నుపచరించనట్లుగా జ్ఞానులకును గ్రామసంబంధము లేనందున విక్షేపమునకు హేతువుగానందునే నరణ్యమువంటిదే యగుచున్నది.

మఱియు నెంతెవాని నంతర్ముఖుండయి యున్నవానికెడల సర్వమున్ను ఆకాశధర్మమును బొందుచున్నదో అనఁగా నాకాశమువలె విక్షేపమునకు హేతువు కాదో యట్లనెల్లసియుం ధర్మంబు

మనస్కుఁడు నిత్యము నిద్రఁబోయి లేచినవాఁడు, ఆనిద్రానుభవమును బడువఁగొందఁగా సంచరించుచు పర్యాయనామములను పఠించుచున్నట్టుగానే ఆయంతర్యుభత్వమును వదలకుండ సంచారాగులునన్ను చుపురగ్రామాదులు విశేషకరముగా నడుచునవాని నరణ్యమువలెఁ జూచుచున్నాఁడు. అంతస్సునం దుశీతలత బొందఁబడినట్లామైనా జగంబంతయు శీతలముగానే చూడఁబడుచున్నది. అంతస్సునం దుసంతాపముగలవారలకు జగంబంతయు దావాగ్ని చేతఁ దహింపబడునట్లుగా నుండుచున్నది. |

అఖిలజంతువులకు నంతస్సునం దేదివర్తించుచున్నదో అదియే పయిమంచుచున్నది. స్వర్గమును అంతరిక్షమును, పృథివిని, వాయువును, పర్వతములును, నదులును, దిక్కులును, ఇవియన్నియు నంతఃకరణ తత్వముయొక్క భాగములేపయియున్నవి గావున నంతఃకరణవృత్తియే ప్రధానమని తాత్పర్యము.

మఱియు నెవఁడు కర్మేంద్రియములచేఁ గర్మమును జేయుచున్నప్పటికిని అంతస్సునం దాత్మ రతిఁగలవాఁడయి హర్షశోకాది వశంబునొందక యుండుచున్నాఁడో వాఁడే సమాధిగల వాఁడు. సకలభూతంబులను తానుఁగాను, పరులద్రవ్యంబులను లోష్టముగాను, తనభయమువలె బరులభయమును, ఎవఁడు చూచుచున్నాఁడో వాఁడు పరమును జూచుచున్నాఁడు. ఇతఁడు అప్పుడుత్పత్తి సంభవించినను, అనేకబ్రహ్మకల్పాంతములును సంభవించినను, పంకమందున్న సువర్ణము వలెఁ గళంకము నొందడు. ఈసర్వప్రపంచము ప్రశాంతంబును, జన్మరహితంబును, ఏకంబును ఆది మధ్యాంత శూన్యంబును, సర్వత్రప్రకాశ మానంబును, సకలరసాస్వాదన కారణంబును, దృశ్య చిహ్నరహితంబును నగు బ్రహ్మంబే కాని యితరంబు కాదు.

ఇట్టిప్రశాంతాది విశేషంబులతోఁ గూడిన భేదంబును దోషింపఁజేయు శబ్దముయద్యప్తి యేది కలదో అది బాలకునకు అకుఁ గల్పింబడినదిగాని సత్యంబు కాదు. కావుననది వ్యర్థమై యగుచున్నది. అట్లగుటచే నీసర్వము బ్రహ్మప్రతిపాదకంబయిన యోంకారంబనియే చెప్పఁదగినది. ఓ శ్రీరామచంద్రా ! యీవిషయంబునఁ బురాతనమైన యితిహాసంబు గా నురఘుడను కిరాత దేశాధిపతియొక్క మిక్కిలి యాశ్చర్యకరమయిన వృత్తాంతమును జెప్పెద నాకర్ణింపుము.

కయిలాసము నాఁబేరుగల హిమాచలశృంగ మొకటికలదు. అచ్చట హేమజటాతటంబైనఁ గిరాత దేశముకలదు. ఆదేశమునకధిపతియైనట్టియు, బలవంతుఁడయినట్టియు, దైత్యమర్దనుఁడైనట్టియు, సురఘుఁడను పేరి యొకరాజుగలఁడు. అతఁడు నిగ్రహానుగ్రహక్రమములచే బహురాజకార్యంబులు గావించఁగా నందువలనఁబుట్టిన సుఖదుఃఖములచే నతినిపుణత తిరస్కరింపఁబడియె. ఎట్లంటేని తిలలను తిలయంత్రమువలె నేనిలోకంబును బలంబుచే నెంచుకుపీడించుచున్నాను. సకలభూతంబులకును నావల్లనేకదా యిట్టిపీడగలుగుచున్నది. అట్లుగాక యథాశాస్త్రంబుగాఁ జేయవలసిన నిగ్రహంబును జేసెదను. ఎందువలననంటివేని యానిగ్రహంబు వినాఁగా యీప్రజలము వినాగానదివలె స్వమార్గంబున సంచరించరు. అందువలనఁ గామక్రోధాదులచేఁ బరస్పరమున్న బాధింపుచు నరాజకముగా దుర్మార్గమునందీ ప్రజలుసంచరించిరి నైపై యీపాపమంతయు రాజుచేయుచున్నదిగదా అని శోకాయమానమయిన యతనిమనస్సు సుఖము గోరుచుండ దాయెను.

ఒకప్పుడతని గృహంబునకు మాండవ్యమహామునిరాఁగా నాతిరాతి దేశాధిపతి యథావిధిగా పూజించి యిట్లు ప్రశ్న జేసెను. ఓమునీశ్వరా ! మీరాకచేఁ నేను ధన్యుఁడనయితిని. తృప్తిఁబొందితిని సకలధర్మజ్ఞుండవయిన యో భగవంతా ! నీవు చిరకాలము విశ్రాంతినొందితివి. కావున సూర్యుఁడు తిమిరంబునువలె నీసంశయమును ఛేదింపుమా?

తత్త్వజ్ఞులు సందేహమునే మిక్కుటమయిన యార్తినిగాఁ జెప్పుచున్నారు. కావున మహాత్ముల సమాగమంబుచే నెవనియార్తి నశింపదు ! కాఁబట్టి నాసందేహమును దీర్పుమా. అటువంటి దనిన నాయొక్క నిగ్రహానుగ్రహములచే బుట్టినట్టియు భృత్యవర్గముయొక్క యంతఃకరణ యందున్న చింతలు గజంబును సింహమువలెనన్ను మిక్కిలి బాధించుచున్నవి. కావున సూర్యకిరణంబు వలె సర్వగతమయిన సమత నాకెట్లుదయించుచున్నదో యట్టిసమతకుం బెనిశ్చయంబును నామనస్సు దలంచకుండనెట్లున్నదో నాయందట్లు కరుణించుమని వేఁడఁగా మాండవ్యమహాముని యిట్లనియె.

ఓకుశకథు భూపాలకా ! స్వప్రయత్నంబుచేతనే స్వకీయమయిన యుపాయంబుచేతనే యీ మనశ్చలితమంచువలె శాంతించుచున్నది. శరత్కాలాగమనమాత్రముచే హిమసంహారివలెను స్వవిచారణముచేతనే యంతస్సునందున్న మనోమలము శుద్ధిగా శాంతించుచున్నది. ఎట్లనిననే నెవ్వండను ? ఈజగంబెట్లుగలిగెను ? జననమరణంబు లెట్లుగలుగుచున్నవి ? ఇందువల్ల ఫలంబేమియను యిట్లంతఃకరణయందు విచారణజేసితివేని యీశరీరము నేననెడి అహంతయ నేమములము పోవుచున్నది.

మఱియు నిట్టివిచారణచేఁ దెలియఁబడిన స్వభావముగల స్వయొక్కరునన్న అనాయాసముగా మనోరూపమునుడిచి సంతాపరహితమయి శాంతినిఁబొందఁగలదు. ఓయనఘా ! స్వయనన్ను చిన్నపాటునే మనోరూపంబును వదులఁగలదు. అట్టివిజ్వరత్వంబు నొందిన సిద్ధుఁడు బుద్ధిగొప్పదంబులయందు మహాగజంబువలె సంసారవృత్తులయందు మునుఁగదు. కృపణమయినమనస్సయితే స్వల్పమైన గోష్పదమందు జీర్ణాంగముగల మశకమువలె స్వల్పవృత్తులయందు మునుగుచున్నది. మఱియు సల్పమైన నధికమయినను సకలదృశ్యమును, ఆత్మగాదన్న బుద్ధిచే నెంతెంతవిడువబడుచున్నదో యుత్కృష్టప్రకాశకల పరమాత్మ యంతంత మిగులుచున్నది. అనఁగా దృశ్యముయొక్క పరిత్యాగము గలుగుచుండఁగా నాదృశ్యమందున్న దృక్స్వరూపమయిన పరమాత్మ మిగులుచున్నదని భావము.

మఱియు దృశ్యమంతయు విడువఁబడువఱకును, పరిపూర్ణమైన యాత్మపొందఁబడదు. సకల దృశ్యవస్తు పరిత్యాగ మొనరింపఁగా మిగిలినదియే యాత్మయని చెప్పఁబడుచున్నది. ఓ సాధూ ! ఎంతవఱకు నితరవస్తువు విడువఁబడదో యంతవఱకును రత్నసువర్ణరజితాదికమయిన సాధారణవస్తువే పొందఁబడనుగదా ! స్వాత్మలాభము విషయమైన యితరవస్తువు విడువఁదగినదని యేమిచెప్పవలెను. అనఁగా నితరవస్తువు నందాసక్తి గలుగుచుండఁగా సాధింపఁదగిన వస్తువు గొంచెమైనను సిద్ధించదని తాత్పర్యము. అట్లుగావున సన్మతులు అన్యవస్తువును గాంచుటకయి దృశ్యవస్తువు లన్నింటిని విడువవలయును. అట్లుసర్వపరిత్యాగము గావింపఁగా మిగిలినదేవో

యదిరే ఆత్మపదమని యెఱుంగుము. "కార్యకారణపరంపరావయంబులగు జగద్గతమైన సకలవస్తువులచేతను విజృంభింపఁబడిన మనంబు ఆవస్తువులను స్వకీయంబగు శరీరంబును, ఆత్మకాదన్న బుద్ధిచేనిరసించి అన్నిటియొక్క అభావంబునకు సాక్షియగుచు భావైన యేవస్తువు స్ఫురింపఁబడుచున్నదో అట్టిశుభవస్తువు నీవుఁగలుగుఁగాక యని మాండవ్యముని యానతిచ్చి మునిమందిరమునకు తిరిగిపోయెగావిన్నటు సురఘుమహారాజున్ను ఏకాంతస్థలమునకువెళ్ళి సుఖంబుగాఁ గూర్చుండి తనబుద్ధిచే నే నెవ్వండనని స్వయముగా చింతించెను.

ఓ శ్రీరామచంద్రా! ఆమహారాజిట్లు చింతించి హస్తపాదాదులుగల యీశరీరమే నేనని యంతవఱకుఁ దలంచుకొంటిని. కావున నీశరీరములోపల నేది నేనో అదిబాగా యిప్పుడాలోచించెదనని నిశ్చయించి ఇట్లువిమర్శించెను. ఈశరీరమందున్న వానిలో మాంసాస్థులేవి కేవలా యివియచేతనంబులగుటచే నేనుగాను కర్మేంద్రియంబులును జడంబులగుటచే నవియు నేనుగాను జ్ఞానేంద్రియంబులు జడంబులు నసత్స్వరూపంబులు నగుటచే నవియు నేనుగాను. బుద్ధిచిత్తంబులు చంచలంబులగుటచే నవియు నేనుగాను కావున జడమాత్రైన మాంసాస్థ్యాదులయొక్క సన్నిబరూపమైన ఒడలగు శరీరంబునువిడిచి మిగిలినదేదోఁ దానినింక కనుఁగొనెదను. మిగిలినచేతనరూపమైన జీవమదిగలదో అదియున్ను చిత్తుచేతనే చైతన్యమును బొందుచున్నది. కానిస్వయముగా చేతనస్వరూపముగాదు. కావుననితరముచే బోధింపఁబడి బ్రతుకుచుండెడి యీజీవమును ఆత్మతత్త్వస్వరూపంబుగాదుగాన నట్టిజడమయినట్టియు, వేద్యమయినట్టియు, చేత్యమనఁగా దృశ్యమయిన యీజీవమును నేనుగాను.

దీనినివిడిచి యీనియన్నిటికంటె మిగిలినట్టియు, నిర్వికల్పరహితమయినట్టియు, శాంతమయినట్టియు, విశుద్ధమయిన యాచిత్తే నేనై ప్రకాశించుచున్నాను." భగవంతుఁడైన ఆ యీపరమాత్మ యింద్రునియందును, చంద్రునియందును, బ్రహ్మయందును, యమునియందును, వాయువునందును, సకలభూతగణంబులయందును, మహాత్తికంబులయందు సూత్రంబువలె సర్వంబునను వర్తించి వానికాత్మయై యుండుచున్నది. అతులమైన చిచ్ఛక్తి దృశ్యమసిద్ధి యీమయంబులేనిదై భరింపఁబడిన సకలదిగంతంబులుగలదై, భయంకరమును ధరించినదై సర్వభావగతమై సూక్ష్మమై, భావాభావవివర్జితంబై, బ్రహ్మలోకపర్యంతమై, త్రిభువనంబులు గర్భమందుగలదై, సర్వశక్తులకు సంపుటమయి ప్రకాశించుచున్నది.

జగద్గతమైనయేయీదృశ్యము చూడఁబడుచున్నదో అదియంతయు చిత్తుయొక్క నిష్పందమనఁగా నీస్ఫూర్తికలకో యట్టినిష్పందమూరెయొక్క యంశమాత్రమేగాని దానికన్న సత్యమైనట్టి, శాశ్వతపదార్థ మించుకంతైనను లేదుకావున విగతమైన రంజనమనఁగా వాసనాజాలముగలవాఁడవై! అంతవల్ల దేశమయంబులవలన నిగ్రహమయిన స్థితిగలవాఁడవై, పోయిన సాంసారికభ్రమలుగలవాఁడవై, యేకోరికలున్ను లేకుండ గాఢమైన సుషుప్తిదశగలవాఁడవై, శమముతోఁ గూడగాస్వరూపమును బొందెదనని ఇట్లు పరిశీలించెనని యానతిచ్చి వెండియు శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! ఇట్లు మహాజటాధీశ్వరుండైన సురఘుండను రాజు సువివేకము యొక్క దృఢాభ్యాసంబుచే గాధిపుత్రుండైన విశ్వామిత్రుండు బ్రాహ్మణత్వమును బొందినట్లు ఉత్తమపదంబును బొందెను. చలించనట్టియు, ప్రకాశించుచున్నట్టియు, ప్రభచే దీపమువలె నా సురఘుండు సుషుప్తిదశవంటి నిర్వికారధర్మముగల చిత్తవృత్తిచే బ్రకాశించెను. క్రూరుండును, దయావంతుండును గాక, ద్వేషయుక్తుండును ద్వేషరహితుండును గాక, శుభబుద్ధియు నశుభబుద్ధియు గాక, అర్థియు ననర్థియు గాక, యిద్విధంబుగా ద్వంద్వహీనుండై యుండెను. ప్రబుద్ధుండైన సురఘునకు పర్ణాదుఁడనే రాజర్షికిని జరిగిన యద్భుతమైన సంవాదమును జెప్పెదవినుము.

సురఘు పర్ఘా సంవాదము

పారశీక దేశములకు రాజైనట్టియు రథస్థుమయిన పరిఘమనెడి ఆయుధంబుచే శత్రుసంహారమును జేయుటచే బరిఘుఁడన్న పేరుగలిగినట్టియు, సురఘుని స్నేహితుఁడయిన రాజొకఁడుండెను. ఒకప్పుడతని మండలమందు పదిసంవత్సరంబులవఱకును వర్షము లేమిచే గొప్పక్షామము గలిగెను. అందువల్ల బహుమంది జనులు అన్నపానాదులులేక మృతినొందిరి. ఆ పరిఘుఁడనే మహారాజు దుఃఖమునుజెంది యనుగుణప్రతీకారము చేయఁజాలక సకలరాజ్యమును విడిచి తానొక్కఁడు వనమునకేగి యచ్చట తపస్సు చేయుచు జీర్ణపర్ణములు భక్షించుటవలన నదిమొదలుకొని పర్ణాదుఁడన్న పేరుగలవాఁడాయెను.

అట్లు వేయిసంవత్సరములు దారుణమయిన తపస్సు చేసి తదభ్యాసవశంబున మనఃప్రసాదకరమయిన జ్ఞానంబును బొందెను. అందువల్ల శీతోష్ణాది ద్వంద్వరహితుండై, సమదర్శియై యంతటను స్థిరబుద్ధిగలవాఁడయి, లోకత్రయంబునందధికారియనఁగా గృహమందు స్వేచ్ఛగా సంచరించుచు నాకస్మాదుపాయముచే నా సురఘుని గృహంబునకేగెను. పిమ్మట బాల్యస్నేహితులైన యా సురఘుపర్ణాదుల న్యోన్యము సంభాషించుకొనుచుండఁగా నందు సురఘుండిట్లనియె.

ఓ మహాత్మా! నీదర్శనంబుచే నామనంబు బ్రహ్మానందంబునొందెను. నాపూర్వపుణ్యంబు నేఁడు వృక్షంబు ఫలించెనని సురఘుండు పల్కఁగా బర్ణాదుఁడనెడి రాజర్షి యిట్లనియె. ఓయి సఖా! పరమాత్మప్రసాదమువల్లగలిగిన యీజ్ఞానము మాండవ్యమహాముని ప్రసాదంబున నీచేఁ బొందఁబడినట్లుగా నాచేఁ దెలియఁబడినది. నీవుచేయఁదగిన సకలకార్యంబులును, నిర్మలమయినట్టియు, గంభీరమైనట్టియు, సమదృష్టిచేఁ జేయుచున్నావుగదా! నీయొక్క యీశరీరలత ఆధివ్యాధులు లేకుండనున్నదిగదా! ఆపాతరమణీయంబులయిన భోగంబులయందు నీవు మనసుఁగట్టకున్నావుగదా! ఉత్కృష్టమైన శుభశమముగలవాఁడవై సమాధినొందుచున్నావుగదా! అని యిట్లు పరిఘుండడుగఁగా సురఘుండిట్లనియె.

ఓమహాత్మా! యేపురుషుం డాత్మజ్ఞుఁడు కాఁడో వాఁడు నిరంతరము వ్యవహారము సేయుచున్నను లేకున్నను ఎప్పుడు అసమాహితచిత్తుఁడగుచున్నాఁడు అనఁగా నజ్ఞున కెప్పుడు సమాధి లేదని తాత్పర్యము. ఏపురుషుం డాత్మజ్ఞుఁ డగుచున్నాఁడో వాఁడు నిరంతరము వ్యవహారము సేయుచున్నను లేకున్నను ఎప్పుడు సమాహితచిత్తుం డగుచున్నాఁడు. అనఁగా జ్ఞాని కెప్పుడును సమాధియే గనుక అసమాహితచిత్తుఁ డెప్పుడుఁ గాఁడని తాత్పర్యము. ఈయర్థంబునే అన్వయవ్యతిరేకంబులచేఁ జెప్పుచున్నాఁడు. నిత్యము జ్ఞానయుక్తచిత్తులు సకలజగత్కార్యంబులను జేయుచున్నప్పటికి నిస్పృహత్వముతో నేకత్వముఁ బొందిన బ్రహ్మమందే నిరంతరము నిష్ఠగలవారు గావున నెల్లప్పుడును సమాధినిష్ఠులే యగుచున్నారు. లోకబద్ధపద్మాసనుఁడయి నప్పటికిని చెయ్యబడిన బ్రహ్మాంజలిగలవాఁడయినప్పటికిని చిత్తము విశ్రాంతి నొందకున్నట్లాయెనా వానికి సమాధి యెట్లు గలుగుచున్నది.

ఓభగవంత! సకలమైన యాకాశాది తృణంబులకు సన్నిహితమయిన తత్త్వావబోధ యేదిగలదో అదియే సమాధియనఁబడుచున్నది. కానియే వ్యాపారమును జేయకుండ యుండుట సమాధి కాదు. సుస్థిరమయినట్టియు, నిత్యతృప్తిగలిగినట్టియు, ఎల్లప్పుడును తత్త్వంబును జూచుచున్నయట్టి స్పష్టమైన ప్రజ్ఞయే సమాధిశబ్దముచేఁ జెప్పఁబడుచున్నది.

—※ సమాధిలక్షణము ※—

అహంకారరహితమైనట్టియు క్షోభ నొందనట్టియు ద్వంద్వానుభవంబు నొందనట్టియు మేరువుకన్న స్థిరమైనమతిస్థితియే సమాధియనఁబడుచున్నది. ఏమనోగతి ఇది హేయమనియు నిది యుపాదేయమనియు నేభేదభావనలేక యుండుచున్నదో అందువల్లనే యేకోరికలును లేకుండ నుండుచున్నదో అందువల్ల జేసి నిశ్చింతగా నుండుచున్నదో పరిపూర్ణమయిన యామనోగతియే సమాధియనఁబడుచున్నది. కాలము కలాకాష్ఠాది రూపమయిన తనగతి నెట్లు మఱువదో ప్రాజ్ఞునిబుద్ధియు నట్లుగా నేస్వరూపము నెప్పుడు మఱువదు. సదాగతి యనఁగా వాయువు అంతటా తనగమనము నెట్లు మఱువదో ప్రాజ్ఞునిబుద్ధియు నట్లుగానె దృశ్యరహితమయిన చిన్మాత్రతను నెప్పుడును మఱువదు. పరిపూర్ణజ్ఞానస్వరూపులయిన మహాత్ములు కార్యములయొక్క పరిణామ మనఁగా సుఖదుఃఖాది రూపమయిన యేవికారముఁ గలదో అందువల్లనయిన విభాగమనఁగా భేదభావనచే విడువఁబడినవాఁడయి యంతటా సమదృష్టిగలవారగుటవలన నిత్యమును సమాహితచిత్తులయే యుంటున్నారు,

కావున నోనరోత్తమా! అసమాహితులనియు సమాహితులనియు నేభేదకల్పనగలదో దానిచేఁ గల్పింపఁబడిన స్వీవాక్యప్రపంచము మిథ్యయేగాని వాస్తవముగా నుతనిసు ఘనఁడనఁగా పరిఘనం బిట్టిదియే. ఓరాజా! నిజముగా నీవు జ్ఞానవంతుఁడ వయితివి బ్రహ్మపదంబు నొందితివి మిక్కిలి శీతలమయిన యంతఃకరణ గలవాఁడవై పూర్ణచంద్రునివలెఁ బ్రకాశించుచున్నావు. నిర్మలుండవును, వ్యాపకుండవును, పూర్ణుండవు, అహంకారరహితుఁడవు. కావున నన్నింటియందును స్వస్థుండవయి చూడఁబడుచున్నావు. ఆత్మట్రకాశించుచున్నావు, అనిశనిఘనుఁడనఁగా మదఘుం డిటునివే.

ఓరాజేంద్రా! వినుమా యిట్లు పల్కుటచే నేమి కార్యము! ఒక్క మనస్సు నివృత్తమయినచో స్వ
చ్ఛగలదియు, సమరసముగలదియు, స్వాత్వసుఖముచే పవిత్ర ప్రదమయినదియు, అయినట్టి గాదినా
యీయాంతరదృష్టి యొక్కటియే సుఖంబుకొఱ కగుచున్నది. ఇదియే సర్వోత్తమమయిన జీవన్ముక్తి
యనని యిట్లు సూర్యసన్యమున్న పల్కుచుండిరి.

గద్య. ఇది శ్రీమార్వాపాస్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్ర తత్స
ద్పుకశ్రీసుందరరామశాస్త్రిభ్రాతృ సూర్యనారాయణసోమయాజి నామ
ధేయ విరచితంబగు సంసారతరణివితరణమను వాల్మీకీయవాసిష్ఠరామా
యణవచనకావ్యమునందు షష్ఠప్రకరణంబున సురఘూపా
ఖ్యానంబను నిరువదియైదవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచన కావ్యము.

భాసవిభాసోపాఖ్యానము.

మున్ను చిత్తవిశ్రాంతియే జీవన్ముక్తికి హేతువని చెప్పఁబడియె. ఇప్పుడు చిత్తవిశ్రాంతి కలుగకున్నట్టయితే బహువిధప్రయాసగలుగుచున్నదని భాసవిభాస సంవాదంబు నిరూపింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా ! అసురఘ్నుఁడగువాఁడు ఏరీతిగా భువనక్రమం బాలోచించి యన్యోన్యపూజితులయి సంతుష్టచిత్తులగుచు సవ్యాపారపరులైరని. వారిసంవాద ప్రకారము నిరంతరము నెవఁడధ్యాత్మశాస్త్రపరుఁడగుచున్నాఁడో, ఎవఁడంతర్ముఖుఁడై సుఖముఁగా నుండుచున్నాఁడో, ఎవఁడు నిత్యమున్ను నేను చిత్స్వరూపుఁడనని చిదనుసంధానము గలవాఁడగుచున్నాఁడో, వాఁడు శోకముచే బాధింపఁబడఁడు. ఆశాపాశశతంబులచే బద్ధమయినట్టియు, భోగంబులనెడి తృణసమూహంబులయం దాసక్తమయినట్టియు, రోగంబులనెడి యుద్ధవిదోషులచేఁ గరువఁబడుచున్నట్టియు, తృష్ణయనెడి త్రోలుమోకుచే నీడ్వఁబడుచున్నట్టియు కుత్సితకర్మంబనఁగా పాపంబనెడి పంకముచేఁ బాయఁబడినట్టియు, మోహమయంబగు సంసారమనెడి గొతలోఁబడియున్నట్టియు, సంసారమనెడి యరణ్యమందు సంచరించుచున్నట్టియు, పొందఁబడని చల్లనినీడ యనఁగా విశ్రాంతిస్థానము గలిగినట్టియు, ఈ జీవరూపమయిన వృషభమును మాధుర్యము మొదలయిన గుణములుగలుగుటవలనఁ బూర్వోక్తమయిన యధికప్రయత్నముచే సంసారమనెడి బురదగొతనుండి బలాత్కారంబుగా నుద్ధరింపవలయును.

ఓ శ్రీరామచంద్రా ! మహానుభావుల సంపర్కమువల్ల సంసారసముద్రముత్తరించుటవిషయమయి ప్రబలమయిన యుక్తియోడను నడుపువానిచే దృఢమయినయోడవలెఁ బొందఁబడుచున్నది. ఫలములును, చల్లనినీడయుగల యాత్మజ్ఞుఁడగు సజ్జనుఁడనెడి వృక్షమే మరుభూమియందుండునో యచ్చట ప్రాజ్ఞుండుండఁగూడదు. సంసార సముద్రమునందు మునిఁగియున్న స్వస్వరూపము నుద్ధరించుట విషయమై ధనములును మిత్రులును, బంధువులును, శాస్త్రములును? ఎంతమాత్రము నుపచరింపవు. అనఁగా దేహేంద్రియాదులే తానని వానితోఁ దాదాత్మ్యమును బొందియున్న స్వస్వరూపము నీదేహేంద్రియాదులు తానుగానని వివేకించుటే వేఱుగా నేర్పరచుకొనుటకు నీధనాదులుపచరింపవని తాత్పర్యము. మఱియేది యుపచరింపుచున్నదనిన వినుము. ఎప్పుడు నెడబాయక యున్న మహామాత్ర స్వరూపమయిన మిత్రునితోఁ గూడ నేనెవ్వండను అనునీమొదలయిన రీతిగా విచారముచేసినట్టయితే సంసారసాగరమునుండి యాత్మయుద్ధరింపఁబడుచున్నది.

ఈదేహము శాస్త్రలోచ్చరులతో సమముగాఁజూడఁబడి నట్టాయెనా యంత్రమాత్రము చేత సదేవతలకు నీశ్వరుఁడయిన పరమాత్ముఁడేకానని తెలియఁబడుచున్నాఁడు. పరిపూర్ణమయిన యజ్ఞానంబునకేఁ బ్రకాశించుచున్న యాపరమాత్మ వాక్కులచే నిట్టివాఁడని చెప్పశక్యముగాని వాఁడై యుపమానరహితుఁడయి రంజకద్రవ్యమునఁగాఁ బ్రకాశింపఁజేయువస్తువు నపేక్షించని వాఁడయి యుండుచున్నాఁడు. అన్నికేవలజ్ఞానిస్వరూపమయిన తుర్యదృష్టి స్థిరముగాఁ బొందఁబడి నట్టాయెనా దానితో సామ్యము నొందుచున్నాఁడు. మనోహంకారంబులు లయమగునపుడు సకల భావంబులతో సంపన్నట్టియు, పరమానందమయంబగునట్టియు, పరమేశ్వర సంబంధమయిన యేస్వరూపము కలుగుచున్నదో యాస్వరూపము చిత్తుయొక్క ప్రకాశరూపమయిన యంశతోమాత్రము గూడినట్టియు, ప్రకాశ్యమునఁగా నొకదానిచేఁ బ్రకాశింపఁ జేయఁదగిన భాగాంతరములతో రహితమయినట్టియు, స్థిరత్వమునొందిన తుర్యదృష్టి పొందఁబడినట్టాయెనా అట్టితుర్యదృష్టితో సరిగాఁ జెప్పఁ బడుచున్నది. అనఁగా నించుకంతైన సాదృశ్యము చేతనైన నుపమానముకు శక్యముకాదని భావము. గగనాత్మకునకైన విస్తారమైనట్టియు, పరిపూర్ణాకారము గలయాపరమాత్మదశయు సుషుప్త్యవస్థకు సమీపగతమయిన సాదృశ్యము గల నిర్వికారమయిన చిన్మాత్రతో నించుకంత సాదృశ్యము గలదై చూడఁబడుచున్నది. పూర్వోక్తమయిన యాపరమాత్మదశయు స్వయముగా సమాధి సంసిద్ధమయినవారు సుషుప్తిదశకు సమీపగతమయిన సాదృశ్యముచే భావింపఁబడినవయి వాక్కులకు గోచరము కానిదయి హృదయముచేతనే యనుభవింపఁ బడుచున్నది.

ఈసకలజగము అనంతమయిన యాత్మతత్త్వస్వరూపమే గాని యితరము కాదు. ఎందువల్లననిన చేతనాంశంబువలన దృఢంబుగా జగద్రూపమునఁ బరిణమించినట్టియు, విస్తారమయిన వాసనలుగలదగుటచే గాఢమయిన విచిత్రవికారణములుగల చిత్తంబునందే జగంబణిగియుండుచున్నదో ఆకారణంబువలన నాచిత్తము సమాధివశంబున నుపశమింపఁబడినట్టాయెనా సర్వాంతర్యామిగానున్న పరమాత్మయును పరిచ్ఛేదకమయిన చిత్తములేనందున తానుగూడ చరాచరాత్మకుఁడై తానే ప్రకాశించుచున్నాఁడు. ఇట్లుబాహ్యాభ్యంతరములయందు పరమాత్మదృష్టిగలిగినయనంతరంబు విషయవాసనల వినాశమున్ను వాసనావిలయానంతరంబున స్ఫుటంబుగా శుభమయిన పరమాత్మయొక్క ప్రకాశమున్ను, పిమ్మట సమతావశంబున మహాత్ములకు నచింత్యరూపమయిన స్వరూపపరిణామమున్ను అనఁగా తానేపరమాత్మయగుటవలన స్వరూపనిష్ఠ గలుగుటయును సంభవించుచున్నది.

అట్లు శాస్త్రసంస్కారయుక్తమయినట్టియు, వివేకముకలిగినట్టియు. మనస్సుచే సంసారసక్తమయిన మనస్సును ఛేదించి యాత్మావలోకనంబుచేయు కున్నట్టయితే జగద్దుఃఖము పోదు. మనస్సును ఛేదించుటవలనే సుఖంబుగా నాత్మావలోకనంబు గలుగుచున్నది. అనియిట్లానతిచ్చి పెంక్షియు శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ఈయుపాఖ్యానంబు మిత్రమయినట్టియు, మనోహరంబైనట్టియు, పురాతనమైన యితిహాసరూపమైనట్టియు, స్నేహితుఁడైన భాసవిభాసులకు సమా వస్త్వవేత్రసానుపునందు జరిగినసంవాదమును జెప్పెద నాకర్ణింపుము.

అత్యున్నత్యముచే జయింపఁబడిన యాకాశము గల్గినట్టియు, పీతవర్ణముగా భూమియందున్న పర్వతప్రదేశముచే జయింపఁబడిన భూతలము గల్గినట్టియు, మూలములగా భూమిలోనున్న భాగముచే జయింపఁబడిన పాతాళము గల్గినట్టియు, సహ్యపర్వతమనే లోకోత్తరమైన కులాచలము గలదు.

అందు ఫలభారముచే నమ్రములైన వృక్షములుగల యుత్తర తటమందు సిద్ధులక్రీడలను హరించెడి శుభమగు నత్రిమునియాశ్రమము గలదు. అందా యాశ్రమమందు శుక్రబృహస్పతులవలెఁ బ్రకాశించుచున్న యిద్దరు తాపసులు గలరు. వారికి భాసవిభాసలనెడి యిద్దరు సుతులు గల్గిరి. వారలు పరస్పర గాఢానురాగముగల దంపతులవలె నన్యోన్యస్నేహము బద్ధానురాగులై వృద్ధిఁబొందుచు రెండురూపములుగల వారయినప్పటికి మనస్సుచే నొక్కటిగానుండిరి. అంతట వారి తండ్రులు స్వర్గస్థులు కాఁగా వారలు బహుదుఃఖితులయి యుత్తరక్రియలు సల్పిరి. ఒకనొకనొకడబాసి వేర్వేరుగా వనములయందు దిరుఁగుచుండఁగా ననేకమయిన దినములు సంవత్సరములు గడచినపిమ్మట నొకప్పుడు వారలు తిరుగఁగూడుకొని యన్యోన్యము సంచరించుచుండఁగా విభాసుండిట్లనియె.

జీవమనే వృక్షమునకు ఫలమయినట్టియు, ఓదార్పుట విషయమై యమృతాబ్ధియయినట్టియు, నాహృదయంబున మహాబంధువయిన యోభాసా! నీకు శుభమగుఁగాక. ఇదివఱకు దినములు మాసములు సంవత్సరములు నీచే నెచ్చట వెళ్ళించఁబడినవి? నీబుద్ధి సంతాపరహితమయి యున్నదికదా! నీ వాత్మపరుఁడవై యుంటివిగదా! నీవు ఫలించిన విద్యలుగలవాఁడవై యనఁగా నాత్మవేత్తవయి యుంటివిగదా? నీవు కుశలముగా యున్నావుగదా? నీవు సుఖంబుగా వర్తించితివిగదా? నీ విప్పుడు దయావశంబునఁ జూడఁబడితివని విభాసుండు పల్కఁగా భాసుండు ఓవిభాసా! సంసారమునందున్న మనకు కుశలమెట్లుగానగును. ఎంతవఱకుఁ దెలియఁదగినవస్తువు తెలియఁబడకుండ నుండునో ఎంతవఱకు చిత్తముక్షపింపక యుండునో, ఎంతవఱకు సంసారము తరింపఁబడదో అంతవఱకును కుశలమెట్లబ్బుచున్నది?

ఏదివఱకును కొఱఁతవలె పుష్పలతలవలె మదినున్న యాసలన్నియు నిశ్శేషంబుగా ఛేదింపఁబడవో అంతవఱకును మనకు కుశలమెట్లుగానగు. ఎంతవఱకు శాస్త్రజన్యమయిన పరోక్షజ్ఞానము పొందఁబడదో ఎంతవఱకును సమతయుదయించదో ఎంతవఱకును బోధయనఁగా నపరోక్షసాక్షాత్కారము గలుగదో అంతవఱకు కుశలమెట్లబ్బుచున్నది? ఆత్మలాభము వినాగానున్న జీవనమనెడి రోగంబునకు మహౌషధమయిన జ్ఞానము వినాగా యున్నట్టయినా యీదుస్సంసృతి యనెడి దుష్టపూర్తికి తిరుగనుదయించుచున్నది. నానావిధంబులగు సుఖదుఃఖంబుల మధ్యభాగిలబునఁబడి విస్తారమయిన జరామరణ జ్వాలనే చరియించుచు భంగంబునొంది జగము పోవంబును పర్వతంబునఁ బొరలుచున్న యీజన్మము జీర్ణపర్ణమువలె శీఘ్రత్వంబు నొందుచున్నది.

గద్య, ఇది శ్రీ దూర్వాసాన్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రి

పుత్త్ర తత్సదృశ శ్రీసుందరరామశాస్త్రిచ్ఛాత్ర శ్రీసూర్యనారాయ

ణసోమయాజినామధేయవిరచితంబగు సంసారతరణివితరణమను

వాల్మీకీయవాసిష్ఠరామాయణవచనకావ్యంబునం దుపశమ

ప్రకరణంబున భాసవిభాసోపాఖ్యానంబను

నిరువదియాఱవ సర్గము

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

౯.

వచనకావ్యము.

వీతహవ్యోపాఖ్యానము.

ముమ్ము చిత్తవిశ్రాంతిఁ బొందకున్న బహువిధ ప్రయాస గలుగుచున్నదని చెప్పఁబడియె. ఇప్పుడు చిత్తవిశ్రాంతికై యను సంగత్యాగ ప్రాణనిరోధ సమాధుల నభ్యసింపవలయునని వీతహవ్యోపాఖ్యానము నిరూపింపఁగలవాఁడయి శ్రీవసిష్ఠుండిట్లనియె. ఈరీతిగా భాసవిభాసులు పరస్పరమున్ను కుశలప్రశ్నములను జేసికొని మోక్షాస్పదమయిన నిర్మలజ్ఞానము నొందిరి. కావున నో శ్రీరామచంద్రా! సంసారసంగమునఁ బంధముగల చిత్తమునకు జ్ఞానమెట్లుగా గతియగుచున్నదో అట్లుగా జ్ఞానమునకన్న నితరమయినగతివేఱె లేదని చెప్పుచున్నాను. సక్తతలేని నిర్మలచిత్తము సంసారముగలదయినప్పటికిని స్ఫుటముగా ముక్తమెయగుచున్నది. సక్తముగలచిత్తము దీర్ఘతపస్సులోఁ గూడినప్పటికిని బంధయుక్తమెయగుచున్నది.

అంతస్సునందు సక్తతలేనిజీవుఁడు మధుకరవృత్తి యనఁగా పుష్పరసమును గ్రహించుతుమ్మెద పుష్పములయందు సక్తతలేనిదయి స్వలాభంబుకొఱకు ఎట్లు సంచరించునో అట్టివృత్తిగలవాఁడై పైని కార్యములఁ జేసినను చేయకున్నను ఒకప్పుడును కర్తయుగాఁడు, భోక్తయుగాఁడు, అని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. ఓభగవంత! సంగమెట్టిదో యేసంగము బంధముకొఱకగుచున్నదో యేసంగము మోక్షముకొఱకగుచున్నదో అట్టిసంగము చికిత్సచే నెట్లణగుచున్నదో యానతియుమని వేఁడగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓశ్రీరామచంద్రా! దేహమేది? దేహియనఁగా జీవుఁడెవఁడు? అనేడి యావివేకమును భోక్తగావిడిచిపెట్టి దేహమేనేనన్న యభిమానమే సంగమనఁబడుచున్నది. ఇదిబంధముకొఱకే యగుచున్నది. అనంతమనఁగా దేశకాలాదులచే భేదరహితమయిన యాత్మతత్వము దేహమాత్ర పరిమాణముగలదన్న నిశ్చయముగలుగుటవలననఁగా పరిపూర్ణాత్మస్వరూపుడైన తాను దేహమాత్ర స్వరూపుఁడేయన్న నిశ్చయమువల్ల నంతఃకరణయందు భోగసంబంధమయిన సుఖేచ్ఛయేదిగలదో అదియేసంగము. ఇదియు బంధహేతువే యగుచున్నది. ఈసకలజగమును నేను నీసర్వమును ఆత్మయే గాని యన్యము కాదుగదా! ఏదికోరుదును? ఏదివిడుతును! అని హేయోపాదేయములులేక యుండుటయే అసంగము. ఇదిజీవన్ముక్తులయందున్నది.

ఆత్మయపరిచ్ఛిన్నమయిన దగుటవలనను, నేననే యహం శబ్దముచేఁ జెప్పదగిన వస్తువు దేహమాత్రప్రమాణము గలదగుటవలనను, నేననేవస్తువే లేదు. ఆత్మకంటె నితరము నేనందున నన్యమయిన వస్తువున్ను లేదు గావున సుఖముదావచ్చెనా వచ్చుగాక లేకపోవునుగాక అని

యాంతఃకరణయుఁడు అసక్తిలేనివాఁడే ముక్తుఁడు. ఎవఁడు కర్మ విడుచుటయందిచ్ఛయుం గాక కర్మయం దరుచుక్తుఁడుగాక కర్మఫలమునందిచ్ఛ లేనివాఁడయి సిద్ధియందును అసిద్ధియందును సముఁడయియుండునో వాఁడె అసంసక్తుఁ డనఁబడుచున్నాఁడు. సకలమయిన యజ్ఞాదికర్మల యొక్కయు వాని ఫలములయిన స్వర్గాదులయొక్కయు ఉపాసనాఫలముల యొక్కయు సకలమయిన ఫలములయొక్కయు ప్రీతిచేతఁగాకుండ మనస్సుచేత మాత్రము నిపుణమయిన పరిత్యాగము గలవాఁడెవఁడో వాఁడున్ను అసంసక్తుఁ డనఁబడుచున్నాఁడు.

మఱియు నానాప్రకారములఁగా విజృంభింపఁబడిన సకలచేష్టలును పూర్వోక్తమైన అసంగముచే చికిత్స చేయఁబడుచున్నది. అనఁగా పోఁగొట్టఁబడుచున్నదని భావము. అందువల్ల కైవల్యము సంపాదించేదియు నగుచున్నది. సంగంబునకు బంధహేతుత్వము నేర్పఱిచి తెలుపుచున్నాను వినుము. ఏసంగమువల్ల జనసమూహంబులు మాటిమాటికి జననమరణంబులనొందుచు క్రిమికీటకత్వము నొందుచు జీర్ణదశను జెందుచున్నవో అట్టి సంగంబుచే సకలజీవులును విజృంభితంబులగుచున్నవి. అనంతమైన భూతంబులు సముద్రమునందు తరంగములువలె పొందునేలనఁ బుట్టుచు పడుచూ నశించుచున్నారన్న మాటయేది గలదో అదియు సంసక్తిచే విజృంభితమనఁ బడుచున్నది. ఇది బంధహేతుగు సంగము. ఇఁక మోక్షహేతువైన సంగమును జెప్పెద నాకర్ణింపుము. సంసక్తి వంధ్యయనఁగా నిష్ఫలమయినదనియు నవంధ్యయనఁగా మోక్షప్రదంబగుటచే యోగ్యమయినదగా నమస్కరింపఁ దగినదనియు రెండువిధములుగా నుండెను. అందు వంధ్యయగు సంసక్తి మూఢులయందును అవంధ్యయగు సంసక్తి యాత్మవేత్తలయందును నున్నది.

మున్ను చెప్పఁబడిన బంధార్థమయిన సంసక్తియె వంధ్యయనఁబడును. దానిస్వరూపము ముందుఁ జెప్పఁబడె నిప్పటికిని భంగ్యంతరముఁగా మరలఁ జెప్పెద వినుము. ఆత్మతత్త్వజ్ఞానముతో హీనమైనట్టియు, దేహాదివస్తు చయమునఁ బుట్టినట్టియు, తిరిగి సంసారము నిచ్చునట్టియు, చిరకాలము భావింపఁబడిన సంసక్తి వంధ్యయనఁబడుచున్నది. ఆత్మతత్త్వనిశ్చయముచే నాత్మానాత్మ వివేకమువల్లఁ బుట్టినట్టియు, అనఁగా నాత్మవిషయమైనదని తాత్పర్యము. తిరుగ సంసారమునొందింపని సంసక్తి యవంధ్యయని చెప్పఁబడుచున్నది. అనఁగా దేహారామత వంధ్యయని ఆత్మారామత యవంధ్యయనియు, తాత్పర్యము.

వంధ్యాసక్తి నాటించెద నాకర్ణింపుము. శంఖచక్రగదాధరుఁడైన శ్రీమహావిష్ణువు మత్స్యద్యవతారరూపమైన వివిధచేష్టలచేతను వంధ్యాసక్తి వశమునసే జగత్త్రయమును పరిపాలనచేయుచున్నారు. అపరోక్షానుభవాత్మకమైన బ్రహ్మాండవిశ్రాంతిపదము గాఁగల సిద్ధులును, ఇంద్రాదిలోకపాలకులును, నారదాది మహర్షులును, అవంధ్యాసక్తి వశమునసే సకలజగంబులయందు నప్రతిహతగమనముగలవారై సంచరించుచున్నారు. ఇఁకమరల వంధ్యాసక్తి నాటింగించెద వినుము. కనుపించిన భోగంబులన్నియు రమ్యమైనవన్న బుద్ధిచే మంగళకరంబులయందు శ్రద్ధవలె వంధ్యాసక్తివశంబున నెవనిమనస్సు వాసియుండి సక్తమగుచున్నదో వానికిక రౌరవకాల సూత్రాదినరక విశేషం

బులే రమ్యస్థానయంతఃపుర ప్రదేశంబులగుచున్నవి. అనఁగా దేహాత్మతాపన్న బుద్ధిగలవారలకున్ గేస్పవలన నరకములే సుఖముగా విశ్రమించఁదగిన స్థానంబులగుచున్నవని భావము.

వంధ్యాపుత్రియనఁగా దేహమే తానన్న బుద్ధి యట్టిబుద్ధిగలజనులను మందుచున్న నరకంబులనెడి యగ్నులకు సుఖంబులనే కాంచిన సమిధలుగా గుర్తింపఁగుచును, అనఁగా నట్టిజనులచే నరకంబులు ప్రజ్వరిల్లుచున్నవని తాత్పర్యము. బ్రహ్మవిద్యా విషయంబునందు మేలుకొన్నట్టియు, అవిద్యా విషయంబగు ప్రపంచము విషయమై క్షీణించినట్టియు ననఁగా నట్టిప్రపంచమును జూడనిదని భావము. అందువలననే సకలదృశ్యంబులయందు నాసక్తిలేని స్వకీయంబగు మనంబులోఁగూడి యెవరుండుచున్నారో వారు ముక్తులనంబడుచున్నారు. అనఁగా గీతోక్తప్రకారముగా సకలభూతంబులకునే బ్రహ్మవిద్య రాత్రివలె నగోచరంబగుచున్నదో యా బ్రహ్మవిద్యయందు జ్ఞాని మేలుకొనుచున్నాఁడు. అనఁగా నా బ్రహ్మంబునే నిరంతరము తానఁగా జూచుచున్నాఁడని భావము. ఏ యవిద్యయందు సకలభూతంబులను మేలుకొన్నట్లుగా సకలవ్యాపారంబులను జేయుచున్నారో ఆ యవిద్య నిరంతర బ్రహ్మసాక్షాత్కారముగల జ్ఞానికి రాత్రియగుచున్నది. అనఁగా నాయవిద్యను జ్ఞాని చూడఁడని భావము.

ఇట్లున్నవాఁడు ముక్తుఁడగుచున్నాఁడు. జ్ఞానవంతుండయిన పురుషుండు శయనాశనాసనాది సర్వావస్థల నొందియుండినను జ్ఞానులతోఁడను మూర్ఖజనులతోఁడను గూడియుండినను, నిత్యనైమిత్తికాది సర్వకర్మంబులను చేయుచుండినను స్వకీయంబగు చిత్తమును సకలచేష్టలయందును చింతలయందును, ఆకాశంబునందును అధోభాగంబునందును ఊర్ధ్వభాగంబునందును మిక్కిలి విస్తృతంబులగు దిక్కులయందును అతివిస్తారమయిన బహిఃప్రదేశమందును, ఇంద్రియవృత్తులయందును, శరీరాభ్యంతరంబునందును, అందున్న ప్రాణ, శీర్షాసులు, భ్రూమధ్య నాసాంతముఖ నేత్రంబులయందును, అహంకారంబునందును, ఆభాసంబగు చిత్ప్రతిబింబంబునందును, హృదయాకాశంబునందును, జాగ్రత్స్వప్న సుషుప్తులయందును, శుద్ధవస్తువునందును, సితపీతరక్త శబళాది వర్ణంబులయందును. చలంబులయందును, స్థిరంబులయందును, ఆదిమధ్యంబులయందును, తదితరంబులయందును, కూరంబునందును. సమీపంబునందును అంగంబులయందును, పదార్థంబులయందును, తనయందును, శబ్దస్పర్శరూపరసంబులయందును, హేయోపాదేయ వృత్తులయందును, గమనాగమనాది చేష్టలయందును, సకలకళలయందును సక్తంబగునట్లు గావింపఁదగదు.

మఱియెట్లు చేయవలయుననిన ఆచిత్తము నించుకంత చైతన్యమనఁగా దృశ్యంబు నవలంబించినను, కేవలంబిన్మాత్రంబునందే విశ్రమించును. సకలవస్తువులనురసహీనంబులుగా వెలిసి స్వరూపభూతంబయిన యానందముచే దృప్తంబయియుండునట్లుగా చేయవలయును. ఆత్మనిష్ఠగల జీవుఁడు సంగరహితుఁడయి జీవన్ముక్తత్వమును బొందినవాఁడుగావున జగద్ధితమయిన, వ్యవహారమును చేసినను చేయకున్నను విశేషమేమియులేదు. ఎల్లప్పుడు నాత్మరతిగల జీవుండు విహితకర్మంబులు నిషిద్ధకర్మంబులు చేసినను చేయకున్నను ఆకాశము మేఘంబులతో వలెఁదత్కర్మఫలంబులయిన స్వర్గనరకంబులతో సంబంధము నొందఁడు. అట్లుగాక మున్ను చెప్పఁబడిన ప్రకారంబుగా నించుకంత

స్థైర్యంబును వహించినదై చైతన్యరహితంబయినట్టియు, శాంతమయిన నిర్వికారచిద్రూపుండయిన జీవుండు శాంతుండగుచు ప్రకాశించుచున్న మణివలె, నాత్మయందుండుచున్నాఁడు. ఎల్లప్పుడు నాత్మయందే విశ్రమించుచున్నట్టియు, ఉత్కృష్టమగు నాత్మ తాదాత్మ్య రూపమయిన యభ్యుదయంబుగలిగినట్టియు, సుప్రబుద్ధులయిన మహాత్ములు అవశ్యకమయిన బాహ్యవ్యాపారంబులయందు నెమిలిపింఛముయొక్క అగ్రభాగంబువలెఁ జంచలస్వభావులయి చూడఁబడుచున్నారు.

అంతఃకరణమందైతే ఆత్మనిష్ఠులగుటచే మేరుగిరివలె స్థిరులయియుండుచున్నారు. చిత్తముదృశ్యసంబంధమయిన వృత్తులచే విడువఁబడినదగుచుండఁగా క్షీణవృత్తులుగల చిత్తములుగలవారలయొక్క యేస్థితిగలదో శాంతించిన వాసనలుగల యాస్థితియే జాగ్రతయందే సుషుప్తియని చెప్పఁబడుచున్నది. ఓశ్రీరామచంద్రా! యీసుషుప్తస్థితియే అభ్యాసవశమునఁ బ్రౌఢమయినదయి తురీయమని తత్త్వవేత్తలచేఁ జెప్పఁబడుచున్నది. అనఁగా వృత్తిశూన్యమగుటవలన జాగ్రత్స్వప్నములకన్నను తెలివిగలుగుటవలన సుషుప్తికన్నను విలక్షణమయి నందున నాయవస్థాత్రయాపేక్షచే నిది నాలవది గాన తురీయమని తాత్పర్యము.

తురీయ తురీయాతీతుల లక్షణము.

ఇట్టి తురీయావస్థయందెప్పటికిని నశించని స్థిరసిద్ధబోధ బ్రహ్మానందమునే ముఖ్యముగా నభ్యసించే స్వభావముగలవాఁడగుటవలన నిరంతరము నానందాత్మకుఁడయి నందిన స్వరూపానందముకన్న నితరమయిన యానందముతో రహితమయినపదముగనఁగా బ్రహ్మభావంబునొందినవాఁడయి యనంతరంబున బ్రహ్మానందానుభవ సహితుఁడని తద్రహితుఁడనియుభయకత్వేను నతిక్రమించి నిర్వికల్పంబుగా బ్రహ్మానందంబునందు సమరసభావంబునొందిన యోగీంద్రుండు తుర్యాతీతంబను పదంబునొందినవాఁడై ముక్తుండనఁబడుచున్నాఁడు. అనఁగా తుర్యుఁడని తుర్యాతీతుఁడని సవికల్పక నిర్వికల్పక సమాధుల నొందిన జీవన్ముక్త విదేహముక్తులని చెప్పఁబడుచున్నారు.

అందు జాగ్రత్స్వప్న సుషుప్తులనెడి యవస్థాత్రయంబును, వానియందభిమానముగలవిశ్వతైజసప్రాజ్ఞులనెడి జీవత్రయంబును, తనకన్న నన్యంబులుగాఁ జూచుచు వానికి సాక్షియయిన ధ్యాత్మస్వరూపమును తానుగానను సంధానముచేయు నతఁడు తుర్యుఁడనఁబడుచున్నాఁడు. ఇతఁడు సవికల్పసమాధి నిష్ఠుఁడయిన జీవన్ముక్తుఁడు. ఇట్టి వికల్పరహితమయిన చిన్మాత్రస్వరూపుడయియుండునతఁడు తుర్యాతీతుఁడనఁబడుచున్నాఁడు. ఇతఁడు నిర్వికల్పసమాధినిష్ఠుఁడయిన విదేహముక్తుఁడు. ఇట్లు పరిగళితములయిన జన్మహేతువులను పాశములనఁబడు సంచితకర్మాదులు గలిగినట్టియు, నిశ్శేషంబుగా లీనంబులగు నజ్ఞానజనితములయిన దేహేంద్రియాదుల యందహంకారాభిమానంబులుగల మహాత్ముఁడు జలమునందుంచఁబడిన లవణము చుగమరి సమయమునఁగా ద్రవరూపమైన

స్వరూపసత్తను పొందఁబరమరసమయమనఁగా పరమానందస్వరూపమయిన స్వరూపసత్తా సంభోం దుచున్నాఁడు.

అదియిదియనే దృశ్యవిషయంబయిన జ్ఞానము జడదృష్టియనఁబడును. నేనే ద్రష్టృవిషయ జ్ఞానము అజడదృష్టియనఁబడును. ఈ రెంటిమధ్యనున్న యేతత్వముగలదో అనఁగా నీదృశత్వద్రష్టృత్వములచేఁ జెందఁబడినట్టియు, నీ రెంటిని వ్యాపించియున్న చిన్మాత్రరూపమయిన యేవస్తువు ప్రకాశించుచున్నదో అదియే పరమాత్మ స్వరూపమని బృహదారణ్యకోపనిషత్తులయందు విశేషించి చెప్పఁబడుచున్నది. అనఁగా చూడఁబడేవని, చూచువాఁడని విభాగము లేకుండ వీనినిగలసియున్న జ్ఞానస్వరూపమయిన యేచూపుగలదో అదియే పరమాత్మ స్వరూపమని తాత్పర్యము.

రమ్యమయిన దృశ్యవస్తువులకు చూడడమనువృత్తి జ్ఞానముతో సంబంధముగలుగునప్పుడు అనఁగా రమ్యవస్తువులను జూచినప్పుడు పరమార్థమనఁగా స్వాత్మయందుఁబుట్టినట్టియు, స్వయముగా ననుభవింపఁబడుచున్నయే సుఖముఁగలదో విస్తారమయిన యాసుఖమే బ్రహ్మమనఁబడుచున్నది. అనఁగా నానందాత్మకమయిన జ్ఞానమే పరమాత్మ స్వరూపమని చెప్పఁబడినందున రమ్యవస్తువులను జూచినప్పుడు గలిగినయానందమే బ్రహ్మమని తాత్పర్యము. అట్లు విషయసుఖము, ఆత్మస్వరూపమే అయితే బంధమని మోక్షమని విభాగమేలేక పోవుచున్నదంటివేని వినుము. దృశ్యదర్శనముల సంబంధమనఁగా దృశ్యమును జూచినప్పుడు సర్వోత్తమమయిన యేసుఖానుభవము గలదో అదియా దృశ్యమును జూడఁగలిగినదవకి దృశ్యసంబంధముతోఁ గూడినదయినట్లయితే బంధమనఁబడుచున్నది. దృశ్యముతోఁగూడని దనఁగా దృశ్యమును స్మరించక యాసుఖము మాత్రమే యనుభవింపఁబడెనని అదియే ముక్తియనఁబడుచున్నది. దృశ్యదర్శనసంబంధమందు నిరుపద్రవ సుఖంబయినయేఅను భూతిగలదో దానినే మనలంబించియుండుము. అనఁగా దృశ్యమునకు బాధగల్గినప్పటికిని దానిసంబంధము లేనందున నిరుపద్రవమనఁగా నిర్బాధకమైన అయనుభూతియందే విశ్రాంతినొందుమని తాత్పర్యము.

మున్ను చెప్పఁబడిన సుషుప్తిస్థితిని పొందుచూ, అసుషుప్తిస్థితియే తుర్యావస్థయగుటను బొందుచున్నది. అట్టితుర్యాత్మికదృష్టియందు ఆత్మయనూర్ధంబగుటచే నూలంబుగాను పరిపూర్ణంబగుటచే నణువుగాను. ఇంద్రియంబులకు గోచరంబుగానందున ప్రత్యక్షంబుగాదు. అపరోక్షంబుగా ప్రకాశించుచున్నందున నప్రత్యక్షముగాదు. శుక్లత్వమను కాశ్రయమైనదే శుక్లమనబడుచున్నదన్నట్లు చైతన్యమను కాశ్రయమైనదే చేతనమనఁబడుచున్నదన్న న్యాయప్రకారముగా నాత్మకు చయితన్యమను కాశ్రయమగుటయొక్క అభావమువల్లను, చయితన్యమునకంటె వేఱుగా నాత్మయొక్క స్వరూపము లేనందున వేదాంతమత ప్రకారముగా నాత్మస్వరూపముగా చయితన్యస్వరూపమగుటవల్లను చేతనముగాదు. సర్వమును ప్రకాశింపఁ జేయునదగుటవలన జడమునుగాదు, స్వరూపమగుటవలన నసత్తుగాదు, కలదన్న ప్రతీతికివిషయంబగుటవలన సన్మయంబునుగాదు, దేహేంద్రియాదులచే నపరిచ్ఛిన్నమగుటవలన నహంకారాస్పదమనఁగా నేననునది గాదు, సర్వాత్మకంబగుటవలన నన్యమునుగాదు, నిర్గుణమగుటవలన గుణరూపమయిన యేకత్వ సంఖ్యకాశ్రయమునుగాదు అద్వితీయంబగుటవలన ననేకమునుగాదు, మనంబాలకదిగాగల చతురాదీంద్రియ పంచకమునకు

విషయ బంధనత్తియు, దృశ్యత్వంబు నొందనట్టి యీజగంబుగల్గెనో యా జగము నతిక్రమించి తద్విలక్షణంబయి యుండుటచే జగద్గత పదార్థంబుల యందేదియుకాఁగ దనితో సాదృశ్యంబునొందక ప్రకాశించుచున్నది. మోక్షము స్వర్గమందయినను భూతలమందయినను పాతాళమందయినను లేదు. సకలమయిన యాశలయొక్క క్షయము గలుగుచుండఁగా చిత్తక్షయమే మోక్షమని చెప్పఁబడుచున్నది. అనఁగా బంధనివృత్తియే మోక్షంబుఁ గావున బంధరూపమయిన చిత్తక్షయమే మోక్షమని తాత్పర్యము.

మోక్షము నాకుగలుగుఁగాకయను చెడు చింత యంతస్సునందు పుట్టనేని మనస్సు పుట్టుచున్నది. అట్లు సంకల్పముచే మనస్సు పుట్టినదగుచుండఁగా సంసార హేతువగు బంధము దృఢమగుచున్నది అత్మయనఁగా తాను సర్వమను సకలంబు అతీతుఁడయి యుండఁగా విశ్వవిలక్షణుండయి యున్నాఁడని తలంచుచుండినను, లేక సర్వస్వరూపుఁడయి వ్యాపించియున్నాఁడనిదైనను దలంచుచుండినను అట్టి మహాత్మునకు పరమాత్మస్వరూపునకు ఎట్టి బంధము లేదు. అనఁగా ప్రపంచాతీతుఁడయి యున్నను ప్రపంచాత్మకుఁడయి యున్నను బంధమోక్షములు లేవని తాత్పర్యము. అట్లుగావున మననమనఁగా సంకల్పమును నిర్మూలముగా చేయుము. ఎవఁడు స్వాత్మయందె రతియనఁగా సంతుష్టి గలవాఁడై శాంతుఁడై యున్నాఁడో, ఎవఁడు పరిపూర్ణుఁడైనట్టియు, పవిత్రమయిన యాత్మజ్ఞానము వలనఁ బోగొట్టబడిన సకలపాపములు గలవాఁడగుటవలనఁ శుద్ధమైన మనస్సుగలవాఁడగుచున్నాఁడో ఎవఁడు పొందఁబడిన సర్వోత్కృష్టమైన విశ్రాంతి గలవాఁడో వాఁడు యించుకంతైనను దేనిని కోరఁడు.

ఆపదయనెడు కరఁజవృక్షమునకు గొడ్డలియైనట్టియు, సర్వోత్కృష్టమైన సుఖమునకు స్థానమైనట్టియు, శమంబనెడి తరువునకుఁ బుష్పగుచ్ఛమయిన నిరాశత్వమును భజించుమా. అట్టి నిరాశత్వంబనెడి యాభరణంబుచే నలంకరింపఁబడిన వానికి భూమియంతయు గోష్పదంబుగను, మేరుగిరి స్థాణువనఁగా మొద్దుగను, దిక్కులు సంపుటంబుగను, త్రిభువనంబును తృణంబుగనునగుచున్నవి. కావున నట్టి నైరాశ్యమునకు నిరంతరాత్మానుసంధానమే హేతువగుచున్నది. ఎట్లనిన శరీరముకన్న నన్యమయినట్టియు, చేతనస్వరూపమయినట్టియు, పరమసుఖాత్మకంబగు పరమాత్మనెల్లపుడు తానుగాఁ జూచుచున్న వివేకవంతుఁడు దేహంబును ముక్కముక్కలుఁగా కత్తిరించుచున్నప్పటికి నెంతమాత్రము నాబాధనొందదు కద! అక్కట బాహ్య వస్తువుల నెఱుంగఁడని యేమి చెప్పఁదగినది.

మఱియు స్వాదయిన గుడఖండమనుభవింపఁబడిన దగుచుండఁగా నాస్వాదనత్వము దుఃఖసాధనములైన దహించుటచేతను శరీరమును కత్తిరించుటచేతను, మఱియొకరాగు చేయుటకు నెట్లు గాశక్యము కాదో యట్లుగానె స్వాత్మతత్త్వ వలోకనమును అనుభవింపఁబడిన దగుచుండఁగా నట్టిస్వరూపసుఖమును మఱునశక్యముఁ గానిదగుటవల్లను, ధ్యానికన్న నతిశయమయిన మఱియొక సుఖము లేకుండుటవల్లను మఱియొకలాగు చేయుటకు శక్యము కాదు.

ఈయర్థమునందు సర్వజ్ఞయోగి వాక్యమును జెప్పెదవినుము. విరాగ్యమైన యొక్క సంగముగల వాని యొక్క పరంపర చేతనే యీలోకము నిరతిశయ ప్రేమకాస్పదమగుచున్నదో యట్టినైజమై

నయ్యుఖంబొక్క సుఖమెట్టిదయని వర్ణింపఁబడుచున్నది? అని సర్వజ్ఞ యోగి పల్కెను. శ్రీరామ చంద్రా! తత్త్వవేత్తయైనున్నప్పటికి పరమాత్మసుఖమును మఱువఁడన్న యర్థము నే నదృష్టాంత ముగా జెప్పెదనాకర్ణింపుము పరపురుషునియందు సక్తమయిన చిత్తముగల స్త్రీ స్వగృహవ్యాపారమును జేయుచున్నప్పటికి మున్ను చేయఁబడిన నూతనమయిన పరపురుష సాంగత్యమందయిన సుఖమును మఱువకుండ నిరంతరమెట్లు స్మరించుచుండునో అట్లుగానే పరమాత్మయందు విశ్రాంతినొందిన ధీరుండు బహిర్వ్యవహారపరుఁడయి నప్పటికి నంతస్సంతానకరతత్త్వ సుఖంబునే యాస్వాదిం చుచున్నాఁడు. అనఁగా తత్త్వవేత్తకు బాహ్యవ్యవహారము సమాధిభంగమునకు గాదని తాత్పర్యము.

సకలపదార్థంబులయందును, చిత్తము సక్తముగాక పరమాత్మయందే లయమొందుటయే ముక్తియనఁబడును. అట్టిముక్తి దేహముండినను ఉండకపోయినను సాకారరహితునకే సంభవించుచు న్నది. ఎవఁడు బాహ్యవస్తువులయం దాసక్తిలేనివాఁడయి స్వస్వరూపమునందే రతిగలవాఁడయి జీవించుచున్నాఁడో వాఁడే జీవన్ముక్తుఁడనఁబడుచున్నాఁడు. బాహ్యవస్తువులయం దాసక్తిగలవాఁ డయి జీవించువాఁడు బద్ధుఁడనఁబడుచున్నాఁడు. తృతీయుఁడనఁగా విరలకృష్ణనర్థుఁడు అనఁగా నాసక్తి లేకజీవించువాఁడును ఆసక్తిగలిగి జీవించువాఁడును, గాక ఆసక్తిలేనివాఁ డగుటవల్లను దేహమ్ము లేనివాఁ డగుటవల్లను నిర్ముక్తుఁడే యగుచున్నాఁడు. అనఁగా విదేహముక్తుఁడని భావము,

ముక్తుఁడగువాఁడు భావివృత్తి నపేక్షింపక వర్తమాన మందాసక్తుఁడుగాక గతించినదాని స్మరింపక సకలకార్యంబులు చేయుచున్నాఁడు. స్వానుబంధపరులనఁగాఁ దనయందనుబంధముగ లవారలయందు నాసక్తిలేనివాఁడై భక్తులయెడ భక్తిగలవాఁడై శత్రులయెడ శత్రుఁడు వలెనున్నవాఁ డై బాలురయెడ బాలుఁడై వృద్ధులయెడ వృద్ధుఁడయి యాపదవంతులయెడ లయాపదవంతుఁడయి ధీరు లయెడల ధీరుఁడై దుఃఖవంతులలో దుఃఖితుఁడై ధీరమైన బుద్ధిగలవాఁడై ఆనందసాంద్రుఁడగుట వలన మృదుస్వభావముగలవాఁడై పుణ్యకీర్తనగలవాఁడై ప్రాజ్ఞుఁడును నిర్మలుఁడును దైన్యమువల్ల విడువ బడిన దైన్యము కలదాయని యతఃకరణగలవాఁడునై యంతఃకిరణ గలవాఁడును సూర్యుఁడు చల్ల నికాంతిగలవాఁడైనను చంద్రుండుష్ణమైన ప్రకాశముగలవాఁడైనను వహ్నిజ్వాలలు క్రిందుగా ప్రసరిం చుచున్నను, ఆశ్చర్యాదివికారంబులనొందడు. ఏంసఫ్లనసిన చిత్తముయొక్క శక్తులు బహురీతులుగా స్ఫురించుచున్నవని చిచ్ఛక్తి విలాసంబులనేయును సంధానము చేయుచున్న జీవన్ముక్తునకు నాశ్చ ర్యకాలములయందును వేడుకగలుగదు. కావున జీవన్ముక్తుఁడాశ్చర్యాది వికారంబులఁ నొందఁడని తాత్ప ర్యము.

ఓశ్రీరామచంద్రా! జలప్రవాహవశంబునయిన వర్తులమైన సుడి అజలంబునకన్న వేఱు గానున్నట్లుగా నెట్లు చూడఁబడుచున్నదో చిత్తచాంచల్యంబువల్లనయిన జగంబునట్లుగానే చిత్త మునకన్న వేఱుగా నున్నట్లు చూడబడుచున్నది. దృష్టిచలించుటచేతను వలన నాకాశము చీకటి చేవ్యాప్తంబగుచుండఁగా పింఛకుంతలములు ప్రకాశించునపుడు బొత్తుగాలేని వైవర్ణ్యదోషముత్పంబులు నింబుగానున్నట్టుగానెట్లు చూడఁబడుచున్నవో అట్లుగానే చిత్తచాంచల్యంబువలన జగంబు నుండు

బొత్తిగాలేని దైవమైజగంబు నిజంగానున్నట్లు కనుపించుచున్నది. అని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె.

ఓమహాత్మా! యేకారణంబుచేఁ జిత్తముచలించుచున్నదో, యేకారణంబున చలింపదో యట్టిస్పందాస్పందముల కారణంబును గానతిచ్చితిరేని భవదుక్తప్రకారంబుగా చిత్తంబును స్పందరహితంబుఁగాఁ జేయుచున్నానని శ్రీరామచంద్రుండు వేఁడగా శ్రీవసిష్ఠుండు చిత్తస్పందము నివారింపఁజేయను పాయంబు నుపదేశింపఁగలవాఁడయి చిత్తస్పందనివృత్తియే చిత్తనాశంబనియగు పరచుటకయి చిత్తంబునకును అచిత్తస్పందంబునకును అభేదమును జెప్పుచున్నాఁడు.

చిత్తస్పందాస్పందకారణము.

ఓశ్రీరామచంద్రా! పుష్పమునందు గంధమెట్లుగా నున్నదో తిలలయందు తయిలంబెట్లున్నదో అట్లుగాఁనే చిత్తము దానిస్పందమును కలిసియున్నవి. చిత్తనాశంబునకు యోగము జ్ఞానమును రెండుపాయంబులుగలవు అందుచిత్తవృత్తి నిరోధమే యోగంబనియు నత్యంతమదృష్టియే జ్ఞానంబనియు చెప్పఁబడుచున్నవి, చిత్తము ప్రాణవాయువుచే స్పందముగలదగుచున్నదని యోగజ్ఞులందురు. అనఁగా ప్రాణాధీనమైన స్పందముగలదగుట వందువల్లనే ప్రాణవాయువు నిరోధింపఁబడుచుండఁగా మనస్సు నిరోధింపఁబడుచున్నది నిశ్చయము. అట్టిమనస్స్పంద శాంతివలననే సంసారము క్షీణమగుచున్నది. ఎట్లనిన సూర్యకాంతి స్పందము శాంతించుటచే లోకవ్యవహారము శాంతించునట్లుగానే మనస్స్పంద శాంతివలన సంసారశాంతి యగుచున్నదని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె.

ఓమహాత్మా! దేహమనెడి గృహంబున నిరంతరము చలించుచున్నట్టిని తెలియశక్యంబుగాని గమనముగల ప్రాణాదివాయువుల పరిస్పందమెట్లు నిరోధింపఁబడుచున్నదో యానతియ్యుమని వేఁడగా ప్రాణస్పందనిరోధ ప్రకారము నిరూపింపఁగలవాఁడయి శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓశ్రీరామచంద్రా! అధ్యాత్మశాస్త్ర విచారము బ్రహ్మవేత్తలసాంగత్యము విషయంబరతియు, సమాధ్యభ్యాసంబనెడి యుపాయంబులవలన ముందుగా సాంసారిక వ్యాపారంబులయందనాస్థదృఢముఁగాఁ జేయఁబడుచుండఁగా చిరకాలంబేకప్రకారంబుగా నభ్యసించి వృద్ధిఁబొందుచున్న తత్త్వమందయిన బాంధకతిక్రమించని ధ్యానంబువలనైనను లేఁదెవ్వ రెచ్చట స్వరూపసత్త తలంపఁబడుచున్నదో ఆయాస్వరూప సత్తయొక్క ధ్యానంబువల్లనైన ఏకమయిన తత్త్వముయొక్క నిరంతరానుసంధానముయొక్క ఘనాభ్యాసమనెడి యుపాయంబువలన ప్రాణవాయుచలనము నిరోధింపఁ బడుచున్నది.

దృఢంబగునటుల మాటిమాటికి నభ్యసించుటచే ననాయాసంబుగా నభ్యసించెడు కేవల కుంభక సిద్ధిపర్యంతమునైన పూరకకుంభక రేచకప్రకారముయిన యేప్రాణాయామము గలదో దానివలనను, ఏకాంతస్థలమందుఁ జేయఁబడిన ధ్యానయోగంబువలనను ప్రాణచలన మగుటఁ

బడుచున్నది. ప్రణవోచ్చారణ సమయంబున ప్రారంభమగుచున్న నాదస్వరూపమును [illegible] బ్రహ్మ ముగలతో దానిననుసంధానము జేయుటకారణంబుచే బహిర్ముఖంబయిన చిత్తవృత్తి [illegible] సమస్తమయ మగా లీనత్వము [illegible] ప్రాణస్పందము నిరోధింపబడుచున్నది. [illegible] దాను సంధానము [illegible] హేతువగుటవలన నాదానులయము ద్వారా ప్రాణలయంబున కును నాదానుసంధానమే హేతువగుటు చెప్పబడెను.

ఇట్లు హఠప్రదీపికయందును జెప్పబడిన దెట్లనిన. [illegible] మకరందంబులతోఁ గూడ త్రాంతింపినటుల నాదమందుంచఁబడిన చిత్తము స్వాదమతోఁగూడ లీనమగుచున్నది. నాద మందు ప్రవేశింపఁబడిన చిత్తము సకలమయిన బాహ్యమును విడిచిపెట్టి పాలలో నెయ్యి కలిసినట్లు నాదముతోఁ [illegible] చిదాకాశమందు లీనమగుచున్నది. జిహ్వామూలము [illegible] వక్త్రముయొక్క అంతర్భాగంబైన తాలుప్రదేశముయొక్క మధ్యనున్న అంగుళిమందున్నట్టియు, ఘంటికయనఁగా చిరునాలుకయనే పేరుగలిగి ప్రేలుచున్న [illegible] కొండనాలుకను జిహ్వాగ్రంబనున్నట్టియు, ఆజిహ్వామీఁదికి [illegible] దమునకు ప్రతి బంధకముయిన యేచర్మము గలదో దానిని ఛేదించుటయు జిహ్వను వృద్ధిగుర్చఁజాచి చేతులతో గట్టి గాఁ బట్టుకొని కుడియెడమలకు చలింపఁజేయుట మెల్లమెల్లగా లాగుట, మొదలయిన యత్నవిశే షంబులచే సాగింపజేయఁబడినట్టియు, యోగసాధనమైనజిహ్వాచే మున్ను చెప్పఁబడిన కొండనా లుక నాక్రమించి ప్రాణంబును సుషుమ్నాఖ్యనాడికి నూర్ధ్వభాగంబునమున్న కపాలకుహరాభ్యం తరంబున జిహ్వతోఁగూడ ప్రవేశింపఁజేయుటవలనను, ప్రాణస్పందము నిరోధింపఁబడుచున్నది. ఇదియంవిశాయోగమని ఖేచరముద్రయనియు ను జెప్పఁబడుచున్నది.

ఎట్టిన కపాలకుహరమందు జిహ్వనుమరలింది ప్రవేశింపఁజేసి దృష్టిని భ్రూమధ్యయందుం చినట్టాయెనా ఖేచరీముద్రయనఁబడుచున్నదని వివేకమాతాండమందు జెప్పఁబడినది. నాసికా గ్రము, మొదలుగాని దృష్టికి లక్ష్యమయినట్టియు, బంధ్రెండంగుళములు ప్రతిమితమగు [illegible] శరంబున నృత్తి [illegible] ధ్యానము వినమ [illegible] గా ప్రాణస్పందము నిరోధింపఁబడుచున్నది.

యోగశాస్త్రమందు నిరూపింపఁబడిన వాయునిరోధాభ్యాసంబువలన సూక్ష్మద్వారంబైన బ్రహ్మ రంధ్రమనఁగా సుషుమ్నానాడీమార్గంబుచేఁ ప్రాణవాయువు తాలుస్థానముదాఁటి, షోడశాధారంబు గా పదియారు దళంబులుగల విశుద్ధచక్రంబున కూర్ధ్వమందున్నద్వాదశాంగుళ పరిమితంబగుబ్రహ్మ రంధ్రంబున, ద్వాదశాంతమనఁగా పంద్రెండు దళములుగల యనాహతచక్రంబును బొందింపఁ బడి విగళితమయిన బహిర్ముఖ సంవిత్తనఁగా వృత్తిజ్ఞానము గలదగుచుండఁగా వాయుస్పందము నిరోధింపఁ బడుచున్నది.

అనఁగా ప్రాణవాయువు కపాలకుహరంబుచే తాలుస్థానంబున నూర్ధ్వంబుగా ద్వాద శాంగుళ పరిమితంబగు బ్రహ్మరంధ్రంబునుబొంది వృత్తిజ్ఞానరహితంబై యున్న [illegible] వాయు స్పంద నిరోధంబగుచున్నదని భావము. తాలుప్రదేశము మొదలైనవి ప్రాణసర్వంబులుగా [illegible] వచ్చుచున్న ప్రాణంబున కవ్వటునవి యనియు చెప్పబడె నని భావము.

ప్రాణమర్మస్థానంబులు.

మర్మస్థానంబు లేవియనిన పాదాంగుష్ఠంబులు, చీలమండలు, పిక్కలు, జానుమూలంబులు జానువులు, ఊరుమధ్యంబులు, పాయుస్థానము, కటిభాగము, మేహనంబు, నాభి, హృదయంబు, కంఠమూలంబునను గ్రంథులు, తాలుమూలంబు, నాసికామూలంబు, నేత్రంబులు, భ్రూమధ్యంబు, శిరస్సు నివి మున్నిదియును మర్మస్థానంబులు. అభ్యాసంబనఁగా పవిత్రమయినకట్టియు, హితమైనకట్టియు మితమైనకట్టియు, ఆచారము గలవాఁడై గురూపదిష్టమైన మార్గంబున వస్తిప్రవస్తి మొదలగువాని నంతటను కడుగడము చాలనము చేయుటము మొదలయినవానిచే పరిశుద్ధమయిన దేహముగలవాఁడై అనఁగా పాయుస్థానమునుండి ఉదకంబును పీల్చి పొత్తికడుపు మొదలైన సర్వగోళములందున్న మాలిన్యమును కడిగివేసి ఆయుకరమును వదలిపెట్టుట. ఇట్టూర్ధ్వముఖముచేతను కదంగుట వీనిచే పరిశుద్ధుఁడగుచున్నాఁడని భావము. విజితేంద్రియుఁడయి యేకాంతస్థలమందుండి ఆసనప్రాణాయామంబులనే శోధింపఁబడిన నాడులుగలవాఁడై సుషుమ్నానాడియందు ప్రాణసంచారమునకు హేతువైన మహాముద్రల నభ్యసించుటయే అభ్యాసమని భావము.

ఆముద్రలేవనిన, మహాముద్రయు, మహాబంధమును, మహావేధయు, ఖేచరియు, ఓడ్యాణంబును, మూలబంధమును, జాలంధరబంధంబును విపరీతకరణియు, వజ్రోలియు, శక్తిచాలనంబునను నీముద్రలు పదియును హఠప్రదీపికయందుఁ జెప్పఁబడినవి.

వీనిలక్షణంబులు గ్రంథవిస్తరభయంబుచేఁ జెప్పఁబడలేదు. భ్రూమధ్యంబున ద్విదళంబగు నాజ్ఞాచక్రంబు గలదు. అది చిన్మయజ్యోతిస్సు ప్రకాశించెడుస్థానము. ఎటులనిన, భ్రూమధ్యగతంబైనట్టియు నిశ్చయింపఁబడిన మెఱుపుతో సమానంబైనట్టియు, సకలజగంబులను బ్రకాశింపఁజేయునట్టియు, చిన్మయమైన జ్యోతిస్సు పుణ్యదృష్టిగలవారలకే కానిపించుచు వికసించుచున్నది. అట్టి వస్తువును లక్ష్యంబునుంచుటచే తారకలయొక్క ఆలోకమనఁగా దర్శనవ్యాపారము శాంతించఁగా దీనికిది అర్థంబనెడి సంకేతంబు ననుసరించిన వికల్పజ్ఞానంబంతయు నొందఁగా నందువలనఁ బ్రాణస్పందము నిరోధింపఁబడుచున్నది.

విజ్ఞానము జిజ్ఞాస చేయుచుండఁగా నకాత్తుగా నుత్పన్నంబై వాసనావశంబువలననైనను విషయసన్నిధానంబు వలననైనను దృఢంబుగా భావింపఁబడి విగళితమైన కల్పనాభాగంబుఁగలదగుచుండఁగా, ప్రాణస్పందంబు నిరోధింపఁబడుచున్నది. అనఁగా నుత్పన్నమైన వృత్తిజ్ఞానమే దృఢంబుగా భావింపఁబడినదై పోయిన విషయాకారము గలదగుచు శుద్ధము చిన్మాత్రమే యగుచున్నదో అప్పుడు ప్రాణస్పంద నిరోధంబగుచున్నదని తాత్పర్యము. చిరకాలము ధ్యానప్రతనిష్ఠుఁడైన యోగికి హృదయంబునందు నిరంతర మాకాశభావనవలన విషయవాసనారహితమైన చిత్తమువలన నైనను ధ్యానము కలిగి భావనవలనను, ప్రాణస్పంద నిరోధంబగుచున్నది. హఠయోగము వినా రాజయోగంబును రాజయోగంబు వినాగా హఠయోగమును సిద్ధించవుగావున నభిసేవింపవలె

కును కొంచెము నభ్యసింపవలయును. అటుగాక జ్ఞానమువల్లనైన మనోనిరోధముతోఁగూడనే ప్రాణనిరోధము నభ్యసింపవలయునని భావము.

పూర్వోక్తములైన యుపాయంబులచేతను, నానాసంకల్పములచేతను, కల్పింపఁబడినట్టియు నానాచార్యులచేతను జెప్పఁబడిన యితరోపాయంబులచేతను, ప్రాణస్పందనిరోధమగుచున్నది కావున మనోలయోపాయంబులన్ని సపాదకోటి సంఖ్యలుగానున్నవి గావునఁ జెప్పశక్యముగాదు కావున చిత్తలయోపాయంబులచే ప్రాణస్పందము నిరోధింపఁబడుచున్నదని యెఱుంగుము.

మఱియు భాగ్యవంతుఁడైన యోగికి నభ్యాసంబుచే నిరాయాసంబుగా సంసారమును ఛేదించుటకు నీయోగసంబంధమైన యుక్త్యుపాయంబు లగుచున్నవి. మఱియు నిరంతరాభ్యాసంబుచే ప్రాణస్పందము జయింపఁబడిన దగుచుండఁగా మనస్సుప్రశమించుచున్నది. అప్పుడు కైవల్యరూపమయిన పరమాత్మతత్త్వమే మిగిలియుండుచున్నది. ప్రాణాయామము చిరకాలాభ్యాసంబు వలన మిక్కిలి దృఢమై వైరాగ్య చిహ్నితంబయి నిర్వాసనమయిన కాలంబు సఫలమగుచున్నది. వికల్పముతోఁ గూడినవాక్యంబులు విచారమువలన నివర్తించుచున్నవో అట్టివికల్ప శూన్యమునైన జంతువులకు సాగరముపదమే మిగిలియుండును. అనివసిష్ఠమహాముని సల్కఁగా శ్రీరాముఁడిట్లనియె.

ఓమునీంద్రా! చిత్తనాశమున కుపాయంబులైన యోగజ్ఞానంబులలో యోగయుక్తమయిన చిత్తంబునకు శమంబు చెప్పఁబడియె. ఇంకనవశిష్టమయిన సమ్యగ్జ్ఞానంబును కరుణచే నానతీయవలయునని వేఁడఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె.

సమ్యగ్జ్ఞాన నిరూపణము.

ఓ శ్రీరామచంద్రా! ఆద్యంతరహితంబయినట్టియు, స్వప్రకాశరూపమయిన పరమాత్మయేయున్నదన్న యొక్క నిశ్చయజ్ఞానమే సమ్యగ్జ్ఞాన మనఁబడుచున్నది. ఘటపటాద్యాకారంబులైన యేపదార్థ శతంబులుగలవో వానియొక్క యుల్లాసమునఁగా ప్రకాశరూపమయిన శక్తి లేవిగలవో యీసర్వంబు నాత్మయేగాని యన్యంబుగాదన్న నిశ్చయమే సమ్యగ్జ్ఞానంబని బుధులందురు. మఱియు నీజగంబంతయు నాత్మయేయని నిశ్చయించుటచేఁ గలిగిన సంపూర్ణాత్మస్థితి గలదో యింతమాత్రమే యథాభూతార్థ దర్శిత్వమనఁగా వాస్తవజ్ఞాన మనఁబడును. సకలదృశ్యంబును పరమాత్మమయం బగుచుండఁగా నిసభావంబనియు నిధియభావంబనియు నీభేదంబెచ్చట నున్నది? అనఁగా సకలపదార్థములయొక్క భావమే బంధము తదభావమే మోక్షంబును గావున నిట్టిబంధమోక్షంబులే లేనందున వానికాధారమయిన దేదియు లేనందున శోకింపఁదగినదే లేదనిభావము.

ఆత్మకన్న నన్యముగా చిత్తమయిన చేత్యమనఁగా దృశ్యమయినను లేదు. ఒక్క బ్రహ్మంబే యీభువనంబై విజృంభించినది. కావున నీసర్వము నేకమైన పరమాకాశమయి ప్రకాశించుచుండ,

గా విలయమేది? పొత్తమేది? బ్రహ్మాండకోటిస్తారమయిన యాకాశముగలదై ఘటపటాదిరూపంబులచే స్థూలాతిస్థూలమయిన రూపంబుగలదయి ప్రకాశించుచున్నది. కావున నీప్రపంచము గా నదృశ్యమయినను పరిపూర్ణంబునగు పరమాత్మస్వరూపుడవుగ నున్నావు. కావున నీవు దుఃఖంబు బాగుగా నాలోచింపంగా దృశ్యములయొక్క భేదము ప్రత్యక్షరూపమయిన యాత్మయొక్క యధీనమగుచున్నది దృశ్యము స్వరూపమునకన్న భిన్నంబుగానెంచుట వలన యుండుటగలదని యనుభవమగుచున్నది. కావున నాత్మకన్న నన్యమయిన పదార్థము లేదు. ఇది సకలతత్త్వములలో ప్రఖ్యాతమగుచున్నది? ఈ యుత్పత్తి స్థితి లయములను వినాశమును గాంతమును పరిదృశ్యమానంబులయిన యనేకపదార్థముల యొక్కయు వహింతయగుంగా. కేవలశుద్ధమహాంతర్భావమునకాస్పదమయిన జీవునియొక్కయు స్వరూపమయినట్టియు, శాంతమయినట్టియు, నాశరహితమయిన యీది శాస్త్రంబులలో నట్టిశాస్త్రతత్త్వమునుండవు కనుక? ద్వైతాద్వైతంబులయొక్క భేదాభేద దృష్టులతోటియు, జరామరణ విలాసంబులతోటి కూడినట్టియు, స్వరూపము నైన చిత్తంబులో జలమాత్మయే తరంగంబులచే జలంబునకు బహుప్రకారంబులుగా స్ఫురించుచున్నది.

నిరంతరము సంతతస్వభావమునంగా సకలవస్తువులకు నాంతరమైన పరమాత్మనే చూచుచున్న బుద్ధిచే నిరుపాధికమైన యాత్మను గాఢంబుగా నాలింగనము చేసి ఆనందాత్మానుభవము బొందినవాడుండుచున్నాడో యట్టి మహాత్ముకాముని భోగము బంధింపగలదు! ఆనందానుభవానికి శాశ్వతంగా జూచుచున్నందున నిర్బాధముగ బంధింపంగాలదని భావము. సంతతము సాక్షాత్కారమునకు దైన వానిమనంబును భోగంబులనెడి శత్రువులు పర్వతంబును పిల్లవాయువులు చెదరింపజాలరు. నానావిధంబులైన సరోవరంబుల యందును జలంబులకన్న నన్యము లేనట్లుగా నానావిధంబులలో గూడినబుద్ధులయందును వాస్తవంబుగా నొక్కయాత్మవస్తువుతప్ప నానాత్వము లేదని యిట్లు సర్వోత్తమంబైన యర్థము చింతించినపురుషుండు ముక్తుడనంబడుచున్నాడని యాతనివసిష్ఠులవారు శ్రీరామచంద్రునితో నిట్లనిరి.

వీతహవ్యుని కథ.

ఓ శ్రీరామచంద్రా! వీతహవ్యుండనే యొకభవ్యుండు పొందిన యుత్తరోత్తమైనకథను జెప్పెద నాకర్ణింపుము. పృథివియందు వింధ్య పర్వత ప్రాంతమందున్న వనంబునందు వీతహవ్యుడనెడి మునివర్యుండు కర్మకాండపరుండైయుండి పిమ్మట నాధివ్యాధులయందైన యాకారంబు గలిగినట్టియు, సంసారభ్రమ నొసగునట్టియు, భయంకరంబైన యాకర్మకాండవలన భయమునొంది యొకకాలంబున సకలక్రియలను విడిచి నిర్వికల్పసమాధిలోనుండ దలంచి సమ్మతంబైన నొకపర్ణశాలలో ప్రవేశించి యుచ్చటనమున్నైన యొకపవిత్ర తలంబున నొక్కగా బద్ధపద్మాసనుడై యూరుమధ్యస్థితపాదంబులయందుంచబడిన హస్తంబులు కలవాడై మునిరంజకంగా నుండి చక్కగా నాలోచించి బాహ్యాభ్యంతర విషయంబులను క్రమముగా నివారించుచు దిక్కులయందు వ్యాపించియున్న

జనంబును కెలమెల్లగా మఱ్చించి చిన్మట నామసన్వైర్యంబును గోరినవాఁడై యా మునివరుండు పాపరహితమయిన మనస్సుచే నిట్లాలోచించి పలుకుచున్నాఁడు.

ఏమియాశ్చర్యము ? ఈ నామనం బాలోచించఁ బడిన దైనప్పటికి తరంగమధ్యంబునను న్న పాషాణంబువలె [illegible] మాత్రంబయినను స్థిరంబుగా నుండదు. ఘటంబునుండి పటంబును పటంబునుండి మహాఘటంబును బొందుచున్నట్టి చిత్తము వృక్షంబు యందు మర్కటమువలె సకలార్థంబులయందును సంచరించుచున్నది. ఓ మనంబునకు చతురాయుతైన పంచజ్ఞానేంద్రియంబులు ద్వారంబులయి యున్నవి [illegible] యున్న నాయింద్రియంబులను జూచెదను. ఓయింద్రియగణంబులారా ! భోగవంతుండును, చిదాత్మస్వరూపుండును నగు నేను సర్వసాక్షి నై [illegible] జ్ఞానని [illegible] వ్యర్థంబుగా [illegible] మున్నారు. ఆత్మను బహిర్వ్యాపకునిగా మీ ద్వారా బహిర్దృష్టి గలిగినప్పుడే సకలంబును [illegible] యింద్రియములారా ! స్వప్నాదికముల [illegible] సంబంధము గలుగదు. [illegible] చోరులవలనవలె [illegible] చిన్మాత్రము ఇంద్రియంబులవలన భయంబడి సుఖంబుగా [illegible] న్నది.

[illegible] సంచరించు స్వభావము గలిగినట్టియు, [illegible] పరాఙ్ముఖంబైనట్టియు, [illegible] మధ్యను [illegible] ఓ మనంబా ! నీవు [illegible] గా భేదంబునొంది యీ జగంబున సంచరించకుము. ఓ చిత్తమా ! నీవు [illegible] స్వరూపమయిన దానినన్ను [illegible] అది యసత్యమైనది గాని నిజమైనది కాదు. చిత్తుచేత [illegible] చిత్తము దృశ్యత్వ [illegible] లక్షణంబులు [illegible] చిత్తునకు చిత్తంబునకు [illegible]. ఓ చిత్తమా ! జీవుఁడే నేనన్న యహంకారముతోఁ గూడిన యీ నీ బుద్ధి వ్యర్థ [illegible] కావున జీవుఁడు నేనన్న సంరంభమును విడుము. నీవు [illegible] విచారింపకుండుటయే [illegible] ఇటువంటి నుండవు. ఎందువలననంటే నీవవిద్యాకల్పిత [illegible] తత్త్వవిచారంబుచే నీవు శాంతింపుము.

భూతభవిష్యద్వర్తమాన కాలంబులయందును రూపరహితమయిన [illegible] గాక ఇంకెన్న బాధింపకుమా? [illegible] యోగముచే [illegible] ప్రకాశాత్మరూఁడనై విగతసంతాపుండనై తుర్యస్వరూపంబైన [illegible] యెల్లప్పుడు నున్నాను. కల్పనారహితమయిన [illegible] వృత్తిజ్ఞానరహితమయినట్టియు, [illegible] దేహేంద్రియాదులను [illegible] అవిద్యాప్రవర్తమయినది గాని [illegible] అని [illegible] వాసనారహితుఁడై బలాత్కారంబుగా చిత్తమును [illegible] యింద్రియంబులు [illegible] యుండెను.

[illegible] ప్రాణసంతతియు [illegible] జ్ఞాననేత్రంబు [illegible] తమయిన

దృష్టిగలవగుటచే నాసాంతమందలి స్వల్పదృష్టిగలిగి వలెనుండి యీ కాముకుతిత్తంబులై పర్వంబుల తో సామ్యంబు నొందెను. ఏయాసనంబున కాయశిరఃకంఠంబులు సమంబుగా నుండునో యట్టి యాసనంబుగలవాఁడయి అమహాత్ముండు శైలము యుండయినట్టుగాను, చిత్రలిఖితుండయి నట్టు గ్గానుండెను అతండా వింధ్యప్రాంతవనంబున నట్లుండఁగా మూడునూఱు సంవత్సరంబులొక్క నిమిషంబువలె పరిక్రమించెను.

అంతలో నమ్మహాత్ముని శరీరంబు పవనాంబులచే నాగరఁగొట్టఁబడిన పంకంబువలన భూత లంబుతో సమంబుగాఁ జేయఁబడెను. పిమ్మట నామహాత్ముఁడు వత్సరశత త్రయాంతంబునఁ దెలివి నొందినప్పటికి తననికనుభ భూమిచేఁగప్పఁబడినట్లు గదలశక్యము గాకుండ నుండిరఁదుగ వటని జ్ఞానము మాత్రమే స్వశరీరంబట్లు భూమిచేఁగప్పఁబడినట్లు గ్రహించెనుకాని జ్ఞానమయదేహం బగుటవలన నతనితనువును భూమియు గ్రహింపదాయెను. నవఛిద్రంబులును మూయఁబడిన దున ప్రాణస్పందము నగా నూపిరితిరగడమున కవకాశములేకపోవుటచే నప్పుడమ్మునీంద్రుని కుసుమరూ పిణియగు కలనయును హృత్పుండరీక మధ్యంబున నే యుండి సకలజన్మవృత్తాంతంబులను దెలుపఁగఁ దగిన ప్రౌఢిమ నొంది కైలాసమందున్న వనంబున నతిమనోహరంబైన కదంబతరు ప్రదేశంబున నూఱేండ్లు మునిత్వంబునున్నట్లు స్వప్నవంతంగా జూచెను. పిమ్మట నూఱేండ్లు సత్ప్రసం బగు విద్యాధరత్వంబు నొందెను. అనంతరమయిదు యుగంబులవఱకును సురసిద్ధాదులచే సేవింపఁ బడుచున్న యింద్రత్వంబునొందెను.

అటుపిమ్మట యీశ్వరసన్నిధి నొకబ్రహ్మకల్పంబువఱకును ప్రమథగణాధిపత్యము నొందెను. ఇట్లా పిత్రకౌఢ్యుఁడు ప్రసిద్ధాన వనంబున స్వప్నంబువలె ననుభవించి యీశ్వరగణత్వముల నొందినంతమున జన్మాంతరంబులను స్మరింపఁ దగినశక్తిగలవాఁడై యేడ్పాదు గతజన్మంబులయు స్మరించుటయుం దివ్యగలిగి సకలమయిన నష్టానష్టదేహంబులను స్మరింపఁగా నప్పనుగాకుండనుం డిన ఉతహావ్యాక్యుడయిన తనతనువునుజూచి భూమియందుఁ గప్పఁబడియున్న యాశరీరము నుద్ధరింపుటయుం దివ్యగలిగి సూర్యుని శరణమునొందితి నట్టాదయినా ఆయన యుపదర్శడయిన పింగళుం డీదేహంబు నుద్ధరింపఁగలండని తనబుద్ధిచే నాలోచించి పుర్యష్టకంబనెడి సూక్ష్మా పంబునొంది వాయుస్వరూపంబుచే వాయువృత్తి నిలవనె సూర్యుని ప్రవేశింపఁగా భగవంతుం డగు నా సూర్యనారాయణమూర్తియు తనహృదయంబున ప్రవేశించిన మునివరునిజూచి కారణ జ్ఞుండయినందున తనపార్శ్వమందున్న పింగళునకాజ్ఞాపింపఁగా సూక్ష్మనుసారూపుఁడయిన యామునిని సూర్యాజ్ఞా ప్రకారంబుగా వింధ్యపర్వత ప్రాంతంబునకరుగన నుద్ధరింపిన యాపింగళుని ప్రవేశించెను.

పిమ్మట నాపింగళుడంబరంమును విడిచి కుంజర కుంజాదులచే నుందరంబయినట్టియు, వ ర్షాకాలమందు బొదిందిన జలద బృందములుగల గగనంబునకె నున్న వింధ్యకాననంబు ప్రవేశిం చి తన నఖాగ్రంబులచే భూభాగంబు త్రవ్వించి రాజహంస పంక్తి మగ్నమయిన తామరతూ

డు మనవలె నిర్మలాకారకట్టియు మనోహరంబైన యామునితనువు నుద్ధరించఁగా నతని సూక్ష్మరూపంబా స్థూలరూపంబు బ్రవేశించెను.

పిమ్మట నావింగళుండు నంబరంబున కెగసి చనఁగా నావీతహవ్యుండును స్నానంబునకేగెను. నిర్మలంబగు సరోవరమున స్నానముచేసి సంధ్యాది కృత్యంబులు సల్పి సూర్యుని బూజించి మనస్సుతోఁగూడి ప్రకాశించుచున్న స్వశరీరంబుతోఁగూడ పూర్వమువలెనిక్కలి ప్రకాశించుచుండెను. మైత్రితోడను ప్రసిద్ధమైన సమతతోడను సూత్కృష్టంబైన శాంతితోడను యోగ్యమైన ప్రజ్ఞతోడను ముదితయనఁగా నిర్హేతుకమైన సంతోషంబును గుణములతోడను గూడి శాంతియుక్తుఁడగు నమ్మునిసత్తముండు కొంతకాలమప్పట సంతసించుచుండి పిమ్మట తనచిత్తంబున శమంబునొందినవని యొకప్పుడుతలంచి యిట్లు వితర్కించెను.

నాచేపూర్వమందే యింద్రియగణంబు స్ఫుటంబుగా విడువఁబడిరే. ఇప్పుడువీరుగనాధికరించితచే నేమిప్రయోజనము! ఇప్పుడుకలదు లేదు అనుచు భేదదృష్టిని మృదువైనదారిజులతనువలె ఛేదించి శేషించిన యిట్టిదనినిర్దేశింప శక్యముగాని చిన్మాత్రింబునందు నిరంతరాను సంధానంబుగలవాఁడనైగిరిశృంగమునవలెనుండెదను. ప్రకాశమానుండనైనను నిష్క్రియుండనగుటచే నస్తంగతునివలెను ఇంద్రియంబులకు నగోచరుండనయినను సర్వసాక్షినయియుండుటచే నుదయించిన వానివలెను, ఏకస్వరూపుఁడనయి యిష్టానిష్టంబులయందు నేకప్రకారమయిన యాస్వాదమనఁగా రుచిగల ప్రకాశముగలవాఁడనై నిష్కళంకత్వంబు నొందియుండుచున్నాను. ఇంద్రియంబులచే నింద్రియార్థంబులనొందుచున్నందున మేలుకొన్నవానినైనను హర్షవిషాదములనొందకనుండుట సుషుప్తినొందినవాఁడనై సమాధినిష్ఠగలవాఁడనగుటచే బాహ్యవస్తువులను సంధానమనఁగా తెలిసికొనుట లేనందున సుషుప్తి దశనొందినవాఁడనైనను స్వరూపంబునందెల్లప్పుడు జాగరూకుండనై యున్నందున మేల్కొన్నవాఁడనై తుర్యమనెడి యవస్థాత్రయమును ననుసరించియున్న యేచిన్మాత్రంబుగలదో దానినవలంబించి హృదయంబున స్తంభింపఁబడిన చిత్తవృత్తిగలవాఁడనైయుండుచున్నాను.

అనియిట్లు చింతించియామునీంద్రుఁడు మరలనారుదినంబులు ధ్యానమందుండి మార్గస్థుఁడు తనమార్గము నిద్రించి మేల్కొన్నట్లుగా మేల్కొని పిమ్మట సిద్ధుండును మహాతపస్వియు భగవంతుండునగు నావీతహవ్య మహాముని జీవన్ముక్తుండగుచు చిరకాలము విహరించెను. అట్టిసమయంబున నిది హేయంబనియు, నిదియుపాదేయంబని ననియెడి అభిమానము యొక్కయు, ఇదిస్వీకరించెద నిదివిడిచెదననియెడి దృష్టులయొక్కయు క్షయముగలుగఁగా నతని మనంబు వికాసనివృత్తులు లేనిదై నిర్వికల్పతచేఁ బ్రకాశించెను.

పిమ్మట నామునీంద్రునికి జన్మకర్మంబుల కతంబైనట్టియు, సంసారసంగంబుల కత్యంతత్యాగరూపంబైన విదేహకైవల్యంబు నొందుటయందిచ్ఛ కలుగఁగా నొకప్పుడు శాంతుఁడైన యామునీంద్రుఁడు వింధ్యగుహను ప్రవేశించి బద్ధపద్మాసనుండయి కూర్చుండి తనలోఁ దానిట్లనియె.

పీతహృద్యము విదేహముక్తి వల్యాంబు నొందుట.

ఓ రాగమా! నిన్నిప్పుడు విడుచుచున్నాను గనుక నీవు నాయందనురాగంబునుందక మోక్షంబు నొందుచున్న నన్ను విడువుము. ఓ ద్వేషమా! నిన్ను విడిచిపెట్టి వెళ్ళిపోవుచున్నానని నాయందు ద్వేషము ంచకుమా. మీతో కూడి చిరకాలము కాలక్షేపము చేసితిని గావున నన్నింక విడిచిపెట్టుడి. ఓ భోగబలారా! మీకు నమస్కారము. సర్వంబుచే బాలకుండు వలె లేక బాలకునిచే బా కుడునవలె మిథ్యేపేమ భయాలకొట్లకున్న బాలయాదు లావిలెక్కితిని.

ఓ విషయసుఖమా! నీవలన నేను నిరతిశయానంద స్వరూపమునయినట్టియు, సర్వోత్కృష్టమైన నిర్వాణపదవినిమటి యుంటిని. యట్టియుపకారము చేసిన నీకొఱకు నిరిగితిరిగి నమస్కరించుచున్నాను. ఓ దుఃఖమా! నీవల్ల బరితపింపఁబడిన నా దేహముఖజ్ఞాంశకొఱకు మిక్కిలి యాదరణ చేయవమాత్మవెతగబడినందున వైరాగ్యమునకు హేతువయిన నీచేత మోక్షమార్గము బోధింపఁబడినది కావున గురుతుల్యుడయిన నీకొఱకు నమస్కారము.

అనంగానాత్మవేత్త దుఃఖమును తరించుచున్నాఁడనే జ్ఞానము. ధర్మంబునకు సాధనంబగుటన్న శరమమి గ్రంథమైనట్టి పరమబంధకంబైన మోహశరీరమా! ఇప్పుడు నా మేలు తోడ్తో నేకత్వజ్ఞానము బొందఁబడినందున పరమాత్మనే నేనయియుంటిని. కావున నీవిప్పుడు నా చేత విడువఁబడుచున్నావు. మోక్షంబుకొఱకు ప్రయత్నము చేయుచున్న నీచేతనే నీనాశము చేయఁబడినందున నీవే ప్రకారము నీది గాని నాది గాదు. కావున నాయందు గోపమించకుమా. నీకొఱకు నమస్కారము. తల్లివైన యోగమాత! నేను వెళ్ళిమన్నాను గనుక నావియోగంబువల్ల తల్లివి నీవు వ్యాకులరాలవయి దుఃఖించవకుమా. భోగప్రవర్తనయోకాశుమా! నాయొక్క యనేకవిధమైన యపరాధదోషములన్నీ క్షమింపఁదగినవి. నేనేకాంతమయినయుపశమంబు నొందుచున్నాను నాకుశుభమునొసఁగుమా? ఓ పుణ్యమా! దున్నవరకంబులోఁబడి యున్ననన్ను నీవాసకనంబునుండి యుద్ధరించి స్వర్గంబు నొందించి, సాక్షాత్తు దైవస్వరూపమయిన నీకొఱకు నమస్కారము. నేనువెళ్ళెదను నాతో కూడఁ బుట్టినట్టియు, బహుజన్మంబులనుండి చిరకాలస్నేహితులయిన యో ప్రాణంబులారా! నేనిప్పుడు పరమపదంబు నొందుచున్నాను. గావున నిట్టి స్నేహితులయిన మిరలిప్పుడు నా వెంటనే గమనింపఁజేయఁబడుచున్నారు. కానిమీకు స్వస్తియగుగాక.

అనియిట్లు పీతహృద్యదంతరంగంబున భావించి సంశాంతంబులైన సకలసంకల్పంబులును సకలవేదనంబులును గలవాఁడై ప్రాప్తమైన యోగభూమికలు గలవాఁడయి యత్యుత్కృష్టస్వరూపంబుగా ప్రణవంబు నుచ్చరించుచు త్రైలోక్య సంభవంబులను సంకల్పనిర్మితంబులును, స్థూలసూక్ష్మంబులును, తదితరంబులునయిన బాహ్యాభ్యంతరంబులనగు సర్వభావపదార్థంబులను విడిచి శుద్ధప్రణవపర్యంతంబగు దీర్ఘనాదరూపంబయిన తంతువుతోకూడ నింద్రియజాలంబును తన్మాత్రలయిన శబ్దాదుల జాలంబును వాయువు గంధమును వదలిపెట్టెను. అనంతరము ప్రాణప్రసాదంబు తోడను నింద్రియవిషయజాలంబును క్షీణమయినదని తాత్పర్యము.

పిమ్మట చిదాకాశంబున స్ఫురద్రూపంబై బయలుజేరినట్టి త్రిగుణాత్మకమగు నవిద్యయొక్క తామసవృత్తి విశేషంబయిన తమోమాత్రంబును ప్రాజ్ఞుండు కోపబీజంబునువలె దగ్ధంబు చేసి పిమ్మట ప్రకాశించుచున్న యవిద్యయొక్క సాత్త్వికవృత్తివిశేషంబైన తేజంబును నిదిధ్యాసనము వలన చించి దానిని కూడ విడిచి అప్పుడు తమస్సుగాక ప్రకాశముగాక గుణత్రయాతీతమైనయట్టి యవస్థను బొంది యాసీనుండయినను స్వల్పంబుగా స్ఫురించుచున్న మనంబు కొసను తృణంబు నగ్నియందుంబోలె దగ్ధంబొనర్చి పిమ్మట ప్రతిభాసనొందిన సద్యోజాతశిశువుయొక్క జ్ఞానంబునలె నిర్వాసనంబయినట్టియు, స్వచ్ఛమయినట్టి స్వరూపచైతన్యజ్ఞానంబునొంది నిమిషార్థమాత్రకాలంబువిచారించి నస్పందప్పుడయిన మునివరుండు వాయువుస్పందశక్తినివలె చిత్తుసందుంగల చేతన్యదశను వదిలిపెట్టి పిమ్మట చిత్సామాన్యంబును పశ్యంతియనెడి శబ్దవాచ్యంబగు నిర్వికల్పచిన్మాత్రత్వంబునొంది యనంతరము సత్తామాత్రస్వరూపంబయిన సుషుప్తిపదంబునొంది చలింపక పర్వతంబు చందంబునను డి పిదపనిర్వికల్పసమాధియందు స్థైర్యంబునొంది యవస్థాత్రయాతీతంబయిన తుర్యరూపంబు నొందెను.

ఆదశయందు స్వరూపాతిరిక్తంబయిన యానందము లేనందున నిరానందుండును, బ్రహ్మానందానుభవమువలన సానందుండును. సద్రూపుండగుటవలన సత్తును, సకలవ్యవహార నివృత్తి వలన నసద్రూపుండును నాయెను. తరువాత నామునీశ్వరుండే వస్తువు వాక్కులకు గోచరంబుకానిదయి శూన్యవాదులకు శూన్యంబై, బ్రహ్మవేత్తలకు బ్రహ్మంబై, విజ్ఞానవాదులకు విజ్ఞానంబై, సాంఖ్యులకుఁ బురుషాఖ్యంబునై, యోగులకు నీశ్వరాఖ్యంబై, శైవాగమ మతస్థులకు శివంబై, కాలైకవాదులకుఁ గాలంబై, మాధ్యమికులకు మధ్యంబై, సమచిత్తులకు సర్వంబునై, సకలశాస్త్రసిద్ధాంతంబై, అంతర్యామిత్వంబుచే సర్వహృదయానుగతంబై, సర్వాత్మకంబగుటచే సర్వంబయి, వ్యాపకంబగుటచే సర్వగతంబయి, తచ్ఛబ్దవాచ్యంబయి, అత్యంతనిశ్చలంబయి, దీపకంబులగు దీపంబులకు సూర్యాదులకుకూడ దీపకంబై, స్వానుభూతిమాత్రంబే ప్రమాణంబుగాఁ గలదై, అద్వితీయంబగుటచే నొక్కటియై, మాయావశంబున ననేకంబై, ప్రత్యాచార్యవాక్యంబులచేఁ బొందఁదగిన దగుటవలన సాంజనంబై, స్వయంప్రకాశంబగుటవల ననిరంజనంబై, సర్వాత్మకంబగుటచే సర్వంబయి, సర్వాతీతంబగుటచే సర్వంబుగానిదై, వెలుంగునట్టి సద్రూపంబుతానై, జననమరణంబులులేనిదయి, అనాద్యంబయి, అద్యంబయి, సకల నిష్కళంబులను రూపద్వయంబుఁ గూడినదయి, జన్మాది షడ్భావ వికారశూన్యంబయిన యేపరమాత్మగలదో అట్టి పరమాత్మస్వరూపుండై, ఆమునివస్తుస్వరూపుండైయుండుటవలనను ఆకాశంబునవలె గమనాగమనాభావంబువలనను క్షణమాత్రంబున నీశ్వరుండయ్యె.

ఇట్లా వీతహవ్యముని ముప్పది వేలసంవత్సరములు యథాసుఖముగా విహరించి మఱల సమస్సంబంధముగల జన్మాంతరంబునొందనట్లుగా శాంతించెను.

గద్య. ఇది శ్రీదూర్వాసాన్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్ర పిత్సదృత శ్రీసుందరరామశాస్త్రిభ్రాత్ర సూర్యనారాయణసోమయాజి నామధేయవిరచితంబగు సంసారతరణి వితరణకును వాల్మీకీయవాసిష్ఠరామాయణవచనకావ్యమునందు పంచమప్రకరణంబున వీతహవ్యోపాఖ్యానంబను నిరువదియేడవ సర్గము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచనకావ్యము.

జీవన్ముక్తుల కాకాశగమనాద్యభావ నిరూపణము.

మున్ను చిత్తవిశ్రాంతికొఱకు సంగత్యాగ ప్రాణనిరోధ సమాధ్యభ్యాసంబులు చెప్పఁబడియె. ఇప్పుడు జీవన్ముక్తులకాకాశగమనాద్యభావాదుల నెఱింగించుటచేఁ జిత్తంబునకు నుపశమప్రాప్తి నుపసంహరింప నుద్యోగించిన శ్రీవసిష్ఠుఁగాంచి శ్రీరామభద్రుండిట్లనియె. ఓ మహాత్మ! ఆత్మవేత్తలైన జీవన్ముక్తుల తనువుల యందాకాశగమనాది శక్తు లేమివలన గనుపించవని యడుగఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ఆత్మజ్ఞుఁడుగాని వాఁడైనను, ముక్తుఁడు గానివాఁడైనను, రసాయనాది ద్రవ్యంబులచేతను, త్రిపురాది మంత్రంబులచేతను, హఠయోగాదులయిన క్రియలచేతను, చిరకాలాభ్యాసంబుచేతను, వీనిశక్తివలన నాకాశగమనాదుల నొందుచున్నాఁడు.

ఆత్మజ్ఞుఁడయితే యీయాకాశగమనాదులను సాధించవలయునన్న బుద్ధిగలుగదు. ఎందువల్లననిన. ఆత్మజ్ఞుఁడెల్లప్పుడు నాత్మానుసంధానపరుఁడగుచు స్వాత్మానందంబువలన నిత్యతృప్తుఁడగుటవలన నవిద్యావయవంబయిన యాకాశగమనాదిసిద్ధి నపేక్షింపఁడు. మఱియు నాత్మజ్ఞుఁడు ఏయిచ్ఛలు లేనివాఁడగుటచే నీసర్వము నతిక్రమించి ఆత్మయందే సంతసించుచు నేపనినిచేయఁడు. ఏదియు నాశింపఁడు. ఏయేజగద్భావంబులు గలవో అవియన్నియు నవిద్యామయంబులేగాన విడువంబడిన యవిద్యగల యాత్మజ్ఞుఁడు వానియందెట్లు ఆసక్తుఁడగుచున్నాఁడు?

భావింపఁబడిన యాత్మగలవాఁ డెవ్వఁడయినను సిద్ధిజాలమును గోరినవాఁడైతే వాఁడు సిద్ధిసాధనంబులయిన ద్రవ్యంబులచేఁ గ్రమంబుగా వానిసాధించుచున్నాఁడు. ద్రవ్యమంత్రక్రియాకాలంబులయొక్క శక్తులిత్తెఱఁగున సిద్ధి నిచ్చునవియే గాని పరమాత్మపదప్రాప్తిప్రదములు గావు. ఏమియు నుపకరింపఁజాలవు. ఎవ్వనికైన నీదియుండియిచ్ఛయున్నట్టులయితే వాఁడా సిద్ధిని సమగ్రంబుగా సాధింపవచ్చునుగాని పరిపూర్ణుఁడయిన ఆత్మజ్ఞాని కొక్కప్పుడయిన నేయిచ్ఛయు గలుగదు. షట్ప్రియము సకలమయినయిచ్ఛాజాలమును నాశింపఁజేసినప్పుడు వేగముగా ఆత్మలాభోదయంబగుచున్నది.

అట్టిశీతలాభము సిద్ధిహాంధయుతము మగ్నమయిన చిత్తముగలవానిచే నెట్లుపొందబడు చున్నది? అనివసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుం డిట్లనె.

చిరజీవిత్వకారణము.

బ్రహ్మవిద్వరిష్ఠులైన యోమహాత్మ! యోగులు చిరకాల మెట్లు జీవించుచున్నారో యీసంశయంబును ఛేదింపుమని శ్రీరామచంద్రుఁడు పల్కఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ప్రాణాది వాయువుల చలనంబువలన దేహంబునకు స్థిరత్వము గలుగుచున్నది. ఆప్రాణస్పందము శాంతింపఁగా నిరుద్ధమయిన వాయుసంచారము గలయోగులు ధారణాబలంబున శిలాతుల్యులయి చిరకాలమువఱకు చలించకుందురు. మఱియు నేయోగికి బాహ్యాభ్యంతరములయందయిన చిత్తస్పందమయినను వాయుస్పందమయినను లేకపోవుచున్నదో అట్టియోగికి జరామరణంబులు దూరంబుగా నుండును.

బాహ్యాభ్యంతరములందు పవనచిత్తంబులెంతవఱకు స్పందరహితము లగుచున్నవో అదివఱకు ధాతువులు దేహమం దెప్పుడు స్థితిఁగలిగియుండును. తెలియఁదగిన యాత్మను దెలిసికొన్నట్టియు ఛేదింపఁబడిన సంశయగ్రంథులు గల్గినట్టియు, రాగరహితులయిన యేమహాత్ములు గలరో వారు దేహమందు స్వతంత్రులై యుండుచున్నారు. అనఁగా దేహంబును విడుచుటయందును నిలుపుటయందును స్వతంత్రులయియుందురని భావము. అని యిట్లు వసిష్ఠమహాముని పల్కఁగా నోమహాత్మ! చిత్తము వివేకోదయమువలన స్వరూపమందుం దద్జ్ఞానమందు నుండఁగా మైత్ర్యాదిగుణంబులెవనిచే నెచ్చట నుదయించుచున్నవి? అనఁగా నాత్మనిర్గుణుం డగుటచేతను చిత్తము లీనమగుటచేతను నెచ్చటఁబుట్టుచున్నవని శ్రీరామభద్రుం డడుగఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ద్వివిధచిత్తనాశలక్షణము.

చిత్తనాశము సరూపంబనియు నరూపంబనియు రెండువిధములు. అనఁగా రజస్తమోగుణంబులు నశించి సత్త్వగుణము మాత్రమున్నచో సరూపమనోనాశమనియు, అసత్త్వము నశించినచో నరూపమనోనాశంబనియును భావము.

అట్టిసరూప మనోనాశము జీవన్ముక్తులయందును, అరూపమనోనాశము విదేహముక్తులయందును నుండును. చిత్తసత్త దుఃఖముకొఱకును, చిత్తనాశము సుఖముకొఱకును, అగుచున్నది. కాన చిత్తసత్తను క్షయము నొందించి చిత్తనాశము నొందుచున్నాఁడు. విచిత్రము తగ్గ ము నెఱుంగవలెను. త్రికాలసంబంధమైన సత్త్వాదిగుణ సముదాయము నాసంబంధమైనదని విశేషముగఁ దలంచుచున్నదో దుఃఖమయసంసారమునకు స్థానమయిన యాచిత్తమే జీవముఁ బడుచున్నది.

జీవస్వరూపము.

మఱియు నీమనస్సు సుఖదుఃఖాదులకే నాశ్రయంబగుటవలన సుఖముగలదానననీ దుఃఖము గలదానననీ తల్లు నిశ్చయముగా దృఢాభిమానము గలదగుచున్నదో యామనస్సు సంసారమనెడి వృక్షంబునకు ఫలపుష్పాదులను వృద్ధిఁబొందింపఁజేయుదానిగా నుండెడుంగుమా? ప్రశ్నవేత్తలలో నుత్తముఁడవైన యో శ్రీరామచంద్రా! చిత్తసత్తనాఁ జెప్పఁబడినది. ఇఁకఁ జిత్తనాశమునుఁ జెప్పుచున్నాను వినుము.

చిత్తనాశలక్షణము.

నిశ్వాసవాయువులు శైత్యోష్ణంబును వలెసుఖదుఃఖ దశలు దీర్ఘమైన దేహతత్వజ్ఞుని సమీపమునఁ జలింపఁజేయఁజాలవో యతఁడు మనము వ్యాప్తమయినదానిగా నెఱుంగుచున్నారు. మఱియు పుత్రాదివిపత్తియు దారిద్ర్యమును, పుత్రోత్పత్త్యాది జనితసంతోషమును, మదమును, మందతయును, వివాహాద్యుత్సవములు, నెన్నియున్నను వికారము నొందింపఁగలవో యామనంబును వ్యాప్తమయినదానిగా నెఱుంగుచున్నారు.

ఓ శ్రీరామచంద్రా! మనస్సత్తయనఁగా మనోగుణమ్ములైన సత్వంబును రజస్తమస్సులు గలుగుటయే మనస్సత్త యనఁబడుచున్నది. అట్టిమనస్సత్తనే మూఢత్వమని యెఱుంగుము. అది యెప్పుడు నశించుచున్నదో అప్పుడు చిత్తనాశమనెడి పేరుగల సత్వమనఁగా సత్త్వమయంబైన జ్ఞానము పొందఁబడుచున్నది. అనఁగా త్రిగుణాత్మకంబగు మనంబునందు రజస్తమోమయంబైన మూఢత నశించునప్పుడు జ్ఞానిమనంబు శుద్ధసత్వాత్మకంబగుచున్నదని భావము.

మఱియు నట్టిశుద్ధసత్వము మైత్రి, కరుణ, ముదిత మొదలైనగుణంబులతోఁ గూడినదయి శుద్ధవాసనగలదగుచు తిరిగిజన్మంబు నొందించనట్టి జీవన్ముక్తుని మనంబగుచున్నది. మఱియు జీవన్ముక్తుని సత్వమాత్రాత్మకంబైన యేమనస్సుగలదో అదియే సరూపమనోనాశం బనఁబడుచున్నది. అనఁగా త్రిగుణాత్మకంబైన మనంబునందు సత్వగుణ స్వరూపమైన యేకభాగంబు మిగిలినందునను రజస్తమోగుణములయిన రెండుభాగంబులు నశించినందునను సరూపమనోనాశమనఁబడుచున్నది.

మఱియు సత్త్వగుణంబున్నందువలన, రజస్తమోగుణంబులు లేనందునను, సరూప మనోనాశమనంబడుచున్నదని భావము. అట్టిసత్వాత్మకంబగు మనంబునందున్న జీవన్ముక్తునకు మైత్రిమొదల గుణంబులు వసంతఋతువునందుఁ బుష్పగుచ్ఛంబులవలెఁ బ్రకాశించుచున్నవి. ఈ సత్వగుణము కూడ నశించినందున నరూప మనోనాశమనఁబడుచున్నది. ఇది విదేహముక్తునియందే యుంటున్నది. అనఁగా త్రిగుణాత్మకమైన మనస్సు నిశ్శేషంబుగా నాశమునొందఁగా జీవత్వముతోఁగూడ దేహము నశించుచున్నందున నీయరూపమనోనాశము విదేహముక్తునియందే యుంటున్నదని భావము. అనఁగా సత్వము క్షీణించిన కొలఁది దేహస్ఫూర్తియు క్షీణించుచున్నందున సత్వముతోడ నశించుచున్నందున సత్వముతోఁ గా

శ్రీశివదేవునకును దేహమున్నప్పటికి దేహస్మృతి లేకుండుట వలనను దేహము లేనివాఁడనఁబడు చున్నాడని భావము.

ఎందువల్ల పరమపావనమైన యీ విదేహముక్తి రూపంబయిన విమలపదమునందు మైత్ర్యాది క్షేత్రగుణములకాధారమైన సత్త్వగుణమున్ను లీనమగుచున్నదో అందువలన విదేహముక్తవిషయంబుగ సత్త్వగుణాత్మకంబయిన జయమాపజయమో నాశమొందించుకొంతయయిన గుణదోషములుండవు.

ఓ శ్రీరామచంద్రా! అట్టిపదమున మైత్ర్యాది గుణములును, మనోదోషంబులును గుణసమృద్ధియు, దోషసంపదయు, లోలతయు, ఉదయాస్తమయంబులును హర్షామర్షంబులును తేజస్తిమిరంబులును, సంధ్యాదిన రాత్రులును, అస్తినాస్తియను వ్యవహారంబులు లేనందున సత్తాసత్తలుగు సత్త్వాసత్త్వంబులు విశోధంబువలన దన్మధ్యంబును నాదియేవియు సుదీర్ఘబుద్ధియొక్కయు సంసారము యొక్కయు పారంబునొందుమనో వారికి నా విదేహకైవల్యమనెడు పాదముల కాకాశమువలె స్ఫారమైన విశ్రాంతిస్థానంబయియుండుచున్నది. నిశ్శేషంబుగా శాంతించిన దుఃఖాగ్నులుగలిగినట్టియు, అజడమనంగా నైశ్చల్యాత్మకమైన చిత్రములేనిమైనసంజ్ఞ నైర్మల్యమను నెసము ప్రస్థమైనట్టియు, బ్రహ్మానందనిర్భరంబైనట్టియు రజస్తమోవిరహితంబైనట్టియు నా విదేహముక్తిరూపమైన పదంబునందు నాకాశకోశంబులవంటి దేహంబులను దాల్చి స్థూలసూక్ష్మకారణాత్మకదేహత్రయాభావంబువలన దేహంబులేనివారయి ప్రకాశించుచు, శాంతులగుమహాత్ములు విశ్రమించెదరని యథార్థముచెప్పిన శ్రీరామభద్రుఁడిట్లనియె.

ఓ మునివర్యా! అపరిమితాకారముగలిగినట్టి, ఘనతరంబైన సంసారమనెడి ద్రాక్షలతకు జననకారణంబైన బీజశక్తి? అవి బీజంబునకును బీజమేది? దానికిని బీజంబెది? దానికి బీజంబేది? ఇదియంతయు స్పష్టంబుగా నానతియవలయునని వేఁడఁగా శ్రీవసిష్ఠుఁడిట్లనియె.

సంసారబీజపరంపర.

ఓ శ్రీరామచంద్రా! అంతస్సారము లేనిదైన మహాప్రయత్నముగల పుణ్యపాపములనైన సంసారమనియెడి శరీరమే సంసారమనెడి లతకు బీజము. అనఁగా శరీరముండిన సంసారముండును. లేకుండిన లేకపోవుచున్నది. కావున సంసారమునకు శరీరమే బీజమని తాత్పర్యము. జననమరణాద్యవస్థలకు కోశంబువలె నాశ్రయమైనట్టియు, సుఖదుఃఖములనెడి రత్నంబులకు సంపుటంబైనట్టియు, ఆ శరీరంబునొందెడి చిత్తంబే యీ శరీరమునకు బీజంబని యెరుంగుము.

ఎందువల్లనఁ జిత్తము విజ్ఞానంబునొందినట్టియు, అవయవసమూహాకారముమైన యీ శరీరము చిత్తముచేతనే యేర్పడుచున్నది. ఏయట్లనఁ స్వప్నములయందు స్వయముగానిది భావించఁబడుచున్నది. అనఁగా చిత్తము శక్తి సంకల్పనను పొందఁగ స్వప్నంబు యందు స్వానుభవసిద్ధమేయని భావము. సత్త్వాదిగుణరూపములైన వృత్తులనెడి శాఖలను ధరించిన చిత్తంబనెడి వృక్షంబునకు రెండు బీజంబులుగలవు. అందొకటి ప్రాణస్పందంబనఁగా ప్రాణాదివాయువుల చలనమున్ను, రెండవది దృఢమైన వాసనయున్నగును. వానిలో ప్రాణస్పందము మనోబీజముగాఁ జెప్పెద నాకర్ణింపుము.

హృదయంబునకు నూటయొక నాడులుండునని శ్రుతిచేఁ జెప్పఁబడిన ప్రకారముగా మన స్సను వహించు నాడులేవిగలవో వానియందు ప్రాణవాయువు సంచరించుచుండెనప్పుడు వ్యక్తమగుచున్నదో అప్పుడు చిత్తము సంవేదనమయంబనఁగా వృత్తి జ్ఞానస్వరూపమయి వేగంబుఁగా నడచుచున్నది. సంవిత్తనఁగా నాన్వ్రృత్తిజ్ఞానము సర్వగతమయినఁ దగుచు ప్రాణస్పందముచే విక్షోభము నొందింపఁ బడుచున్నది. అనఁగా చలింపఁజేయఁ బడుచున్నదని భావము. అట్లాఁ గావున బహిర్గతమైన యాసంవిత్తుయొక్క సంరోధమనఁగా నరికట్టుటయు మిక్కిలి శ్రేయస్సని గుఱుతెఱుంగుమా?

సంవిత్తు అంతట క్షోభింపఁజేయఁబడుచునే సంవేద్యమనఁగా దృశ్యంబు నొందుచున్నది. యిట్టి సంవేధ్యాను సంధానంబుగల సంవేదనమనఁగా వృత్తి జ్ఞానమువల్ల చిత్తంబునకనంతమయిన దుఃఖంబులు సంభవించుచున్నవి. ఎప్పుడా సంవిత్తు తిరిగి దృశ్యాను సంధానము లేకుండుట కొఱకు సుత్తమగుచు స్వరూపమందే విశ్రాంతినొందుచున్నదో అప్పుడు పొందఁదగిన నిర్మలమయిన పదంబు నొందుచున్నది.

ఓ శ్రీరామచంద్రా! పూర్వోక్తమయిన యీహేతువులవలన ప్రాణస్పందముల చేతను వాసనలయొక్క ప్రేరణములచేతను వృత్తిజ్ఞానంబును దృశ్యము గర్భమందు గలదగుటవలన స్థూలత్వము నొందినదానిగాఁ జేయకుంటయేని సీవు జన్మాదిరహితుఁడవయి కాఁగలవు. అట్టిబాహ్యపదార్థ జ్ఞానములయొక్క ప్రవృత్తియే చిత్తంబని యెఱుంగుము.

అట్టిచిత్తంబుచేతనే యంత్రట ఛేదింపఁబడినట్టియు, ఘనమునొందింపఁబడినట్టియు, సకల జీవులయొక్కయు ప్రాణంబులుగల సంసారరూపమయినయీయాయ నర్తనాలము విస్తరింపఁ జేయఁబడినది. అనఁగా జీవుల ప్రాణములను కట్టింబులుగాఁ జేసెడి దృశ్యాను సంధానంబుగల చిత్తంబుచేతనే సంసారము విస్తరింపఁ జేయఁబడినదని భావము. కావున యోగులట్టి చిత్తశాంతికొఱకే ప్రాణాయామంబులచేతను, ధ్యానంబులచేతను, యోగశాస్త్రోక్త మహాముద్రాదుల ప్రయోగంబుచేతను, వాయునిరోధమును జేయుచున్నారు. ఈప్రాణనిరోధంబునే చిత్తంబున కుపశాంతిఫలంబు నిచ్చుదానిగాను, అత్యుత్తమమయిన దానిగాను, సామ్యావస్థ నొందుటకు కారణమైన దానిగాను, సుఖప్రదమయిన దానినిగాను, సంవిత్తునకు స్వస్థతఁగలుగఁజేయు దానినిగాను గుఱు తెఱుంగుచున్నారు. ఈవిధంబుగా ప్రాణస్పందమువల్ల గలిగెడి చిత్తోత్పత్తి చెప్పఁబడినది.

వాసనాజనిత చిత్తోత్పత్తి లక్షణము.

ఇంకజ్ఞానులచేఁ బ్రకటింపఁ బడినట్టియు అనుభవింపఁ బడినట్టియు, వాసనలచేఁ గల్పింపఁబడిన రెండవదైన చిత్తోత్పత్తి చెప్పెదను వినుము. విస్మృతంబైన పూర్వాపరంబులగు కారణకార్యంబులయొక్క విచారణగలుగకుండగా అనఁగా దీనికి కారణం బేమని దీనికార్యం బేమని విచారించకుండ పదార్థములయొక్క స్వీకారంబెదిగలదో యవివృఢభావనచే వాసనయనఁబడుచున్నది. లేక యెందువల్ల నాపదార్థ గ్రహణము దృఢభావనచేతనే యగుచున్నదో అందు

వల్ల నా పృథగ్భావనయే వాసనయనఁబడుచున్నది. లేక యెవ్వఁడు పుట్టిన వానికి యున్న నిద్రవలె యిచ్చి నవానికయున్న శీఘ్రముగాఁ బ్రవర్తించుటకు పూర్వసంస్కారము హేతువగుచున్నదో యది యు వాసనయనఁబడుచున్నది.

మఱియు నేవస్తువు దృఢాభ్యాసమువలన చిత్తముచే బాధింపఁబడుచున్నదో అట్లు భావించిన పురుషుఁ డితరవస్తువును చింతింపకుండ నున్నవాఁడగుచుండఁగా శీఘ్రముగ నట్లు భావింపఁబడిన వస్తువే యగుచున్నాఁడు. అట్టిపురుషుఁడు వాసనచే వివశుండయి యేవస్తువును భావించుచున్నాఁడో అవస్తువే సద్వస్తువని మోహపడుచున్నాఁడు. దుర్వాసనచే దూషితమయిన దృష్టి గలపురుషుఁడు ఆవాసనావేగము యొక్క వివశతవలన ప్రసిద్ధమయిన స్వస్వరూపమును విడిచిపెట్టుచున్నవాఁడయి అన్యఁగా గ్రహించనివాఁడగు ననిభావము. మద్యాదిమదంబుచేఁ బరవశుఁడయిన వాఁడువలె నీలవస్తువుల నన్యప్రకార మయినవిగానే తలంచుచున్నాఁడుగాని వాస్తవంబుగాఁ జూడఁడు.

చిత్తస్వరూపము.

అట్లు వాస్తవంబుగాఁ జూడకపోవడమందును తనుగాని దానిని తానుగా భావించుట యందును వస్తువుగానిదానిని వస్తువుగాఁ గల్పించుటయందును, ఏదికారణమో అట్టియన్యథా జ్ఞానమునకుఁ గారణమయినదియే చిత్తమని చెప్పఁబడుచున్నది. పదార్థజాలము యొక్క తదేక భావనవల్లనయిన దృఢాభ్యాసమేదిగలదో యదియే అతిచంచలమయిన చిత్తము. యిది జన్మ జరామరణాదులకుఁ గారణమగుచున్నది. పూర్వాంతరము దృఢాభ్యాసంబునకును, పదార్థైక భావనకును, అతిచాంచల్య కల్పనకును, ఏదికారణమో యిట్టియజ్ఞానమే జన్మాదులకుఁ గారణ మగుచున్నది.

చిత్తరాహిత్యము.

హేయోపాదేయ రూపములయిన యేవస్తువులుకలవో వానినింటికంతయిన భావించకుండ సకలంబును విడిచిపెట్టి తూష్ణీంభావంబుగా నుండునప్పుడు అమనస్కు కలుగదు. మనస్సు నిర్వాసనమగుటవలన నెల్లప్పుడు సంకల్పించకుండ నెప్పుడుండునో అప్పుడు నిర్మనస్కత్వము ఉత్కృష్టమయిన యుపశమము, ఉదయించుచున్నది. జగంబు నందయినను వస్తువులయందయినను సత్తయనఁగా వాస్తవమున్న భావమొక్కప్పుడయిన నెప్పుడు భావింపఁబడదో అప్పుడు నిర్వాసనమగుటచే శూన్యమయిన హృదయాకాశంబునందుఁ జిత్త మిట్లుగాఁ బుట్టుచున్నది.

ఓ శ్రీరామచంద్రా! అంతఃకరణమందుఁ దోఁచునంత వస్తువులనయినను వాస్తవంబుగాను, రస యుక్తమయినదన్న యాదరంబుగాను భావించుటయేదిగలదో యింతమాత్రమే చిత్తస్వరూపమని తెలియుదము. సంకల్పాదివిషయములయిన దృశ్యమును కించిత్తైనను స్వయముగా భావించకుండ ను

స్నందువలన నాకాశంబువలె నిర్మలము నగువానికి చిత్తమెట్లుగాను దయించుచున్నది ? ఎల్లప్పుడు దృశ్యంబును అనాదరంబుగాఁజూచుటయు దృశ్యమే లేదన్న దృశ్యాభావమునొక్క భావించుటయు, తోఁచుచున్న దృశ్యమంతయు బ్రహ్మమేయని భావించుటయు నేదిగలదో యీసర్వము చిత్తరాహిత్యమనఁబడుచున్నది. మఱియు నంతఃకరుణయందు సర్వంబును బరిత్యజించిపోయిన రాగద్వేషాదులు గలదగుటచే శీతలమయిన యభిప్రాయముచేఁ బ్రవర్తించుచున్న యేచిత్తముకలదో అదివృత్తులుగలదయినప్పటికి నసద్రూపమనఁగా రూపరహితమయినదిగానే చెప్పఁబడుచున్నది.

జీవన్ముక్తలక్షణము.

మఱియు తిరిగితిరిగి జన్మంబును కలుగఁజేయు ఘనమయిన వాసనయెవనికి లేకపోవుచున్నదో వాఁడే జీవన్ముక్తుఁడును సత్వగుణముండున్న వాఁడును కులాలచక్రభ్రమణము వలెఁ బ్రారబ్ధశేషపర్యంతముండువాఁడును నగుచున్నాఁడు. అనఁగా కుమ్మరి చక్రముత్రిప్పి వదిలి వేసినప్పటికి మున్ను త్రిప్పిన వేగంబున్నవఱకు తిరిగియావేగము శాంతించఁగా తిరుగకుండ నున్నట్లు జీవన్ముక్తునిశరీరమును త్రిప్పుటకు కారణమయిన యవిద్యని వర్తించినప్పటికి మునుపటిసంస్కారశేషముచేతనే ఆగామిసంచితంబులులేనప్పటికి ప్రారబ్ధక్షయపర్యంతముండు ననిభావము. మరల జన్మంబు నొందించునందున వేఁచినగింజలతో సమానమయిన యెవనియొక్క వాసనలు విషయంబుల యందాదరాతిశయము లేకుండనుండునో వారలే జీవన్ముక్తులు.

రజస్తమోరహితమయిన సత్వరూపంబునొందిన చిత్తంబుగలజీవన్ముక్తులెవరుగలరో వారలే జ్ఞానసారంబు నొందినవారును చిత్తరాహిత్యమునొందినవారును దేహాంతమందాకాశంబువంటి రూపంబుగలవారయి కాఁగలరనియును చెప్పఁబడుచున్నారు. ఇట్లువాసనయు, ప్రాణస్పందము చిత్తంబునకు బీజంబులని చెప్పఁబడినవి. కావున నీరెండు బీజంబులయిన వాసనాప్రాణస్పందములును అంకురమయిన చిత్తమును, బీజాంకురంబులవలె నొకటినశించఁగా రెండవదియు వేగనశించుచున్నవి. మఱియు నెందువలన వాసనావశంబుచేఁ బ్రాణస్పందమును, ప్రాణస్పందంబుచే వాసనలునుగలుగుచున్నవో యీప్రాణస్పందవాసనలును చిత్తమునకుబీజంబులగుచున్నవో అందువలనఁ జిత్తమునకుబీజములయిన ప్రాణస్పందవాసనలకు బీజాంకురక్రమంబు చెప్పఁబడినది.

వాసనాప్రాణస్పందములబీజము.

ఈవాసనాప్రాణస్పందములకు రెంటికిన్ని సంవేద్యంబనఁగా దృశ్యముబీజమని చెప్పఁబడుచున్నది. ఎందువలన నావాసనా ప్రాణస్పందము లాదృశ్యంబువలనఁ బ్రవర్తించుచున్నవో యందువలన నాదృశ్యంబువానికి బీజంబని చెప్పంబడినదని యెఱుంగుము. మూలము ఛేదించుటచేవృక్షంబువలె దృశ్యపరిత్యాగముచే ప్రాణస్పందవాసనలును తత్క్షణమే సమూలముగా నశించుచున్నవి. వృత్తిజ్ఞానమునకు అదృశ్యముకు బీజముగా గుర్తెఱుంగుము. తయిలము వినాగా తిలలుండనట్టుగా సంవిత్తులేనఁగా వృత్తిజ్ఞానము వినాగా సంవేద్యమనఁగా దృశ్యముండదు.

వచన కావ్యము.

జతియు [illegible] తగ్గాహ్యంబు యందు సంవిత్తు సంబంధముగా సంవేద్యము లేదు. సంవిత్తే స్ఫురించుచున్నది. అది విత్తు స్వయముగా దృశ్యంబును కల్పించి చూచుచున్నది. అనఁగా సంవేద్యము సంవిత్తునందే కల్పింపఁబడినందున సంవేద్యమును సంవిత్తే భేదింపదని తాత్పర్యము. స్వప్నమందు తన భావనచే [illegible] దేశాంతర గమనము ఎట్లు [illegible] చూచుచున్నదో యట్లనే సంవిత్తుయొక్క వశమువలన సంవేద్యము స్ఫురింపఁబడుచున్నది. పూర్వము చూడఁబడినను చూడఁబడని [illegible] వస్తువు ప్రతిభాసముయొక్క సాన్నిధ్యంబువలనఁ బ్రకాశించుచున్నది [illegible] నిరసింపఁదగినది. అట్లుగాక యీ దృశ్యవస్తువుయొక్క ఆమార్జనమునకుఁగా [illegible] సాధనము.

ఆ [illegible] మోక్షము. సంవేదనమునఁగా స్పృశ్యానుసంధానము. ఇది జగదు [illegible] సంసారాత్మకమయిన యనర్థమగు దుఃఖంబులకే యుపవరించుచున్నది. [illegible] జ్ఞానసంబంధరహితమైన యసంవిత్తియనఁగా దృశ్యానుసంధాన [illegible] పునర్జన్మరహితమయిన మోక్షరూపసుఖంబు కారణమగుచున్నది. నీవు [illegible] రహితుఁడవై [illegible] యానందరూపమైన చిత్తపరిణామముగలవాఁడవై [illegible] బడిన దృశ్యాను సంధానము గలవాఁడవు కమ్ము? అట్టి దృశ్యాను సంధానరహితమయినట్టియు, ప్రకాశస్వరూపమయిన [illegible] యీ పరమాత్మ నీవు. సందేహము లేదు. [illegible] సత్యము అని వసిష్ఠమహాముని పలుకఁగా శ్రీరామచంద్రుండిట్లనియె.

ఓ మహర్షీ! [illegible] రహితమైన యీ సంవిత్తి యెట్టిదనఁగా నజ్ఞానము లేని దృశ్యవిస్మరణ [illegible] భావము. ఆ సంవిత్తియందున్న [illegible] మెట్లు గానివారింపఁబడుచున్నది? అనఁగా జడత్వము తోఁగూడిన దృశ్యవిస్మరణ యనఁగా దృశ్యమును స్మరింపకుండనుండుట అచేతనములయిన తరు పాషాణాదులయందుఁ జూడఁబడుచున్నందున నట్టి దృశ్యస్మరణాభావమందున్న జడత్వమనఁగా నజ్ఞానమెట్లు పోఁగొట్టఁబడుచున్నదని భావము. అని శ్రీరామభద్రుండడుగఁగా శ్రీవసిష్ఠుఁడిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యెవ్వఁడు [illegible] దృశ్యంబులందు [illegible] యాదరణగలవాఁడయి యుండనో దృశ్యమందును స్థిరమయిన ఆదరణ లేక యున్నాఁడో అందుచేతనే [illegible] దృశ్యము చిత్తమునందు స్ఫురింపకుండుచున్నదో యట్టివాఁడు దృశ్యానుసంధానము లేనందున నసంవిత్తుఁడని చేతనస్వరూపుఁడయినందున [illegible] నియు చెప్పఁబడుచున్నాఁడు. చైతన్యసంబంధమయిన [illegible] వస్తువులయొక్క [illegible] సంబంధమయిన యనుసంధానమే సంవిత్తనఁబడుచున్నది. అట్టి సంవిత్తనని లేనివాఁడు నూఱు కార్యంబులఁ జేయుచున్నప్పటికి నసంవిత్తియనియు [illegible] నియు చెప్పఁబడుచున్నాఁడు. అనఁగా [illegible] భేదజ్ఞానము స్ఫూర్తి జ్ఞానముగావున నది లేనివాఁడు [illegible] వృత్తిజ్ఞానరహితుఁడును చయితన్యస్వరూపుఁడును నగునని భావము. [illegible] వాసనలు లేనందున [illegible] జ్ఞానంబుగలవాఁడు [illegible] చున్నాఁడు.

పురుషుఁ డెవ్వఁడు వాసనారహితుండై శుద్ధమై సర్వోత్తమమయిన దృశ్యమునందు లయించియున్న చిత్తమునం దెప్పుడు భావించఁడో బాహ్యాకారములవలన నిర్వికల్పజ్ఞానస్వరూపము గలుగునట్లుగా నెప్పుడు స్థిరంబుగా స్వరూపముచే నున్నాఁడో యవ్విధజడత్వముచే విడువంబడిన యసంవిత్తునందు వృత్తిజ్ఞానరహితమైన స్వరూపముచేఁ బ్రకాశించుచున్నాఁడు. వృత్తిజ్ఞానము లేని మనోమయ పుణ్యపాపరూపమైన వాసనలచే మలినంబు గాఁబడఁడో యట్టి నిర్వృత్తిజ్ఞానాఖ్యంబు నొందుచున్నాఁడు.

ఎవ్వఁడు సమస్తవాసనలను విడిచి నిర్వికల్పసమాధి నొందఁ దగుచున్నాఁడో యతని యందు ఆకాశమందు నీలత్వమువలె విస్తారమయిన యానందత్వము ప్రవర్తించుచున్నది. అట్టి నిర్వికల్పసమాధియందు క్షీణమయినట్టియు సదృశ్యమైనట్టి సంవేద్యమనఁగా దృశ్యము దాని యనుసంధానము లేని జ్ఞానము లయోగ్యమై ధ్యానించఁదగినవస్తువుతోఁ గూడ సత్త్వము గలిగినదై నానాత్వరహితమయిన స్వరూపమునందున్న జ్ఞేయానందత్వము గలదో యానందత్వము లీనమగుచున్నది. సదుదయము సాక్షియై చూచుచు స్పృశించుచు నాఘ్రాణించుచు నిట్లు సకలవ్యాపారంబులఁ జేయుచున్నప్పటికి వానిసంపర్కంబు లేనందున జడత్వంబు లేనివాఁడయి గళితమయిన వేద్యానందముగలవాఁడయి విమలంబైన సంవేదనంబుగలవాఁడయి సుఖస్వరూపుఁడై యుండఁదగలఁడు. బాహ్యరహితంబయిన జ్ఞానస్వరూపంబగు దృష్టి నవలంబించి కష్టమయిన చేష్టలతోఁ గూడినప్పటికిని గుణసాగరుండయిన నరుండు సంసారసాగర పారంబు నొందుచున్నాఁడు.

ఓ శ్రీరామచంద్రా! విచారణంబువలన నీసంవిత్తు యనఁగా వృత్తిజ్ఞానము లేకో ద్రష్టవ్యంబగు ప్రదీపాదులవలనఁ బ్రకాశమువలె నేసన్మాత్రంబువలననే యనుభవించుచున్నదో యాకారణంబువలన నిట్టియసంవిత్తు సంవేద్యమనఁగా దృశ్యంబునకు బీజమయినదో యాసంవిత్తునకు సన్మాత్రంబును విశేషరహితంబునగు చిత్స్వరూపంబే బీజంబని చెప్పఁబడుచున్నది. కావున సంవేద్యమునకు బీజమయిన సంవిత్తునకు చిన్మాత్రము బీజంబని యెఱుంగవలయును.

అట్టి చిన్మాత్రమయిన స్వరూపసత్తకు రెండురూపంబులుగలవు. అందు నొకరూపంబు నానాకారంబులుగా నుండును. రెండవరూపంబు విశేషరహితంబయి యేకంబయి యుండును. దీని విభాగంబును జెప్పెదను. ఏసత్తాస్వరూపంబు ఘటత్వపటత్వ తత్తత్వాది విభాగంబులఁ జెప్పఁబడుచున్నదో యాసత్తారూపము నానాకారంబులుగలదనఁబడుచున్నది.

నామరూపాద్యాది భేదంబులఁ బరిత్యజించి సన్మాత్రంబును చిదేకరూపంబును నేరూపంబుగలదో యేకమయిన యాసత్తారూపంబు ముఖ్యసత్తని చెప్పుదురు. భూతభవిష్యద్వర్తమానభేదంబులచే భిన్నమైన సత్తను కాలసత్తయని యనఁగా దానిభేదంబులచేఁ జేయఁబడిన స్థూలసూక్ష్మదీర్ఘహ్రస్వాది రూపమయిన సత్త యాకాశసత్త యనియు రూపభేదంబుచేఁ జేయఁబడిన ఘటపటాదిరూపమైన సత్తను వస్తుసత్తయనియుఁ జెప్పుదురు.

ఇట్టి కాలసత్త కలాసత్త వస్తుసత్తాది భేదంబును బరిత్యజించి యొక్క సన్మాత్రమునందే తత్పరుఁడవుగమ్ము? ఎందువల్లననిన, కాలసత్తయు స్వరూపసత్తయు కలాసత్తయు పరిత్యజింపఁబడిన యల్పాంశము గల్గునప్పుడు ఉత్తమమైన స్వభావంబుఁ గలదై యుండినను ఇట్టి కాలాదిసత్తకల్పితము వలన వాస్తవంబుగాను. ఏకాంసత్తామాత్రమునకు నానావిధభేదమునకు

రుచుచున్న విభాగకలన వస్తుస్వరూపమందున్న భేదమును బోధించునదియగుచున్నదో యట్టి కాలసత్తాదిమయిన సత్తాస్వరూపమెట్లు పవిత్రమగుచున్నది? అనఁగా సోపాధికమగుటవలనఁ బవిత్రతఁ బొందని భావము.

ఈ యథార్థము నెఱుఁగు పాత్రాంతర మెట్లనిన, కాలసత్తాదులయందు నానావిధమయిన భేదంబులకు హేతువగు నుపాధిని జూచియు, విభాగకలన వలనఁ గల్గిన సత్తయు, వస్తుస్వరూపమందు భేదమును బోధించునట్టి యా కాలసత్తాదికమయిన సత్తాస్వరూపంబెట్టుల పవిత్రమైనదని గ్రహింపఁదగును. అట్లగాకున్న వ్యాపకంబగు సత్తాసామాన్యంబనెడి యొక్క వస్తువునే భావించుచుఁ బరిపూర్ణంబగు పరమానందంబుఁ గలిగి యంతటను బూరింపఁబడిన దిగంతంబులుగలవాఁడవై యుండుమా! సత్తాసామాన్యమాత్రము యొక్క కోటి యనఁగా నిర్వికారమైన నిరతిశయ స్వరూపము జగంబునకుఁ బీజత్వంబు నొందదు. అందువలనఁ నిర్జగంబు పూర్వోక్తక్రమంబునఁ బ్రవర్తించుచున్నది.

బీజపరంపర.

సత్తాసామాన్యంబువలనఁ జిత్తమ్ము, దానివలన సంవేద్యంబును, అందువలన బాహ్యస్పందవాసనలును వానివలనఁ జిత్తంబును, అందువలన జీవుండును దేహంబువలన సంసారంబును క్రమంబుగా జగచ్చక్రము ప్రవర్తించుచున్నది. ఆ సత్తాసామాన్యకోటియం దమ్ము ప్రకాశించుచున్నట్టియు, ప్రసిద్ధమైనట్టియు, కలనారహితంబైనట్టియు, అద్వంద్వమైనట్టియు, అద్యంతరహితంబైనట్టియు, ఏ వస్తువు కలదో దానికి బీజంబు మఱిలేదు. అవస్తువు వంటిది సంవిత్తనఁగా వృత్తిక్షీణమై లీనమైనట్టిన నిర్వికారంబుగా నుండుచున్నది. అట్టి సర్వబీజంబైన పదంబును లభ్యమొందిన పురుషుండు తిరుగ దుఃఖంబునొందఁడు. ఈ సర్వహేతువులకు నదియే హేతువు గాని దానికి హేతువు లేదు.

సర్వసారంబులకు నదియే సారంబుగాని దానికన్న సారంబు మఱిలేదు. అట్టి చిత్తనే దర్పణంబున విస్తారంబైన యీ సకల వస్తుసృష్టులు సరోవరంబు తీరమునందున్న వృక్షంబులవలెఁ బ్రతిఫలించుచున్నవి. అట్టి సత్తాసామాన్యకోటియందున్న పదంబు అమలంబు నజరంబు నాత్మతత్త్వంబును దాని బట్టఁగిన చిత్తము ప్రశాంతి నొందుచున్నది. కావున చిత్తంబును విడఁబడుగు తత్త్వరూపంబు నెఱుంగుము. అటులైతే భయముచే విడువఁబడిన స్వరూపము గలవాఁడవయ్యెదవు. అని యిటుల నానతిచ్చిన విని శ్రీరామభద్రుం డిట్లనియె. ఇప్పుడు మీచేఁ జెప్పఁబడిన బీజంబులయందు దేనిని మనస్సుచే భావింపఁగా తత్పదంబు పొందఁబడుచున్నదో యానతీయవలెనని వేఁడఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! ఇదివరకు చెప్పిన దుఃఖబీజంబులలో నొకదానినొకటి చేర్పఁగా నుత్తరోత్తరంబుగా నేదేది చెప్పఁబడినదో యాక్రమంబుగా నాయా బీజంబులయొక్క ధ్యానంబుచే శీఘ్రంబుగా తత్పదంబు పొందఁబడుచున్నది. సత్తాసామాన్యపు కోటియందున్న శీఘ్రము పదంబగు పరమపదంబునందు స్వప్రయత్నబలంబుచే బలాత్కారంబుగా వాసనలను బరిత్యజించి

యొక్క క్షణమైన సమాధినొందితివేని క్షణమే అక్షయమైన తత్పదంబు నొందఁగలవు. సత్తాసామాన్యాకృతియందు కొంచెమధికమైన యత్నవిశేషంబుచే కింది త్రైనను సమాధియనఁగా నావస్థచేసేనైతేని దృఢతాదాత్మ్యంబుగా భావించితివట్లాయెనా తత్పదంబు నొందఁగలవు. ఓరాఘవ! సంవిత్తత్త్వంబనఁగా వృత్తిజ్ఞానములోని వృత్తి యందైన తత్త్వస్వరూపమైన జ్ఞానమందుఁజేయఁబడిన ఏకతత్త్వాభ్యాసము గలవాఁడవైతివట్లాయెనా యిక్కడివిధి అధిక ప్రయత్నంబుచే తత్పదంబు నొందెదవు. కేవలసంవేద్యంబునందు ధ్యానము సాధించదు. అనఁగా నీసంవేద్యము నాసంవిత్తుయందే ఎల్లప్పుడుండుటవలన సంవిత్తనఁగా కేవలసంవేద్యము సంభావించదని భావము.

వాసనలయొక్క పరిత్యాగము విషయమైన యత్నించితివట్లాయెనా అంతేవల్ల సకలమైన అధివ్యాధులును క్షణమాత్రములో శిథిలములు కాఁగలవు. కావున మేరుగిరిని పెకలించుటకన్నను వాసనాత్యాగము దుస్సాధ్యమైనది కావునఁ బూర్వప్రయత్నముకంటెను బహుళమనుచుని చెప్పఁబడుచున్నది. ఎంతవరకు వాసనలు క్షీణించవో యంతవరకును చిత్తము నశించదు. ఎంతవరకు చిత్తము క్షీణత్వము నొందదో యంతవరకున్న వాసనాక్షయము కాదు మఱియు తత్త్వసాక్షాత్కారమయ్యేవరకున్ను చిత్తోపశమనమెట్లగుచున్నది! చిత్తోపశమము గలుగువరకును తత్త్వజ్ఞానముకలుగదు. వాసనాక్షయము మొదలయ్యేవరకును తత్త్వప్రాప్తి అయ్యేవరకును వాసనాక్షయ మెట్లగుచున్నది.

కావున తత్త్వజ్ఞానమును మనోనాశమును వాసనాక్షయమును ఒకదానికొకటి అన్యోన్యమున్న కారణంబులగుటవలన దుస్సాధ్యంబు లగుచున్నవి. కావున నోరాఘవ! వివేకయుక్తమైన పౌరుషయత్నంబుచే భోగేచ్ఛను దూరంబుగా విడిచిపెట్టి ఈ వాసనాక్షయ మనోనాశ తత్త్వజ్ఞానంబులు మూడును ప్రత్యేకంబుగా సాధ్యంబులు కావు కావున మీరొక్కటొక్కటిగానే యాశ్రయించుమా? అట్లుగాక వీనిలో నొక్కొక్కటియే సేవింపఁబడినట్లాయెనా నిరంతరము చిరకాలము సేవించినప్పటికిని ఫలితంబులైనసేవక సిద్ధి మంత్రములు వలె సిద్ధించవు. అనఁగా నీమంత్రంబులు పరస్పరమున్న నాశముగల వగుటచే త్రిముఖముగా నెంతప్రయత్నముచేసిన నెట్లు సిద్ధించవో యాట్లుగానే యివియు ప్రత్యేకముగా సిద్ధించవని తాత్పర్యము. అట్లుగావున నీమూఁడును సమంబుగా నేనివలెనే యభ్యసింపఁబడవో యంతవరకును నూఱు సంవత్సరంబులకైనను పరమపదప్రా . సంభవించదు.

ఈ వాసనాక్షయ విజ్ఞాన మనోనాశంబులు మూఁడును సమంబుగా చిరకాలమభ్యసింపబడినట్లాయెనా ఫలము నొసంగుచున్నవి. సమంబుగా నభ్యసింపఁబడిన యీ మూఁడింటిచేతను అతిదృఢంబులైన నప్పటికి హృదయగ్రంథులు బిసఖండంబులు ఛేదింపబడునట్లు బిసతంతువులు ఛేదింపఁబడినట్లు నిశ్శేషంబుగా ఛేదింపఁబడుచున్నది. ఈ సంసారస్థితి బహుజన్మంబులనుండి యభ్యసింపఁబడుచున్నది. కావున వాసనలును ప్రాణస్పందమునుఁగూడి చిత్తంబునకు బీజంబగుటవలన వాసనాత్యాగంబుతోఁ గూడనే ప్రాణస్పంద నిరోధంబగునని యోగులు చెప్పుచున్నారు. కావున నిట్లు ప్రాణనిరోధంబుతోఁ గూడ వాని త్యాగంబును నభ్యసించవలయును.

ఈసంసారస్థితి బహుజన్మంబులనుండి యభ్యసింపఁబడుచున్నది. కావున చిరాభ్యాస యోగంబువినాగా నిదియొకప్పుడు క్షీణించదు. కావున వాసనలును ప్రాణస్పందమును గూడి చిత్తంబునకు బీజంబగుటవలన వాసనాత్యాగంబులోఁగూడనే ప్రాణస్పందనిరోధంబు నని యోగులు చెప్పుచున్నారు. కావుననిటుల ప్రాణనిరోధంబుతోఁ గూడవాసనాత్యాగంబును నభ్యసింప వలయును. అట్లుగ నీరెంటిని నొక్కమారుగా నభ్యసింపఁబడుటయుచితమగు. వాసనాత్యాగంబువలన చిత్తము అచిత్తత్వంబునొందుచున్నది. ఈప్రకారంబుగానే ప్రాణస్పందనిరోధంబువలను 'చిత్తము అచిత్తత్వమునను'గా చిత్తరాహిత్యంబు పొందుచున్నది. ఈరెంటిలో నేదియిష్టమో యాప్రకారముగా చిత్తరాహిత్యంబునొందుము.

ప్రాణనిరోధోపాయము.

చిత్తనాశహేతువులయిన వాసనాత్యాగ ప్రాణస్పందనిరోధంబులలోఁ ప్రాణస్పందనిరోధంబునకుపాయంబుఁ జెప్పెదవినుము. ప్రాణాయామము యొక్క దృఢాభ్యాసమును గురూపదిష్టమైనపూర్వోక్త క్రమగు యోగమును పద్మాసనాద్యుపాయంబులచేఁ బ్రాణస్పందమునిరోధింపఁబడుచున్నది.

వాసనాక్షయము.

వాసనాక్షయోపాయమును జెప్పెదవినుము. నిస్సంగమైన వ్యవహారంబువలనను, సంసారహేతువులైన మలినవాసనలుపొడుచుటవలనను స్వశరీరనాశంబవశ్యముగాక యూనదని ప్రతీక్షింము వలంచుటవల్లను, వాసనప్రవర్తి వను. ఇంక చిత్తనాశోపాయంబును జెప్పెద నాకర్ణింపుము.

చిత్తనాశోపాయము.

వాయుచలనము లేనప్పుడు ధూళిరేగనట్లు వాసనాప్రభవము లేనప్పుడుఁ జిత్తము ప్రవర్తించదు. మరియు ప్రాణస్పందమే చిత్తస్పందము గావున బుద్ధిమంతునిచేఁ ప్రాణస్పందక్షయంబు విషయమైయుక్తిచే ప్రయత్నము చేయదగినది. అట్లుగాక తానేకాంతస్థలమునంగూర్చుండి మనస్సునొక్కచోటనిల్పి మాటిమాటికినభ్యసించినప్పటికి యోగ్యమైనయుక్తి వినాగా అంకుశము లేనివాడు మదగజంబును వలె మనస్సును జయింపఁజాలఁడు. కావున నధ్యాత్మ విద్యాలాభమును సజ్జనసంగమును, వాసనాత్యాగమును ప్రాణస్పందనిరోధమును నీయుక్తులనఁగా నీయుపాయంబులు చిత్తక్షయంబునకు యుక్తమైన పాయములైయుంటున్నవి. వర్షధారలచే ధూళిరాగము వలె నీయుపాయంబులచే శీఘ్రంబుగా చిత్తముక్షీణించుచున్నది.

హఠయోగనిరసనము.

ఓ శ్రీరామచంద్రా! ఇట్టియుపాయంబులుండఁగా కేవలహఠయోగముచేఁ జిత్తమును జయింపఁదలఁచెదరో వారలు దీపమును విడిచి కాటుకచేఁ జీఁకటిని పోగొట్టఁదలఁచినవారలతో సమానులగుచున్నారు. మఱియు నేమూఢులు హఠయోగంబుచేఁ జిత్తజయంబును జేయఁ బ్రయత్నింతురో వారలు విసతంతువులచే మదగజంబును బంధింపదలంచుచున్న వారివంటివారు. కావునన్నిట్టి హఠయోగసంబంధమైన కేవలయమనియమాదులచే ఛేదింపఁబడినదై శిథిలంబగుచు జగమునందెప్పుడును పురుషుని యందున్న చేరిక విశ్రాంతి నొందదు. యజ్ఞదానతపస్తీర్థయాత్రాదేవతార్చనాదులచేతనైన శ్రమలనొందఁగా నింతకంటె నధికంబగు వెడి భ్రాంతులచే మితమైన మనోవ్యథలతోఁ గూడినవారగుచు మృగంబులవలెఁ గాలంబును గడిపించుచున్నారు.

కావునను శ్రీరామచంద్రా! నీవిట్టి తుచ్ఛదృష్టిని విడిచివేసి శుద్ధమైన సంవిత్తత్త్వమునాశ్రయించి పోయినరాగములుగలవాఁడవై స్థిరంబుగ నుండుమా? ఈ సంకల్ప్యమునగా దృశ్యంబు. అట్టి సర్వహితంబును సత్యస్వరూపంబు నాద్యంతరహితంబు నాద్యంబును సకలసమానగాన విద్యారహితంబునగు సంవిత్పదంబునొంది నిస్సంకల్పుండవై క్రియలు చేసినను కర్తృత్వంబు నొందక శమవలనుదయించిన శ్రీగలవాఁడవై యీసంవిత్పదమునందే యుండుమా? స్వల్పమైన విచారముచేతనైనను తనచిత్తనిగ్రహంబు ననిచేఁ జేయఁబడునో వానిచేత నే జన్మఫలంబు పొందఁబడుచున్నది. ఎవరిహృదయంబున స్వల్పమయిన విచారలేశము స్ఫురించుచున్నదో యదియే సదాభ్యాసయోగంబుచే శతశాఖత్వంబు నొందుచున్నది. మిక్కిలి రూఢమైన మూలము గల్గినట్టియు నంతువల్లనేను స్థిరమైన స్థితిగల్గినట్టియు, అందుచేఁ జనించని విచారరూపమయిన పుష్పవృక్షంబును చింతలనెడి వాయువులు కంపింపఁజేయఁజాలవు. గమనాగమనంబులను జాగ్రత్స్వప్నంబులను వ్యాపారంబులు జేయుచున్నను, ఎవనిమనంబు విచారపరంబు కాదో వాఁడు మృతుండనఁబడుచున్నాఁడు.

కావున నీజగంబేమి? నేనెవ్వండను? అని నిరంతరము నీవు స్వయముగానైనను, సజ్జనులతోఁగూడియైనను అధ్యాత్మదృష్టిచే మెల్లమెల్లగా విచారించుము. అధ్యాత్మవిద్యయొక్క విచారమే జ్ఞానమని బుధులందురు. క్షీరమందు మాధుర్యంబున్నట్లు జ్ఞేయవస్తువాయధ్యాత్మ విద్యావిచారమందేయున్నది. ఉత్తమమైన జ్ఞానంబుచే సమ్యక్జ్ఞానమైన పురుషుని జ్ఞానదృష్టి జ్ఞేయవస్తువుతో సమమగుచున్నది! కావున నట్టిదృష్టిగల పురుషుఁడు భయపడఁడు. వివశత్వంబును, దైన్యంబును బొందఁడు. ఉచ్చిష్టము మొదలగువస్తువులను వైద్యశాస్త్రనిషిద్ధంబులైన అపథ్యవస్తువులను, విషదూషితవస్తువులను, పూర్వదినమందైన చలిమొదలైన అన్నంబులను, స్వరూపంబును విడిచి రూపాంతరంబును బొందిననష్టమైన వస్తువులనుకూడ భుజించినప్పటికి సమదృష్టిగలవాఁడగుటచే నిర్దోషంబులాయనట్టియు, గుణయుక్తంబులైనట్టియు మృష్టాన్నంబులను భుజించినట్లుగా నే జీర్ణింపఁ జేయుచున్నాఁడు.

విషయుక్తవస్తువులను విషనివర్తకములైన వస్తువులను నిర్వికల్పమంబైన క్షీరంబును జలంబును వేనియందు సత్యముగాని బుద్ధిగలవాఁడగుటచే సన్నముతో సమానంగా భుజించుటకు సమర్థుఁడగుచున్నాఁడు. జీవితము నపహరించువానిని, ప్రాణదాతను ప్రసన్నతచే మధురమయిన సమదృష్టిచే జూచుచున్నాఁడు. ఎట్టిదయిన నిద్రాభోగసంబంధమయిన యేవస్తువునందయినను మాన్యాస్యకేషు

వాఁడగుటచే నాసక్తుఁడుగాకుండ నిట్లు తత్త్వజ్ఞుండు ప్రవర్తించుచున్నాఁడు. కావున తత్త్వజ్ఞుం డును విశ్రాంతి నొందిన వాఁడును పొందఁబడిన యాత్మవస్తువుగలవాఁడును స్థిరుఁడును, కాకుండ ప్రవర్తించువాని నింద్రియంబులు పల్లవంబులను మృగంబులువలె మ్రింగివేయుచున్నవి.

సంగస్వరూపము.

ఇంక నవశ్యము వినఁదగిన సంగస్వరూపమును జెప్పెద నాకర్ణింపుము. సంగము సకలానర్థములకును సంసారంబునకును ఆశలకును ఆపదలకును కారణంబగుచున్నది. కావున నట్టిసాంగత్యంబునే మోక్షంబుగాఁ జెప్పుచున్నారు. అట్టిసంగత్యాగంబు వల్లనే జన్మరాహిత్యంబు నగుచున్నది. కావున నీవు సకలభావంబులయొక్క సంగంబును విడిచి జీవన్ముక్తుండవుగమ్ము! అనివసిష్ఠమునివలుకఁగా శ్రీరామభద్రుం డిట్లనియె. సకలసంశయంబుల నెడి మంచునకు శరత్కాలవాయువు స్వరూపుఁడవైన యోమునీశ్వరా! సంగమనఁగా నేమియో సంగ్రహంబుగా నానతీయుమనివేఁడగా శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! పదార్థంబులయొక్క భావాభావంబులయందు హర్షవిషాదంబుల నొందించునట్టియే మలినవాసనగలదో అదియే సంగంబనఁబడుచున్నది. జీవన్ముక్తులను తిరిగి జన్మంబు నొందించినట్టియు ముందుఁ జెప్పఁబడినట్టి హర్షవిషాదాదులతో శూన్యమైనవాసన శుద్ధవాసన యనఁబడుచున్నది. జీవన్ముక్తులుగానట్టి దీనులయినట్టి మూఢచిత్తులగు వారలకు తిరిగి జన్మంబును గలుగఁజేసెడి వాసనయే సంగమనఁబడుచున్నది. కావున హర్షామర్షవిషాదంబులవల్ల విడువఁబడిన వాఁడవై అభిమాన పరిత్యాగంబువలన నిరంతరప్రకారంబుగా సంచరించకుండ నుంటివట్టాయేనా ముక్తుండవగుచున్నావు. హర్షామర్షవిషాదంబులకు వశ్యుఁడవైతివట్టాయేనా ఆయావల్ల హర్షవిషాదంబులచే సంసారబంధము నొసంగెడి వాసనగలుగుచున్నది. రాగద్వేషభయాదులు లేనివాఁడవును సుఖదుఃఖంబులచే హర్షదైన్యంబుల నొందనివాడవు నైతివట్టాయేనా అసంగుఁడవగుచున్నావు. ఆశాపరవశంబు నొందనివాఁడవునై యుంటివేని అసంగుఁడవై యగుచున్నావు. ఉద్భవించిన కామక్రోధ మోదవిషాదాదులకు వివశుఁడవుగాకుండ నేవ్విధుండవో అప్పుడసంగుఁడవగుచున్నావు. మఱియు సంపదాదులయందు సమంబుగా నీచిత్త చూడఁబడినట్టాయేనా యథాప్రాప్తమైనదానినె అనుసరించి సంచరించితివట్టాయేనా అసంగుఁడవగుచున్నావు. కావున నో రఘునందన! నీవు సంతతంబును సమస్తవస్తుజాలంబుల యందును సమచిత్తుండవై అంతస్సునందు దైన్యంబునొందని సత్త్వంబుగలవాఁడవై ప్రకృతమయిన స్వల్పకార్యము మాత్రమాచరింపుచు నసంగుఁడవై సుఖంబుగా నుండుము.

గద్యము. ఇది శ్రీమదార్యాన్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రి పుత్ర శిరశ్చ
దృఢశ్రీసుందరరామశాస్త్రి శ్రీభాగతి సూర్యనారాయణసోమయాజి నామ
ధేయప్రణీతంబగు సంసారతరణిని తరణమను వాల్మీకీయ వాసిష్ఠరామా
యణవచనకావ్యమునందు పదునేను ప్రకరణంబునం దాశౌనగత్య
భావాదినిరూపణంబనెడి నిరుపదియేడవ సర్గము
సంపూర్ణము.

—◦O◦—

శ్రీరస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

నిర్వాణప్రకరణము - భుశుండోపాఖ్యానము.

ఓ శ్రీరామచంద్రా! ఈనిర్వాణప్రకరణంబున భుశుండోపాఖ్యానంబును, దేవపూజోపాఖ్యానంబును, బిల్వఫలోపాఖ్యానంబును, మహాశిలోపాఖ్యానంబును, అర్జునోపాఖ్యానంబును, శతరుద్రోపాఖ్యానంబును, భేతాళోపాఖ్యానంబును, భగీరథోపాఖ్యానంబును, కిరాటచింతామణిగజోపాఖ్యాన త్రయగర్భితశిఖిధ్వజోపాఖ్యానంబును, కచోపాఖ్యానంబును, మిథ్యాపురుషోపాఖ్యానంబును, భృంగీశోపాఖ్యానంబును, ఇక్ష్వాకూపాఖ్యానంబును, మునివ్యాధోపాఖ్యానంబును, సప్తభూమికోపాఖ్యానంబును నను పంచదశోపాఖ్యానములు చెప్పఁబడు. అందు ప్రాణావృత్త్యనుసంధానమువలనఁ జిత్తవిశ్రాంతియు, నందువలన నిర్వాణంబును నగునని భుశుండోపాఖ్యానంబుచే నిరూపింపఁబడుచున్నది. ఇందుకు ముందుగా హితము పదేశించెద నాకర్ణింపుమని శ్రీవసిష్ఠుండిట్లనియె. దేశకాలవస్తు పరిచ్ఛేదరహితమైనట్టియు, నాద్యంతరహితమైనట్టియు, నక్షరంబును శాంతంబు నద్వితీయంబును నగు చిన్మాత్రమైన బ్రహ్మంబే నేనైతినని యితరమైన దేహాదికము నేను గానని అంతస్సునందు నిశ్చయించి యది నేనన్న యభిమానము లేనందున విడువఁబడినట్టియుఁ బ్రారబ్ధవశముచే విడువఁబడనట్టియు శరీరముఁ గలవాఁడవై యాత్మారాముండవై సుఖంబుగా నుండుము. „అస్తిమత్వా” యనే పాఠమందు, ఏకమైన బ్రహ్మంబే యున్నదనియు నితరమేమియును లేదనియును దలఁచి యహంతయనఁగా నేనన్న యభిమానమును విడిచి విడువఁబడిన శరీరము గలవాఁడవై జీవించియుండఁగనే స్వాత్మసుఖము గలవాఁడవు గమ్ము. ఇట్లు కాకున్న సంసారము నివర్తించదు. ఈ సర్వజగంబును బ్రహ్మస్వరూపమేయన్న భావన యెందాకఁ గలుగదో అందువలననే యెంతవఱకు నజ్ఞానమయజంఘంబును గలుగుచున్నదో అందువలననే యెంతవఱకు నీ జగ[illegible]మందాసక్తి కలుగుచున్నదో అదివఱకు చిత్తమని, జీవుఁడని, అవిద్యయని, యీ మొదలైన భేదకల్పన గలుగుచున్నది. వాస్తవముగా నాకానాక కల్పనయును లేదు. చిత్తంబు, నవిద్యయు, మనంబును, జీవుండును, ఈమొదలగు కల్పనలన్నియు బ్రహ్మమువలననే చేయఁబడినవి. ఆద్యంతరహితంబైన యొక్క బ్రహ్మంబే సముద్రంబువలె విజృంభించియున్నది. మఱియు దేహంబువఱకు దేదివఱకు నేనన్న భావనయుండునో పరులసంబంధమైన దేహంబులందుం దేదివఱకును చేతనంబులన్న బుద్ధియుండునో

లేక ప్రతిమాదులయందు దేవతలన్న బుద్ధి యెటివలెను నుండునో ఇదినాదియనే యాత్మ యుండునో అటివలెనేను చిత్తాదికల్పనయుండును.

చిత్తాదికల్పన నివర్తించుటకుపాయము.

ఇంకె చిత్రసత్తాదికల్పన నివర్తించు నుపాయమును జెప్పెద నాకర్ణింపుము. అంతర్ముఖత్వ మనఁగా నేను సర్వాత్మకుండనన్న పరిపూర్ణాత్మభావనచేఁ దృణమువలె నుపేక్షింపఁబడిన జగత్త్రయంబును సర్వాధిష్ఠానమైన స్వాత్మచైతన్యంబునందు లీనంబుగాఁ జేయుచున్నట్టియు ననఁగా ద్రష్టృస్వరూపంబగు నాత్మకంటె వేఱుగా దృశ్యంబు లేదన్న భావనచేయుచున్న మునికి చిత్తాదిభావనలు నివర్తించుచున్నవి.

అంతర్ముఖత్వలక్షణము.

అంతర్ముఖత్వమనఁగాఁ దత్స్వరూపంబు నిరూపించెద నాకర్ణింపుము.

పూర్వోత్తరగవు హద్దులు లేనట్టియు నంతువులనఁగా నవయవంబులు లేనట్టియుఁ బరిపూర్ణమైన చిదాత్మఁడనైతినని విస్తారమై నిజమైన యాత్మస్వరూపము ననుసంధానమును జేయుము. ఇదియే యంతర్ముఖతయని తాత్పర్యము. ఇట్టి స్వరూపంబును మఱచి మితమైన దేహమే నేనన్న పరిచ్ఛిన్నభావంబును బొందకుము. అటియనే పాఠము చెందువలనఁ జదాత్మఁడనై పైలివో అందువలన విస్తారమైన స్వాత్మరూపమును స్మరింపుమని తాత్పర్యము. మఱియు సత్వరముగా నపహరించుట యందు మృత్యువైన యేశత్రువుగలఁడో అట్టిశత్రువు నెవ్వఁ డకృత్రిమమైన మిత్రునిగాఁ జూచుచున్నాఁడో రాగద్వేషాదులు లేనందున శత్రుమిత్రులయందు సమదృష్టిగల యాపురుషుండు పరమాత్మను గురించుకొనుచున్నాఁడు. మఱియు నదియొడ్డుననున్న వృక్షంబును సమూలంబుగాఁ బడద్రోయునట్టి రాగద్వేషంబులను వాసనలతోఁగూడ నెవఁడు ద్రోయుచున్నాఁడో వాఁడు కామక్రోధాదిదోషంబులను సంహరించుచున్నాఁడు. మఱియును జిరకాల మంతఃకరణమందు భావింపఁబడినట్టి యధ్యాత్మశాస్త్రంబనెడి మంత్రముచే తృష్ణారూపమైన విషూచిక శరత్కాలంబుచే మంచువలె క్షీణింపఁజేయఁబడుచున్నది.

అధ్యాత్మశాస్త్రము అధ్యాత్మవేత్తయొక్క ముఖమువలన వినఁబడినట్లాయెనా మనస్సునందుచున్నది. అట్లుగానట్లయితే చిరగితముగాదు. ఎట్లంటె యేపురుషునియందితని వాక్యమే గ్రహింపఁదగినదన్న యాప్తతయత్యాదరముగా తనమదియందు నిశ్చయింపఁబడుచున్నదో అట్టియాప్తవాక్యమే తప్తమైనక్షేత్రమందు జలమువలె నంతఃకరణమందు విశేషముగాఁ బ్రవేశించుచున్నది. గురుముఖంబుచేతను స్వానుభవముచేతను విచారించనట్లయితే సంశయమే మిగిలియుండును. ఎట్లంటె ఆత్మవస్తువునే ప్రతిపాదించెడి అధ్యాత్మశాస్త్రము చెప్పెడు విచారించనట్టియు స్వస్వరూపమైన జ్ఞానవస్తువు నెప్పుడు విమర్శించని మూఢబుద్ధిగలవారు తృణమువలె నంతట చలించుచున్నారు. అనఁగా సందేహము నొందుచున్నారని తాత్పర్యము.

సకల జీవులును చిద్రూపులే గదా.

అటువంటి యెడల సందేహమెందుకుండగలదంటె నిది వినుము. నాశరహితమైన యీ చిత్తి సకలజీవులకును నిజంబుగా స్వరూపమైయున్నప్పటికి స్వస్వరూపమైన యీ చిత్తు తెలియక పోవడ మనఁగా ననాదియైన యవిద్యామహిమచే ఆచిత్తే నేనని యనుసంధానము లేనందున హద్దులేని కృపణత్వము నొందుచున్నారు. తుచ్ఛమైన యీ కృపణత్వమును జెప్పెదవినుము.

....

కృపణత్వలక్షణము.

ధనుష్టంకారధ్వనివలెనే జ్ఞానరహితుఁడైన మూఢునివలనఁ బల్కఁబడినట్టియు నాత్మబోధరహితమయిన యుపదేశవాక్యముల సంబంధమైన కేకలు భయమునకే హేతువగుచున్నవి. అనఁగా వింటినారివలె మూఢుడు భయంకరంబుగా కేకలు వేయుచున్నాఁడు. కావున వానివలనఁ గించిత్తియినను వినఁగూడదని తాత్పర్యము. జ్ఞానశూన్యుఁడైన అయోగ్యునియందు ఇయ్యఁబడిన దానము బురదలోఁ బడవెయ్యఁబడినదివలె నిష్ఫలమగుచున్నది. అట్టి మూఢునితో సంభాషించుట నిరావరణస్థలంబునకు తునకంబును విడుచుటవంటిదేసుమా? అనఁగా నిరావరణస్థలమందు దాఁగుటకుఁ చోటులేనందున నాతునకమువలన బాధ యేలాగు తప్పదో అలాగుననే మూఢునితో సంభాషించుటవలనను కలహాదులచేతను నట్టిబాధకలుగుచున్నదని తాత్పర్యము. అన్నుకావున సంసారమునందు సంచరించుటయందైన యిచ్ఛారూపమయిన యజ్ఞానమే సకలాపదలకు మూలమగుచున్నదని చెప్పుచున్నారు. ఎట్లంటె జ్ఞానహీనుఁడైన పురుషునకే యాపదలైనను సంభవించకమానవు. అజ్ఞతయే జన్మజరాదులకు కారణంబగుచున్నది. ఈ సంసారసరణియు ప్రవాహంబువలన కాలువవలెనే యీ యజ్ఞతవలననే ప్రసరించుచున్నది. అనఁగా నజ్ఞతయే సంసారప్రవృత్తికి మూలమని తాత్పర్యము. మఱియు నేజగంబు జ్ఞానియొక్క బుద్ధికి గోష్పదంబువలె బహుస్వల్పంబుగా నున్నదో అజగంబే యజ్ఞానికి యగాధమయి యంతములేనిదగుచున్నది. దుస్తరమగుచున్నదని తాత్పర్యము.

తత్త్వస్వరూప నిరూపణము.

ఇంకఁ దత్త్వజ్ఞుఁడైన గురువువలన వినఁదగిన తత్త్వమును జెప్పెద. వినుము. సంవేద్యంబను విషయరాశితోఁ గలియకుండనున్నట్టియు శాంతమయినట్టియు సర్వాత్మకంబైన తేజస్తత్త్వరూపమైనట్టి యట్టి సచ్చిదానందమయంబును నిష్కళంకంబును నగు వస్తువొక్కటియే నిక్కంబుగానున్నది.

ప్రకృతి.

ఆ పరబ్రహ్మసాన్నిధ్యంబువలన ఖండకస్వభావంబుగల మలయును సత్త్వ రజస్తమో [illegible] స్వరూపము గానే యుత్పన్నమై సూక్ష్మయని మధ్యయని స్థూలయని మూఁడువిధంబులుగా కల్పింప

బడిరెను. అట్టి సూక్ష్మాది భేదంబులచే భిన్నరూపంబుగల యాకలయే సత్త్వాదిగుణత్రయాత్మికయగు ప్రకృతియనంబడును. ఈప్రకృతిరూపకలయే జంతువులకు సంసృతి బంధహేతు వగుచున్నది. కైవల్యంబే దీనికి నాశంబగుచున్నది.

త్రిగుణంబులు తొమ్మిది విధంబులగుట.

ఈ ప్రకృతియందున్న సత్త్వాదిగుణంబు లెవిగలవో యవి యన్యోన్యంబును గలిసి యొక్కొక్కటి మూఁడేసివిధంబులైనవి. ఎట్లనఁగ సత్త్వంబునందు శుద్ధసత్త్వంబును రజోమిశ్రంబును తమోమిశ్రంబును రజంబునందు శుద్ధరజంబును సత్త్వమిశ్రంబును తమోమిశ్రంబును తమంబునందు శుద్ధతమంబును సత్త్వమిశ్రంబును రజోమిశ్రంబును ఇట్లు తొమ్మిదివిధంబులుగా కలాశబ్దంబుచేఁ జెప్పఁబడు త్రిగుణరూపిణియగు నవిద్య విభజింపఁబడియె.

సృష్టిక్రమము.

అంత పురుషులును మునులును సిద్ధులును నాగులును విద్యాధరులును సురలును ఆ యవిద్యయొక్క సాత్త్విక భాగంబని యెఱుంగుము. అట్టి సాత్త్వికభాగంబున నాగులనఁగా వాసుకి తక్షకాదు లెుకనైన ఫణీంద్రులును, విద్యాధరులనఁగా ఖడ్గ గుళిక అంజనత్వాది విద్యలను ధరించిన జీమూతకేతుప్ర ముఖులైన విద్యాధరులును, మోహాధ్యాయులు లగుటవలనఁ దమోమిశ్ర సత్త్వాంశులనియు, మునులును సిద్ధులును తపోనిష్ఠులగుటవలన ప్రవృత్తిధ్యాయిష్ఠులగుటచే రజోమిశ్రసత్త్వాంశులనియు, హరాదులైన దేవతలు జ్ఞానధ్యాయిష్ఠు లగుటచే శుద్ధసత్త్వాంశులనియు, నెఱుంగుము. అవిద్యాభాగంబులు తొమ్మిదింటిలో సాత్త్వికభాగముయొక్క సత్త్వాంశ విద్యాశబ్దవాచ్యత్వంబు నొందెను. అనఁగా నవిద్యయొక్క శుద్ధసత్త్వభాగము విద్యయనంబడుచున్నది. ఈపూర్వోక్త సాత్త్వికమే యితరములైన రజస్తమోభాగంబులయందును భాదఁబడుచున్నది. ఎట్లంటే రాజసస్పష్టియు, తామససృష్టియు మున్ను చెప్పఁబడినట్లుగా మూఁడేసివిధములుగాఁ జెప్పఁబడుచున్నవి. స్థావరాదికము మాహాత్మ్యముయొక్క పిండస్వరూపమై తామసంబునకు సీమాంతమనఁగా నవధియగుటను బొందుచున్నది. అందు మనుష్యులందఱును రాజసస్పష్టియనఁగా సత్త్వతమోమిశ్రమైన రజోగుణమయులు. ఎట్లంటే జ్ఞానప్రధానులైన బ్రాహ్మణులు సత్త్వాంశులు, యుద్ధాది ప్రవృత్తి ప్రధానులగు క్షత్రియాదులు రజోగుణాంశులు, మోహబాహుళ్యముగల శూద్రాదులు తమోగుణాంశులు, ఈవిధంబుగానే తామససృష్టియందైన తిర్యగ్జంతువులలోను స్థావరంబులలోను ప్రకాశబాహుళ్యముగల గోవృషభాదులు సత్త్వాంశములు వ్యాఘ్రాదులు రాజసాంశములుమిక్కిలి యజ్ఞాన భూయిష్ఠంబులగు జంతువులు తమోమిశ్రములు పిండీకృతమయిన యజ్ఞాన స్వరూపంబగు పాషాణాదికము తామసముయొక్క అంతమయిన సర్గము. అనఁగా తామసంబునకు కడిసీమ వృద్ధిగానున్నది. అని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండు పల్కెను. ఓమునివర్యా మిక్కిలి సాంద్రమయి పూ

క్త్యమనఁగా నజ్ఞానము స్థావరాదితనువులను బొంది యేప్రకారముగా నున్నదనియడుగఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్ర! పాషాణాములవలె భ్రాంతిగాఁ దమనస్కత్వంబునొందకను మనోవ్యాపారంబువలన వికసించకయుండును మనస్సుయొక్క కలిమిలేములకు మధ్యవర్తియైన యుక్తిని బొంది స్థావరంబులయందు చిత్త ముండినది. అనఁగా స్థావరంబులయందున్న మనస్సు ఇష్టప్రాప్తియందును, అనిష్ట పరిహారమందును ప్రవృత్తి గలుగుటవలనను స్మరణాదిమనోధర్మంబులు లేనందువలన నున్నట్టు లేనట్టు తటస్థముగా నున్నదని తాత్పర్యము. మఱియు నా స్థావరంబులయందు చిత్త సుప్తమయిన పుర్యష్టకంబుగలదైయున్నది. అనఁగా నహంకారముయొక్క కళతోడను బుద్ధి బీజముతోడనుగూడి యింద్రియసమష్టిరూపమయిన పుర్యష్టకమాచిత్తుయందు లీనమయి యున్నదని తాత్పర్యము. అందువలననే అట్టిచిత్త మీస్థావరంబులయందు సుషుప్తియందువలె సుఖప్రదమయి యుండునో ఆస్థావరంబులయందు మూకాంధజడులయందువలె సత్తామాత్రంబుగా నున్నది. కావున ప్రకటముగా ప్రకాశింపదు. అని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామమూర్తి యిట్లనియె. ఓమునివర్యా యీస్థావరములయందు చిత్తముయొక్క సామర్థ్య మభిన్నమనఁగా సత్తాస్వరూపమయి యుండునో అట్టి స్థావరంబులయందు సంకల్పవికల్పాభావంబువలన సమాధ్యవస్థతో సమానమైనందున ముక్తిసన్నిహితమయినది గాఁదలంచెదను. అనఁగా నిస్సంకల్పమయిన చిత్తముయొక్క సత్తయే ముక్తియని భావము, అని యిట్లు శ్రీరామమూర్తి పల్కఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె.

మోక్షలక్షణము.

ఓ శ్రీరామచంద్రా! యీజగంబున శ్రుతియుక్తులచేతను విద్వజ్జనుల యనుభవంబుచేతను పర్యాలోచనచేసి పరమార్థ నిశ్చయంబువలన జ్ఞానపూర్వకంబుగా సత్తాసామాన్యమే హృద్గతగాఁగల ధ్యేయభోగలదో అదియే పునరావృత్తి రహితమయిన మోక్షమగుచున్నది. కాని అట్లుగాక శరీరకృతమయిన మహాపాతకంబులచే స్థావరత్వము సంభవించునపుడు ఆస్థావరత్వముచేతనే మోక్షము సులభమయినట్లయితే మోక్షశాస్త్రము వ్యర్థమే యగుచున్నది. కావున బాగుగ తెలిసికొని సంసారమునకు హేతువులైన వాసనలు హేయములగుటవలన వానిని తిరిగి పొందనట్లుగా విడుచుట యెట్లుగలదో! అత్యుత్తమమయిన యీవాసనా పరిత్యాగమువలన గల్గిన సత్తాసామాన్యమే కైవల్యపదమని గుర్తింపుము. మఱియు నెల్లపుడు నధ్యాత్మశాస్త్రముల నార్యులగు బ్రహ్మవేత్తలతోఁగూడ యుక్తులచే విచారించి శుద్ధితమునంతాత్మవస్తువును నిరంతరము ననుసంధానముచేయుటవలన నైన యీసత్తాసామాన్యముయొక్క నిష్ఠ గలదో అదియే అభిన్నపదంబని గుర్తింపుము. ఏస్థావరత్వమందు బీజమునందంకురమువలె నంతఃకరణయందు వాసనలీనమై యనఁగా మందముగా నున్నదో అదిగాఢనిద్రతో సమానమగుటవలనను నిష్ఠప్తితమువలె నవ్యక్తవాసన కర్మబద్ధమయున్నందునను పునస్సృష్టము నిద్రాదావిధిగా గుర్తింపుము. లోపల లీనమయిన మనోవ్యాపారము గల్గినట్టియు, నంకురించు సూక్ష్మమయిన వాసనలు గల్గినట్టియు, మూఢమయినయీస్థావరస్థితిగలవారు సంసారాపన్నులగుదురు. అదిసుషుప్తిసదృశమైనదే యైనను

గలదై జడములయందే యుండుటవలన జన్మదుఃఖశతంబులకు హేతువగుచున్నది. అట్లు కావున స్థావరాదులు జడధర్మంబులగుటవలన నివన్నియు సుషుప్తి పదంబును బొందినవగుటచే నిద్రించినవారలు తిరిగి తిరిగి సంచరించునట్లుగా మాటిమాటికిని జన్మమొందుటకు తగియున్నవి. కావున చూతాది బీజంబులయందు పత్రపుష్పఫలాదులు సూక్ష్మరూపములై యెట్లుండునో మృత్పిండమందు ఘటశరావాదు లెట్లుండునో అట్లుగానే సకలమయిన స్థావరంబులయందును స్వకీయమయిన పుణ్యపాపసంస్కారరూపమయిన శక్తియు పునర్జన్మహేతువులైన సకలవాసనలు అంతస్స్థంబులై యున్నవి. వాసనయు దానికి బీజమయిన యజ్ఞానము నేయవస్థయందున్నదో ఆయవస్థయే సుషుప్తిదశ. కావున కైవల్యసిద్ధికొఱకు గాదగదు. ఎప్పటికజ్ఞానరూపమయిన బీజముతో రహితమయిన శుద్ధవాసనయున్నదో అదియే తుర్యపదము. అదియె కైవల్యసిద్ధిసాధనపదియు నగుచున్నది. అనఁగా బీజసహితవాసనతోఁగూడిన సుషుప్తి స్థావరదశయందు బీజరహితశుద్ధవాసనాయుక్తమయిన తుర్యపదము జీవన్ముక్తునియందున్నదని తాత్పర్యము. వహ్ని ఋణము వ్యాధి శత్రువు స్నేహము వైరము విషము వీని శేషమెంత స్వల్పమయినను యెట్లుబాధించుచున్నదో అట్లుగానే వాసనాశేషముగూడ కొంతస్వల్పమయినను బాధించుచున్నది. కావున జ్ఞానాగ్నిచే దహింపఁబడిన వాసనయు దానికి బీజమయిన యజ్ఞానముగల పురుషుఁడు సత్తాసామాన్యనిష్ఠగలవాఁడగుటవలన నట్టిజనుఁడు దేహమున్నను లేకపోయినను తిరుగ దుఃఖమునొందఁడు. బ్రహ్మచైతన్యరూపమయిన చిచ్ఛక్తియనగా చిత్తుయొక్క యేశక్తిగలదో.

అవిద్యా లక్షణము.

వాసనారూపమయి దానికిబీజమయిన యజ్ఞానరూపము నిద్రాహేతువునై ప్రకాశించుచున్న యాశక్తికి హేతువైన యాచిత్తుయొక్క అదర్శనమనఁగా అప్రతీతికి హేతువైన యావరణశక్తి అవిద్యయనఁబడుచున్నది. అనఁగా వాసనాజ్ఞాన నిద్రాస్వరూపమయిన చిచ్ఛక్తియనఁగా చిత్తుయొక్క యేశక్తిగలదో యాశక్తికి హేతువైన యాచిద్రూపముయొక్క అప్రతీతికి కారణమయిన ఆవరణశక్తియె అవిద్యయనిభావము. (పాఠాంతరము.) ఆచిత్తుయొక్క అదర్శనమువల్ల ప్రసిద్ధినొందిన యావరణశక్తియె అవిద్యయనఁబడుచున్నది. ఈయవిద్యయు త్రిగుణాత్మకమగుటవలనను ఆగుణత్రయంబును ప్రత్యేకముగా నొక్కొకటి మూఁడేసివిధంబులుగానుండుటవలనను తొమ్మిదివిధంబులుగా విభజింపఁబడియె. అందు శుద్ధసత్వంబును విద్యాశబ్దవాచ్యంబునగు ప్రధానమయిన భాగంబుచే నితరమయిన యవిద్యాభాగమంతయు దహింపవలయును. అనఁగా విద్యారూపభాగంబుచే నవిద్యారూపమయిన భాగంబునంతను క్షీణింపఁజేయవలయునని తాత్పర్యము. ఏదివఱకుండె అవిద్యారూపమయినట్టి విద్యారూపమయినట్టి రెండుభాగంబులును పరస్పరసంఘర్షణమువల్ల నిశ్శేషంబుగా నంతలో శమించుచున్నవో ఆస్థితిని ముక్తియనియెఱుగుము. అనఁగా సద్విద్య యవిద్యవలన నివర్తింపఁబడినదై విద్యను నివర్తింపఁజేయుచున్నదని తాత్పర్యము.

విద్యావిద్యల స్వరూపము.

ఈ ప్రపంచ మాకాశాదిభూతమయంబేగాని బ్రహ్మస్వరూపంబుగాదన్న నిశ్చయమే, అవిద్యయనఁబడును. అట్లుగాక యీ ప్రపంచమంతయు బ్రహ్మస్వరూపమేగాని యితరంబుగాదన్న నిశ్చయమే విద్యయనఁబడుచున్నది. కావున విద్యచే నవిద్యను దహించుట యనఁగా క్షీణింపజేయవలయునని తాత్పర్యము. ఓశ్రీరామచంద్రా! హరాదిదేవతలకును నారదాది మహర్షులకును హృదయమందు నిర్మలమయిన యేనిశ్చయముగలదో ఆనిశ్చయము నీకు గల్గుగాకయని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుం డిట్లనియె. ఓభగవంత! ధీరులు మహాత్ములునగు హరాదు లేనిశ్చయంబుతో వీతశోకులై జీవన్ముక్తులై యుండిరో యానిశ్చయంబును వాస్తవంబుగా నాకానతియ్యుమని వేఁడఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె. ఓ రామచంద్రా! విస్తారమయిన యీయాజగజ్జాలము చూడఁబడుచున్నదో ఈ సకలంబును నిర్మలమయిన బ్రహ్మంబేయని హరాదుల నిశ్చయము. మఱియు ప్రకాశింపఁజేసె డి వస్తుప్రకాశింపఁ జేయఁదగిన భువనము ఆకాశాది మహాభూతసమూహము నేనును అనఁగా తానును తనబంధువులు తనశత్రుమిత్రులు చేతనాచేతనాత్మక ప్రపంచమంతయు బ్రహ్మంబేయని హరాదుల నిశ్చయము. ఓయి ఒక్కటైన జగంబు కొందఱకు సుఖకరంబును కొందఱకు దుఃఖకరంబు నెట్లగుచున్నదని శంకించితివేని వినుము. ఈజగంబజ్ఞునికి దుఃఖమయంబుగాను జ్ఞానికానందమయంబుగాను అంధుని కంధస్వరూపంబుగాను చక్షుస్సుగలవానికి ప్రకాశస్వరూపంబుగానున్నది. అనఁగా నీభేదము జ్ఞానాజ్ఞానకృతంబని తాత్పర్యము.

ఈ సర్వంబును బ్రహ్మంబేయని నిశ్చయించినపురుషుండు బ్రహ్మంబేయగుచున్నాఁడు. అమృతపానము చేసినవాఁడు వాఁడమృతమయుఁడుగాఁడు. ఆభాసమాత్రంబనఁగా విషయంబులచేస్పృశింపఁబడని జ్ఞానమాత్రాత్మకంబును అమలంబును సకలభూతాధారంబులను బోధింపఁ జేయు సదియును, సర్వవ్యాపకంబును శాంతంబునగు చిత్తు బ్రహ్మంబనియనుభవింపఁబడుచున్నది. అనఁగా చిద్రూపమే బ్రహ్మంబని తాత్పర్యము. ఈయర్థంబును దృష్టాంతంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము. పూర్వమందు పరిచయములేని మార్గస్థుని జూచినప్పుడు వానిమనస్సు మిక్కిలి ప్రియమయిన మఱియొకవస్తువునందుండఁగా సకలవికల్పరహితమయిన యేజ్ఞాన ప్రతీతిగల్గుచున్నదో అదియె సర్వగతమయిన చిత్స్వరూపంబగు బ్రహ్మంబనియున్నది. అనఁగా నపరిచితుఁడని చెప్పుటచేఁ బూర్వానుభవ సంస్కారమహిమవలననైన వికల్పము జనియించదనియు మార్గస్థుఁడనుటచేఁ గాలవిలంబము లేనందున వికల్పమునకవకాశము లేదనియు మనస్సు మఱియొకచోటనున్నదనుటచే తత్కాలంబున వికల్పకల్పనసంభవింపదనియు సూచనచెయ్యఁబడినది. అట్లయితే యిచ్చట అట్టి నిర్వికల్పకజ్ఞానప్రతీతియె లేదనందగదు. ఏందువలననంటె బాహ్యేంద్రియములద్వారా బహిర్ముఖమయిన జ్ఞానము ప్రకాశించుటవలనను అట్టి నిర్వికల్పజ్ఞానాభావమంచు సవికల్పజ్ఞానమున్ను ఉదయించుటకు ప్రసక్తిలేనందున కాలాంతరమందిస్పష్టి కనఁబడో వచ్చినాఁడ నన్న స్మరణకల్గుటవల్లను విషయదోషరహితమయిన నిర్మలమగుచు

ల్పరహితజ్ఞానప్రకాశకుఁడని యూహింపఁదగినది. సర్వజగంబులకును స్వామియగుటవలన సఖిలసంకల్పంబుల ఫలంబుల నిచ్చునట్టి సూర్యచంద్రాదిసకలతేజంబులను ప్రకాశింపఁజేయునట్టియు గ్రహింపఁదగిన వస్తువులకెల్ల హృదయినట్టియు ననఁగా పరమప్రేమాస్పదంబైనందున నట్టియాత్మకన్న గ్రహింపఁదగినవస్తువు మఱిలేదని తాత్పర్యము.

ఇట్టి చిదాత్మ నెల్లప్పుడు భావించుచున్నాను. ప్రశాంతమయిన సకలసంకల్పములు గలిగినట్టియు పొందఁబడిన సర్వకామంబులు గల్గినందున నే కోరికలు లేనట్టియు కూటస్థుఁడగుటచే నవికారంబులును లేనట్టియు చిద్రూపమయిన పరమాత్మను భావించుచున్నాను. అకృత్రిమమనఁగా హద్దులేని ప్రేమరసంబుయొక్క వికాసస్వరూపమయినట్టియు, నిరుపాధిక సుఖస్వరూపమయినట్టియు నెప్పటికి శాంతించని పరమానందస్వరూపమయినట్టియు, పరిపూర్ణమయిన పరమాత్మను భావించుచున్నాను అనే యట్టి నిశ్చయముగల్గినట్టియు నందువలననే పాపరహితులైనట్టియు, సత్యమయిన బ్రహ్మస్వరూపులైనట్టియు, మహాత్ములైన యానారదాదు లేకరూపమైనట్టి శాంతమైనట్టియు, నిర్వికారంబైనట్టి సత్యమైన బ్రహ్మంబునందు సుఖంబుగానున్నారు. సత్యాసత్యస్వరూపమనే పాతమందు దృగ్దృశ్యస్వరూపమైన బ్రహ్మమందని తాత్పర్యము. బ్రహ్మనిష్ఠులగుటవలన నిట్టి పూర్ణబుద్ధిగల్గినట్టియు సమంబైన రాగాదిరహితచిత్తులైన ధీరులాత్మారాములగుటచే జీవనంబును గుఱించియు మరణంబును గుఱించియు నందనంబును నిందచేయరు. మోదఖేదంబుల నొందరనుట.

అనియిట్లు వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓమహాత్మా! తత్త్వజ్ఞానమహిమ వలననైనను ప్రాణస్పందనిరోధమువలన నైనను వాసనావిలయంబగుచుండఁగా జీవన్ముక్తిపదంబునందెట్లు విశ్రాంతినొందెదరో యానతీయుమని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా సంసారమును తరించుట కేయుపాయంబుగలదో అదియోగమని చెప్పఁబడుచున్నది. కావున నీయోగశబ్దంబుచే నాత్మజ్ఞానప్రకాశము ప్రాణనిరోధంబునను నీరెండుప్రకారంబులును జెప్పఁబడినప్పటికి యోగశబ్దము ప్రాణాయామమందే తఱచుగా రూఢినిబొందుచున్నది. అందుకొందఱకు యోగంబసాధ్యంబును కొందఱకు జ్ఞానంబసాధ్యంబునునగుచున్నది. మున్ను దేవదేవుండైన యీశ్వరుండీరెండుప్రకారంబులును దెలుపగల నుపదేశించెను. అందుముందు జ్ఞానక్రమంబు నీకుఁ జెప్పఁబడియె. ఇఁక యోగక్రమంబును జెప్పెద నాకర్ణింపుము.

భుసుండుని కథ.

ఈ విషయంబున నద్భుతంబగు ప్రబలవృత్తాంతంబొకటి చెప్పెద నాకర్ణింపుము. ఒకప్పుడు నేను స్వర్గమందు దేవేంద్రునిసభాస్థానంబున గూర్చుండి నారదాది మహర్షులవలన చిరకాలజీవులకథలను వింటిని. ఆ మాట నాకకథాప్రసంగంబున శాతాతపుఁడనే మునివరుండు చిరజీవుల ప్రస్తావమందుఁ జెప్పినవిధం బెట్లనిన వినుము. మేరుగిరియొక్క యీశాన్యకోణమందున్నట్టియు, పద్మరాగమణివికారమైన తళుకుల్గ్రాయలుగల్గినట్టియు, సకలజంతుసంతతిచే మనోహరమైన శిఖరంబునందు శోభాయుక్తమైన యొకకల్పవృక్షంబుగలదు. 'పద్మరాగమయోదరి' యనే పేరమందు మేరుగిరియొక్క శిఖరమనబడుటవలనఁ బద్మరాగమయశిఖరంబున

యున్న స్వర్గమందొక కల్పవృక్షంబున్నదని తాత్పర్యము. ఆకల్పవృక్షముయొక్క నతిభిణదిక్కునం దున్న కొమ్మయొక్క తొఱ్ఱలోపల సువర్ణవికారమైన లతలచే కూర్పఁబడిన గొప్పగూడున్నది. అందు శ్రీమదఘుండగు భుసుండుండనెడి కాకులఱేఁడు నివసించియుండెను. భుసుండుఁడనఁగాఁ భూ- భువనంబులయందు, సు- సుఖంబుగా, డయతె- విహరించుచున్నాఁడు, కావున భుసుండుఁడనఁ బడుచున్నాఁడని తాత్పర్యము. ఓకురంగా! ఖిరాగుఁడైన యాభుసుండుఁడు విస్తారమైన గభీరములగల తనపంజరమందుండి బ్రహ్మవలె సుఖంబుగా జీవించుచున్నాఁడు. కావున నతనివంటి చిరజీవి ఇదివఱకు స్వర్గమందైన లేఁడు ఇటుపైన గలుగఁడు. కాబట్టి యతఁడే చిరజీవియు నిరోగియు శ్రీమంతుఁడును సుమతియు విశ్రాంతమానసుండును శాంతుండును కాలకోవిదుండును నని యీ శాతాతపమునిచే యథాస్థితిగా మిక్కిలి వర్ణింపఁబడియె. అప్రస్తావనంతరమందా దేవబృందము యాశ్చర్యముగాఁ జనినపిమ్మట నాభుసుండునిజాడ వేఁడుకచే నెచ్చటి నుండునో యా మేరుగిరి శిఖరంబును గుఱించి నేనరిగి యచ్చటికల్పవృక్షమందు గనయా పుష్పతోరణాదిశాఖాబృందంబున లేనున్న యతనినిజూచితిని. అచ్చటిపచ్చిక పట్టులయందును పొదరిండ్లయందును లతలయందును పత్త్రంబులయందును అంతటను గూర్చుకట్టుకొనియున్న పక్షుల నతని పెక్కుపెక్కుచూచితిని.

చంద్రకళాఖండంబులవంటి బిసఖండంబులచే వృద్ధిపొందింపఁబడుచున్నట్టి బ్రహ్మలోకసంచారినులవలన నచ్చటి మునుల సహస్రంబు చేసామగానపరులయినట్టియు, మంత్రచయముల నుచ్చరించుచున్నట్టియు, స్వాహాకారంబుతో సహా నమయిన స్వరములుగల బ్రహ్మవాహనంబులగు హంసలపిల్లలనుచుంటలను కాకులను కోకిలలను అహితంబులైన యితరపక్షులను పార్వతీదేవిచే సంరక్షింపఁబడిన పింఛములుగల్గినట్టియు కుమారస్వామిచే నుపదేశింపబడినందున సాకల్యంబుగా శైవజ్ఞానంబును గ్రహించిన శ్రేష్ఠమైన మయూరంబులను వీనినన్నింటిని చూచుచుండఁగా నంతలో నొక స్కంధకోటరంబున నంతముఖుఁడగుటచే నిశ్చలాకారంబుగల్గినట్టియు, నట్టివాయసంబుల మధ్యనున్నట్టియు, నున్నతాకృతిగల్గినట్టియు, పరిపూర్ణమైన మనస్సుగల్గినట్టియు, యోగియై సమదృష్టిగల్గినట్టియు, సర్వాంగసుందరుండైనట్టియు, ప్రాణస్పందనిరోధపూర్వకంబుగా నిరంతరము నంతముఖుండైనట్టియు, సుఖియై నట్టియు, ప్రసన్నంబగుటచే గంభీరమైనమనస్సుగల్గినట్టియు, ఇంద్రనీలపర్వతముతో సమానమైన యాకారముగల్గినట్టియు, స్మితస్నిగ్ధభాషియు, శ్రీమంతుండునగు భుసుండుఁడనఁగా నగనెరసోబాటె నేనుప్రకాశమాన శరీరుండనైయుంటిని. అప్పుడు హఠాత్తుగా నంబరంబువలన నవతరించి నన్ను గాంచుటచే నల్లకలువలవలె నావాయసబృందము క్షణమాత్రము చలించెను. పిమ్మట నావాయసస్వామిపతియైన యాభుసుండుఁడు శంకింపకుండ తనసమీపమునకు వచ్చిననన్ను గాంచి నిశ్శంకముగా వసిష్ఠముని యిచ్చటికి వచ్చెనని యెఱింగి పర్వతమునుండి నీలమేఘమువలె నావాయసనభలోనుండి పత్త్రపుంజమువల్ల లేచి నన్ను కుశలప్రశ్న చేసి సర్వసంకల్పుఁడగుటచే సంకల్పమాత్రమువలనఁబుట్టిన తనకరంబులచే మేఘంబులు సువర్ణపుష్పంబులను వర్షించినట్లు సుందరమైన పుష్పాంజలులనొసంగి తానుస్వయముగా కల్పలతలను పరచి కుశాసనంబునఁగూ

ర్పుండొందెనని పలుకఁగా నాపక్షులన్నియు సుఖదృష్టులనై త్తి నన్ను జూచుచుండఁగా నేనప్పటికి ల్పలతా పుంజరూపమైన ఆయాసనంబునఁ గూర్చుండియుంటిని. పిమ్మట నాభుసుండుండు పాద్యార్ఘ్యాదులతో సంగి సంతుష్టుఁడై నన్ను మాటలను మధురంబుగా నిట్లనియె.

ఓ మహాత్మా! మీ మేమందఱ మేఁ నీవల్ల నీదర్శనంబనెడి యమృతవర్షంబుచే వశపఁబడితిమో. అందువల్లనే ప్రసాదము చిరకాలమునకు మాకిఁగ సుపరవబడినదని తలంచెదను. ఓ మునిశ్రేష్ఠ నాందిస్థైనను నన్నుఁ జూడవచ్చిన కారణమేమో? మీ వచనామృత రసంబున మీసులచేఁ గ్రోలుటయుండుచే దుకగల మాకో ఆ కారణము తెలియవలయును. ఓ మునివరా! ఇప్పుడు మీ చరణదర్శనంబువలననే నాచేత సర్వమున్ను తెలియఁబడినది. ఎట్లంటె చిరజీవులవర్యులచే మేము ఏచే వినఁబడినాముగదా. భవదాగమన కారణము తెలిసినప్పటికి ఏకారణమువలన మిమ్ముల నిప్రకారమడిగితినో యాకారణము మీ వాక్యామృతరసము గ్రోలుటయందిచ్ఛయే గాని యన్యఁబుగాదు. అనఁగా మీ వాక్యశ్రవణము నైన నేను చేతనే గాని తెలియక యడుగుటగాదని తాత్పర్యము. అనియిట్లు త్రికాలవేదియు చిరజీవియునగు భుసుండుండు పల్కఁగా నేనిట్లు పల్కితిని. ఓ విహంగమ మహారాజా! నీవాక్యము సత్యమే.

నేను చిరజీవివైన నిన్నుఁ జూచుటకే యిప్పటికేతెంచితిని. నామదిన్నున్న సంశయమును నీవు సత్యవాక్యమునే భేదింపవలయును. ఎట్లంటె నేవేళలమున జన్మించితివో జ్ఞేయవస్తువు నావరిన జ్ఞానవంతుఁడైనవో ఎంతవఱకు నీయాయువుండునో పూర్వవృత్తాంతములలో చెప్పదగినది నీకు జ్ఞాపకమున్నదో సకలసంపత్సంపన్నమైన యీనివాసము నీకే మహాత్మునిచే నొసంగఁబడెనో ఇవియన్నియును చెప్పుమని నేనడుగఁగా భుసుండుండిట్లనియె. ఓ మునీశ్వర మీవంటివారియాజ్ఞ నెవ్వండతిక్రమింపఁగలఁడు. కావున మీచే నడుగఁబడిన వన్నియు చెప్పుచున్నాను వినుము. సకల దేవతలలో శ్రేష్ఠుఁడైనట్టియు, దేవబృందంబులచే నమస్కరింపఁబడుచున్నట్టియు, దేవులకెల్ల దేవుఁడైనట్టియు, మహాత్ముఁడైన హరుండీజగంబున గలఁడుగదా? శిరస్సులందు చొక్కపుఁగలికట్టియు, తెక్కలవంటి కరంబులు గలిగినట్టియు, కర్ణంబులయందు దంతంబులు గలిగినట్టియు, నుదరంబులయందు ముఖంబులు గలిగినట్టియు, భల్లూకంబులు లోనైనయట్టి మేకలు గేదంబులు మొదలగువానిముఖములవంటి ముఖములు గలిగినట్టియు, నానారూపములుగల ప్రమథసేనకు నీశ్వరునికి క్రీడాకారణంబులై యున్నారు. ఆయీశ్వరునికి మాతృగణంబులనఁగా జయ జయంతి విజయ అపరాజిత సిద్ధరక్త అలంబుస ఉత్పల యనెడు నామములు గల యాక్షాత్కారికలున్ను వారివారి యనుచరులున్ను ప్రముఖులై పరివారముగా నున్నారు. ఈమాతృగణంబులు గిరికుంజంబులయందును, గగనమందును లోకాంతరములయందును, అరణ్యంబులయందును, శ్మశానములయందును, పాపిష్ఠులశరీరంబులయందును, వర్తింపుచు వంనలు నా దేవదేవుని సన్నిధిని భూతగణంబులతో గూడ నృత్యంబులు సల్పుచుందురు.

అట్టి మాతృగణంబులలో నలంబుసయనే మిక్కిలి ప్రసిద్ధమైన మహాదేవిగలదు. ఆ మహాదేవికి వజ్రము వంటి తుండముగల్గినట్టియు, ఇంద్రనీలపర్వతముతో సమానమైన దేహముగల్గినట్టియు, చండుఁడనే కాకులపతి యాబ్రాహ్మీదేవికి గరుడుండువలె వాహనమైయుండెను. ఇట్లున్నట్టి

శ్వర్యములు గల్గినట్టియు, భయంకరమైనవ్యాఘ్రాదులుగల యీమాహాత్మ్యగణంబులు ఒకప్పుడొక కాలంబుచే సంబరంబున నందఱు గలిసికొని పరమార్థమును ప్రకాశింపఁ జేయు నుత్సవంబును సల్పిరి.

అందు మద్యపానము సేయుచు నృత్యముచు నాడుచు పాడుచు నిట్లుత్సవంబు సేయుచుండఁగా వారివారి వాహనంబులైన హంస కాకాదులు బర్వంబున నందు సంతసంబున మద్యపానముచేసి స్వచ్ఛగాదులు నృత్యము చేయుచుండఁగా సాయంకాలమునకు వాహనంబగు చంద్రుఁడనే కాకశ్రేష్ఠునితో సరస్వతీదేవికి వాహనంబులైన హంసలు కలిసికొని మదము త్రతచే క్రీడించి స్వయంబే గర్భంబులఁ దాల్చియుండఁగా నంతట నామాహాత్మ్యగణంబులు నృత్యంబు చాలించి శాంతమునందున్నయీశ్వరునితోఁగూడ పరివారసహితంబుగా స్వస్థానమును బొందిరి. ఓమునీశ్వర! సరస్వతీదేవి సంబంధమైన యీహంసాంగనలు గర్భంబులను ధరించినతో ఆహంసాంగనలు బ్రాహ్మీదేవికా వృత్తాంతంబంతయు యథాస్థితిగాఁ జెప్పఁగా పిమ్మట నాదేవి ఆహంసాంగనలఁ గాంచి యోవత్సలారా! మీరలిప్పుడు గర్భవతులైయున్నందున నారథకర్మమందసమర్థులైయున్నారు. కావున స్వేచ్ఛగా సంచరించుమని గర్భభారంబుచే నలసులైయున్న యాహంసాంగనలతో పల్కి నిర్వికల్పసమాధియందు యథాసుఖంబుగా నుండెను. పిమ్మట నాహంసాంగనలు పూర్ణగర్భిణులై యథాక్రమంబుగా లతాలంకృతంబులనువలె నిరువదియొక్క యండంబులను మానస సరస్తీరంబున గనివహించెను.

కావున ఓమునీశ్వర? యాచంద్రునివలన హంసాంగనలయం దిరువదియొక్క యండంబులు పుట్టె. వనంబులయందు పడితినయులైన వాయసంబులని ప్రసిద్ధిఁగాంచితిమి. పిమ్మట నా బ్రాహ్మీదేవి మాతృగణంబులతోఁగూడ మాతల్లులైన హంసాంగనలచే చిరకాలము సేవింపఁబడి సమాధి విరమించి దయాపూర్ణయగుచు మీ మీ మెల్లు ముక్తులమైయుండుదని మా కనుగ్రహించెను. పిమ్మట మేము నత్యంతమానసులమై శాంతులమై ఏకాంతమందు ధ్యానము సేయుచుండవలయునని నిశ్చయించి మాతండ్రియైన చంద్రుని సన్నిధికేగి యతనికిని ఆలయంబునకును నమస్కరించి ఆదేవిచే ననుగ్రహపూర్వకముగాఁ జూడఁబడిన వారలమై మాతండ్రినిగాంచి యిట్లు పల్కితిమి.

ఓతండ్రి! యాబ్రాహ్మీదేవిప్రసాదంబువలన జ్ఞేయవస్తువులెస్సగా తెలియఁబడినది కానియు త్తమమైనట్టియు రహస్యముగా నుండుటకు తగినట్టియు స్థానంబును గోరుచున్నాము. నిష్కల్మషఁగా సరస్వతీరూపమైన పరమాత్మను తానుగా నెల్లపుడు చూచుచుండెడి మాతండ్రిచే సకలజంతువులకును బొందశక్యముగాని యిట్టి కల్పవృక్షము మాకు స్థానంబుగాఁ జెప్పఁబడినది. పిమ్మట నతనికి నమస్కరించి యచ్చటనుండి బయలుదేరి యిచ్చటికి వచ్చి యీవృక్షాగ్రంబును బొంది నిరాబాధకంబుగా నిచ్చట సుఖంబుగా నుంటిమి. ఓమునీశ్వరా! చిరకాలమునుండి సంపాదింపఁబడిన మాపుణ్యపుంజంబులిప్పుడు ఫలించినందున నిర్విఘ్నంబుగా మిమ్ములను జూచితిమి. ఓమహాత్మా! రాగాదిరోగంబులను నివర్తింపఁ జేయునది యగుటచే రసాయనమయంబైనట్టియు, తాపత్రయనివారకమగుటచేఁ జల్లనైనట్టియు జ్ఞానోపదేశంబునకు హేతువగుటచేఁ బరమానందదాయకమైనట్టియు, సాధుసమాగమ సూచకమయిన వెన్నెల కెనరిమానందింపఁజేయదు? సకలేంద్రియంబులను నిలిపిపెట్టి సత్పురు

షులు రావడమునకంటె చేతే క్షేమము లేదని తలంచితిని. ఓమహాత్మా! నేనుపొందఁబడిన యీ మాత్మ తత్త్వముగలవాఁడనైనప్పటికి మీదర్శనంబుచే శాంతించిన సమస్తాంతంబులుగల నాయొక్క జన్మంబిప్పుడు సఫలమైనది. సత్సంగమును సకలభయంబులను హరించుచున్నదిగదా యని పల్కి తిరిగి పాద్యార్ఘ్యాద్యుపచారములచే సంగి వసిష్ఠుఁడుండఁగా నతనితో నిట్లుపల్కెను. ఓవిహంగేశ్వర? నీవంటి సత్త్వవంతులును మహాబుద్ధిమంతులును నగు చిరంజీవులు కనుపించరు. నీవుమాత్రమె కనపించుచున్నావేమని యడుగఁగా నాభుసుండుండిట్లనియె. ఓమునీశ్వరా? మేమిచ్చటనిచ్చటయుండగా చాలకాలమతిక్రమించినది.

అనేకములైన బ్రహ్మాకల్పంబులు యుగంబులు కూడ నతిక్రమించిన పిమ్మట మాసోదరులందరును, తమతనువులను తృణమువలెనె విడిచి పరమపదంబునందైక్యమందిరి. ఎట్టిబలజీవులైన నెట్టిసత్పురుషులైన నెంతబలవంతులైన నామహాత్ముండగు కాలునిచే గ్రసింపఁబడకపోరని భుసుండుండు పలుకఁగానే నాభుసుండునితో తిరుగనిట్లుపల్కెను. ఓబుద్ధిమంత! కల్పాంతములయందు వాయువు అగ్ని జలము సూర్యులు తపించుచుండఁగా నీవు పరితపింపఁబడకుండనట్టి యుపద్రవంబులన్నిటి నెట్లు జీవించితివని నేనడుగఁగా భుసుండుండిట్లనియె. ఓమునీశ్వరా? కల్పాంతమందీ జగద్వ్యవహారమెప్పుడు శాంతించుచున్నదో అప్పుడు సన్మిత్రుని కృతఘ్నుఁడువలె నేనీగూడును విడిచిపెట్టుచున్నాను. నిశ్చలమయిన శరీరము సకలావయవంబులును గలవాఁడనై వాసనారహితమయిన జీవన్ముక్తునివలె తృణమువలె యేకల్పనలులేనట్లుగా నాకాశమునందే యున్నాను. 'దగ్ధప్రకృతిసర్వాంగం' అనే పాఠమందు జ్ఞానాగ్నిచే దహింపఁబడిన యవిద్యయును దాని కార్యంబులయిన కామసంకల్ప సంశయాదులుగల మనస్సువలెనె యున్నానని తాత్పర్యము. ప్రళయసమయంబున ద్వాదశాదిత్యులును ఒక్కమారుదయించి తపింపఁజేయుచున్నారో అప్పుడు నేంతరిక్షమందుండి వరుణసంబంధమయినధారణ ననఁగా వరుణుఁడనన్న భావనను బంధించి నిశ్చలబుద్ధిగలవాఁడనైయుండెదను.

అనఁగా, వరుణదేవుఁడు జలమందుండి తానున్నదో అండసంబంధమయిన వేఁడిమి యెట్లుగాఁ బొందకుండునో అట్లుగానే నేనువరుణభావనచే తన్మయత్వమును బొంది తపిస్తున్న సంతాపమును బొందకుండనుంటినని తాత్పర్యము. ప్రళయంబున సప్తవాయువులును పర్వతంబులను పెకలించేటట్లుగా నొక్కమారు విసరుచున్నవో అప్పుడు పర్వతసంబంధమయిన ధారణనుబంధించి యాకాశంబున నచలుండనైయుండెదను. అనఁగా భూమియందున్న పర్వతంబులే సంహరింపఁబడనినట్టిపుడు నాపర్వతంబులను పెల్లగించుటకే ప్రళయవాయువు ప్రకోపించుచున్నది. కావున నట్టివాయుసంబంధంబును బొందకుండనున్నట్టియు బ్రహ్మాండమునకు పైగానున్నట్టి యాకాశంబున సాధారణవాయువున్నందున నచ్చట పర్వతధారణనవలంబించి నిశ్చలుండనై యుండుచున్నానని తాత్పర్యము. మేరుగిరి మొదలుకొని సకలజగమున్ను ఎప్పుడేకార్ణవమగుచున్నదో అప్పుడు వాయుంధారణనవలంబించియాసముద్రముమీఁద నేసంచరించుచున్నాను. ఎప్పుడు ప్రళయమగుచున్నదో అప్పుడు బ్రహ్మాండము బహిర్భాగంబునందుండి బ్రహ్మాండావరణంబులయిన తత్త్వంబులనఁగా, పృథివి, జలము, అగ్ని, వాయువు ఆకాశము అహంకారము

మహాప్రళయ మంతటి యీరూపంబులయిన సప్తావరణంబులపైని విమలపదంబునందు సమాధ్యవస్థచే నుండుచున్నాను.

ఎప్పుడు బ్రహ్మదేవుఁడు సృష్టికార్యమందు ప్రవర్తించుచున్నాఁడో అప్పుడు తిరిగి సృజింపఁబడిన యీబ్రహ్మాండమును బ్రవేశించియీ గూటియందుండుచున్నాను. నాసంకల్పవశంబుననే ప్రతికల్పంబునను యీపర్వతశిఖరమందీ కల్పవృక్షంబుద్భవించుచున్నది. అని భుసుండుఁడు పల్కఁగా నేనిట్లు పల్కితిని. ఓపక్షీంద్రా! కల్పాంతంబులయందు ధారలచే నఖండముగా నీవిట్లుండుచున్నావో అతితర యోగులెందువలన నుండలేదని నేనడుగఁగా భుసుండుం డిట్లనియె. ఓబ్రహ్మాత్మక! పరమేశ్వరసంబంధమయిన నియతియనఁగా నియమనాత్మకమయినశక్తి యెవరికిని దాఁటశక్యముగాదుగదా. ఇదినావంటిజనునిచే భావింపఁదగినది. అన్యులచే నన్యప్రకారముగా భావింపఁదగినది.

అవఁగా నీశ్వరవాదులమతమిది. అన్యప్రకారమనఁగా నిరీశ్వరవాదులమత మెట్లంటె అవశ్యముగాఁ దగినది అతిక్రమింపశక్యముగాదు. ఏదియెట్లు కాదగినదో అది అట్లుగా నే యగుచున్నదని స్వభావము యొక్క నిశ్చయము. ఇదినిరీశ్వరవాదులమతమని తాత్పర్యము అని యిట్లు భుసుండుఁడు పల్కఁగా నేనిట్లడిగితిని. ఓపక్షీంద్రా! జ్ఞానమనఁగా మోక్షహేతువగు తత్వజ్ఞానమున్న విజ్ఞానమనఁగా విశేషశాస్త్రజ్ఞానము గల్గినట్టియు యోగయోగ్యచిత్తుఁడవును ధీరుండవునగు నీవు జగంబులయం దేయేవిచిత్రంబులు చూచితివో వానిని చెప్పుమని నేనడుగఁగా భుసుండుం డిట్లనియె. ఓమహాత్మా! యొకప్పుడు భూమియంతయు విస్తారమయిన శిలలతోఁగూడియున్న దేగాని వనవృక్ష గిరితృణలతాదులతోఁగూడియుండలేదు.

గడచిన కల్పాంతమందు భూమిదహింపఁబడిన పిమ్మట తిరుగ సృష్టిగాక మును పదునాలుగువేలసంవత్సరంబులవఱకు భూమి భస్మంబుచేఁ బూరింపఁబడియుండుట నేనెఱుంగుదును. ఒకకల్పంబున జగదాధారమయిన భూమి నాల్గుయుగంబులవఱకును పర్వతంబులచే వ్యాప్తమైయున్నది.

మఱియొక సృష్టియందు ఇట్లుగానే నాల్గుయుగంబులవఱకు వనవృక్షంబులచే నడుమలేకుండ వ్యాప్తమయియున్నది. మఱియొక చతుర్యుగపర్యంతము అగస్త్యమహాముని లేనందున నాక్కటి వింధ్యగిరిచేతనే వ్యాప్తమైయున్నది. మఱియొకసృష్టియందు సురాపానమును జేసి బ్రాహ్మణులున్ను సురాసవర్జితులగు శూద్రులున్ను స్వేచ్ఛగా సంచరించుచున్న కులస్త్రీలున్ను గల్గియుండుట నేనెఱుంగుదును. మఱియును చంద్రసూర్యాదుల జన్మంబును ఇంద్రోపేంద్రుల స్థితియు హిరణ్యాక్షుఁడు భూమినపహరింపఁగా వరాహరూపముచే హరియుద్ధరించుటయు మన్వంతరాభవము కల్పాంతమందు సోమకాసురునిచే నపహరింపఁబడిన వేదంబులను మత్స్యావతారంబుచే విష్ణుమూర్తి తీసికొని రావడమున్ను కవ్యంబు గావించుటకై మందరగిరిని సురాసురులు పెగలించుటయు నమృతంబుకొఱకు సముద్రంబును మథించుటయు రెక్కలుపుట్టకుండా శిశుత్వదశయందు గరుత్మంతుఁడుండుటయు సముద్రంబులు పుట్టుటయు నివి మొదలయిన కొద్దికాలముక్రింద జరిగిన వృత్తాం

తమలోని నాకన్న నయస్సుగలవారలచేఁ గూడ స్మరింపఁబడుచున్నవి. కావున వానిని నేను స్మరించుటకేమి విశేషమని పల్కి తిరిగి యిట్లనియె.

ఓ మహాత్మ! జగంబునందు బుట్టిన స్కందనారద పులస్త్యాంగిరస వ్యాస భృగు విఘ్నేశ సనత్కుమార పులహాత్రీంద్ర భృంగీశ గౌరీ లక్ష్మీ సరస్వతులు మొదలగువారున్ను నీవు మొదలగువారు స్మరింపఁదగినవారుగదా! ఇప్పటిసర్గములో వారిని స్మరించుటకేమి యాశ్చర్యము? బ్రహ్మమానసపుత్రుఁడవైన యోగీశ్వర! నీయొక్క యీజన్మము యెనిమిదవ జన్మము సుమా? ఈజన్మమందు బ్రహ్మపుత్రుఁడవై పుట్టిన నీవున్ను నాకున్ను యిప్పుడు సమాగమమగుచున్నదని పూర్వమే నేను గుర్తెఱుంగుదును. తక్కిన జన్మాంతరంబులయందు నీ [illegible] జన్మించితివంటేని చెప్పెదవినుము. ఒకజన్మమునందాకాశమువలనను ఒకజన్మమందు జలమువలనను యొకప్పుడు శైలమువల్లనున్ను మఱియొకప్పు డగ్నివలనను జన్మించితివి. ఇమసర్గంబులయందు దేశాగ్రస్థమైయుండఁగా సర్వసంతర్పణమయిన వేదంబులు మత్స్యావతారముచే గాకుండ కూర్మావతారముచేతనే యుద్ధరింపఁబడినవి. క్షీరవారిధి ద్వాదశవారంబు లమృతముకొఱకు మథింపఁబడినది. మూఁడుమాఱులు హిరణ్యాక్షుఁడు భూమిని గ్రహించికొని పోయెను. శ్రీహరి యాఱుపర్యాయంబులు రేణుకాపుత్రుఁడై జన్మించెను. నాలుకలియుగంబులాయెను. నాలుబుద్ధావతారంబులైనవి. ముప్పదిపర్యాయంబులు త్రిపురదహనంబులయినవి. రెండుపర్యాయంబులు దక్షునియాగంబు కొట్టఁబడినవి. పాశుపతాస్త్రమునకొఱకు నెనిమిది పర్యాయంబులర్జునునకు నీశ్వరునకు యుద్ధమయినది. బాణాసురునికొఱకు హరిహరులకు నెనిమిదిపర్యాయంబులు యుద్ధమయినది. ఒకానొక సమయాభావరూపమయిన కారణంబుచేఁ జంద్రమౌళివలన విష్ణుచక్రంబులు పదిపర్యాయంబులు కొట్టఁబడుటయెఱుంగుదుము.

మఱియు ప్రతియుగంబునందును జీవులబుద్ధులు హెచ్చుతగ్గులుగా నుండుటవలన వేదోక్తకర్మంబులయొక్కయు వేదాంగములయొక్కయు వేదపాఠంబులయొక్కయు భేదబాహుళ్యములోఁగూడిన వేదంబులనెఱుంగుదుము. అనఁగా కృతత్రేతాయుగంబులయందు పురుషులబుద్ధులు వృద్ధిపొందుటవల్లను ద్వాపరకలియుగంబులయందు పురుషుల బుద్ధులు క్షీణించుటవల్లను వేదంబులయొక్కయు వేదాంగపాఠంబులయొక్కయు భేదముగల్గుచున్నదని తాత్పర్యము. ఏకార్థముగల్గినట్టియు బహుపాఠంబులుగల్గినట్టియు పురాణసముదాయంబులు యుగాంతంబునందీలోకంబున విస్మృతంబులై ప్రతియుగంబునందున్ను తిరుగఁ నుత్పన్నములగుచున్నవి. జ్ఞానశాస్త్రంబైనట్టియు మిక్కిలి యాశ్చర్యంబులుగల రావణాది కథలతోఁగూడినట్టియు ప్రసిద్ధమగు రామాయణముకన్న వేఱైనట్టియు గ్రంథలక్షపరిమితమయిన రామాయణంబనెడి యితిహాసంబు నెఱుంగుదుము. ప్రసిద్ధరామాయణమును ఏవాల్మీకి రచియించెనో యతనిచేతనైనను లేక యతనికన్న నన్యుఁడైన వాల్మీకియనే మఱియొకనిచేతనైన రచియింపఁబడిన జ్ఞానశాస్త్రరూపమయిన యీరామాయణము యుగాంతమందు విస్మృతంబగుటచే నిప్పుడు పండ్రెండవపర్యాయము చేయఁబడినది. అనఁగా రామాయణకర్తయైన యే వాల్మీకిగలఁడో యతఁడు రామాయణ సాంప్రదాయప్రవృత్తికొఱకు పరమేశ్వరాజ్ఞచే తిరిగితిరిగి యావిర్భవించుచున్నారనియు, లేక మఱియొకజీవుఁడు తపోమహిమచే వాల్మీకి [illegible]ఁ బొంది

రామాయణ సాంప్రదాయమును ప్రవర్తింపఁజేయుచున్నాఁడనియు తాత్పర్యము. ఈ రామాయణ
ములో సమముగా లక్ష గ్రంథపరిమాణము గల్గినట్టియు, భారతమన్పేరు గల్గినట్టియు, పూర్వకల్ప
ప్రతిపాదితమయినట్టియు వ్యాసకృతమయిన రెండవ యితిహాసము యీయుగంబునందు విస్మృతమయిన
దని స్మరించుచున్నాను. అనఁగా గతించిన భారతంబుల నాలుగునని తాత్పర్యము. ఈ భాగవతం
బును వ్యాసునిచేతనైనను లేక వ్యాసులనే పేరుగల మఱియొకనిచేతనైనను రచియింపఁబడి యీ యు
గాంతంబున విస్మృతంబుగాఁగాఁ దిరిగి యిప్పుడు రెండవపర్యాయము చేయఁబడినది. రావణాదిరా
క్షసవధనిమిత్తము రాముఁడనే పేరుచే మాలోకమందవతరించగల విష్ణుమూర్తికి ఇదిపదకొండవ
జన్మము గాఁగలదు.

అనఁగా రామావతారంబుకన్న పూర్వమే రామాయణము ప్రవర్తించుటవ
లన నవతరింపఁగలఁడని గాఁగలదని చెప్పఁబడినదని తాత్పర్యము. భూభారహరణార్థమై వసుదేవ
గృహమందవతరించగల యావిష్ణుమూర్తికి ఇదిపదునెనవ జన్మము గాఁగలదు. ఈ జగన్మయమయినఁ
భ్రాంతి కల్పాంతమందు పోయేదియును సృష్టికాలమందుండేదియు గావున కలలందు బుద్బుదంబుల
వలె నున్నది.

అనిష్టమయినదనఁగా విచిత్రమయినయమీ నేత్రతీరిగానుండినట్టియు నదృష్టమయినదన
గా తిరుగా నుత్పన్నమగుచున్నందున నశించనట్టియు, అదృశ్యస్వరూపమయిన భ్రాంతి ఆత్మయం
దంతర్గతమయిన సంవిత్తనఁగా దృక్ జ్ఞానమేగావున జలమందు తరంగమువలె చంచలించుచు నుత్ప
త్తిలయంబుల నొందుచున్నది. మఱియుగడచిన బ్రహ్మకల్పమందు ఉత్తరదిక్కు యీవైపుననుండ
క మఱియొకవైపున నుండేది. ఈ మేరువున్న యిప్పటినుండక మఱియొక స్థలమందుండేది. సూర్యా
దిగ్రహసంచారమువల్లను మేరాది మర్యాదాపర్వతంబులస్థితివల్లను దిక్కులు ఏర్పాటుగానున్నవి.
అట్టిమేర్వాదిస్థితి వేఱుగానున్నప్పుడు దిక్కులున్ను వేఱుగానేయున్నవని తాత్పర్యము. కలియుగం
బునందు కృతయుగాచారంబును కృతయుగంబునందు కలియుగస్థితియు త్రేతాయుగద్వాపరయుగం
బులయందున్నట్లువ్యత్యయముగాను గడుచుటయు నెఱుంగుదును. ఓ శ్రీరామచంద్రా? విస్మృతములైనవా
లతో నీ జిజ్ఞాసకొఱకు నాచేనిట్లు చెప్పఁబడియె. ఎట్లంటే. ఓ విహంగరాజా! ఈ జగత్తునం
దు సంచరించుచుండఁగాను వ్యవహరించుచుండఁగాను వారి దేహంబులను మృత్యువిట్లు
బాధించకుండనున్నవని యెఱుఁగఁగా సాధుసుండుండిట్లనియె. సర్వజ్ఞుండవైన గరుడా బ్రహ్మకల్పో
త్తమ! నీవన్నియు తెలిసినవాఁడవైనప్పటికిన్ని ప్రభువులు భృత్యులను తిరుచుగా మాట్లాడించును
గావున బ్రహ్మజిజ్ఞాసచేసినట్లడుగుచున్నావు.

జిజ్ఞాస.

విద్వాంసులాజ్ఞాపించిన కార్యముచేయుటకే వారినారాధించుటయని చెప్పుచున్నాను
నీవు సర్వజ్ఞుండవైనను ఎఱుఁగనివానివలెనడుగుచున్నావో అందువలన చెప్పుచున్నాను వినుము.

ఓమునీశ్వర! రాగద్వేషాదిదోషంబులనెడి మహాపాపంబులతోఁగూడిన వాసనలనెడి తంతుసంతతి యెవని హృదయంబునఁ గూర్పఁబడదో వానిని మృత్యువు సంహరింపదు.

పుత్రమిత్రాది విషయములైన విశ్వాసంబులనెడి వృక్షంబులకు కంపంబులైనట్టియు సకల దేహంబులనెడి లతలకు చెదపురుగులైన మహాదుఃఖంబులెవనిబాధింపవో వానిని మృత్యువుబాధింపదు. శరీరంబులనెడి వృక్షంబులకు సర్పంబువలె తాపహేతువులైన ఆకాంక్షాశేషంబులు చింతలచే నషింపఁబడిన శిరస్సులయందున్న పడగలుగలవై యెవని హృదయంబును దహింపవో వానిని మృత్యువుసంహరింపదు. అనఁగా నానారూపంబులైన సర్పంబులకు చింతలే శిరోభాగమందున్న పడగలని తాత్పర్యము.

అట్లుగాపున శరీరంబులనే వృక్షంబులయందు చింతలనే పడగలనుండి వెలుగొందెడి యాశలనెడిసర్పంబులెవని హృత్పద్మంబులను దహింపవో వానిని మృత్యువుసంహరింపదనిభావము. అంధకారబంధురమై చేయఁబడిన హృదయాకాశంబుగలదైనట్టియు కామక్రోధవికారంబులవలనఁ బుట్టినట్టిచింతలు ఏకసమాధినిష్ఠమైన యెవనిచిత్తంబును హింసింపవో వానిని మృత్యువు సంహరింపదు.

రాగద్వేషంబులనెడి విషయంబులచేఁ బాహ్యములైనట్టియు మనస్సనెడిబిలమునందున్న లోభమనే సర్పంబు యెవనిభక్షించదో వానిని మృత్యువుసంహరింపదు. నిశ్శేషంబుగా పానముసేయఁబడిన వివేకమనెడి జలముగలదైనట్టియు శరీరంబనెడి సముద్రంబునకు బడబాగ్నియైన కోపము యెవని దహింపదో వానిని మృత్యువు సంహరింపదు. మిక్కిలి కఠినమయినతిలయంత్రము అత్యున్నతమైన తిలరాశినివలె వ్యాకులచిత్తుఁడైన యేపురుషుని కామముఁ పీడింపదో వానిని మృత్యువుబాధింపదు. వాక్షేప్యగల యెవనిచే పరమపావనమైనపరబ్రహ్మమందు చిత్తవిశ్రాంతియనఁగా చిత్తమునకు తన్మయత్వముపొందఁబడుచున్నదో వానిని మృత్యువు హింసింపదు.

ఓమునీశ్వర? మృత్యువెట్టుగా బాధించదని నీవడిగిన ప్రశ్నకెవనియంతఃకరణంబున దోషంబులుండవో వానిని బాధించదని చెప్పఁబడెను. అట్టిదోష నివృత్తియెట్లగునంటివేని యట్టియుపాయమును జెప్పెదవినుము.

మృత్యుబాధను పోగొట్టుటకు దోషనివృత్తికి యుపాయము.

సంసారమనేవ్యాధికి హేతువులయిన యీపూర్వోక్తంబులగు మహాదోషంబులు ఏకవస్తువునందు సమాధియుక్తమయిన చిత్తముగలవానిని యించుకంతైనను బాధింపవు.

ఆధి వ్యాధులవలన నుత్పన్నమైనట్టియు దానపుత్రాదివ్యామోహంబులచే వృద్ధిపొందింపఁబడినట్టి దుఃఖజాలంబులున్ను ఏకవస్తుసమాధియుక్తచిత్తంబును హింసింపఁజాలవు. దురర్థంబులనెడి సంసారస్థితికి కారణంబులగు సంపదలున్ను మహారంభముఁగనెడి యాసంపదలకొఱకైన ఉద్యమంబులున్ను మర్గణంబులనెడి తదనుకూలంబులయిన శౌర్యాదులు మరి హృత్తంబులనెడి.

త్యాగభోగాదిపరిగ్రహంబుల వలన పాపగళనంబులచేఁ గీర్తింపఁబడిన కీర్తులున్ను సువ్యక్తములు నాడికరచిత్తరంజకంబులయిన క్రమంబులున్ను అనఁగా సిద్ధిప్రాప్తిస్థలున్ను ఇవన్నియు నాకవస్తువునందు సమాధియుక్తమైన చిత్తముగలవానిని హింసింపఁజాలవు.

మఱియెవరిని హింసింపకున్నవనిన విక్షేపయుక్తచిత్తుండైన సంసారిని హింసించుచున్నవని తాత్పర్యము.

చిత్తసమాధికి విషయంబగు వస్తువుయొక్క—

నిరూపణము.

ఏయేకవస్తువునందు సమాధియుక్తచిత్తుని యేదోషంబులున్ను బాధింపవని చెప్పఁబడినదో అట్టి చిత్తసమాధివిషయంబగు వస్తువును జెప్పెదవినుము.

ఏవస్తువు మోహకారణంబగుటచే హితమైనదో ఏది నిగళితమైన భ్రమలుగలదో ఏది ఉపాధిరహితమైనదో యేది దుష్టేచ్ఛలులేనిదో ఏదిసత్యమైనదో అట్టివస్తువనఁగా బ్రహ్మంబునందు మనస్సును నిలుపవలయును. ఇట్లు చేసినట్లైతే మనోదోషంబులు సంభవింపవు. అట్టిదోష కాలుష్యములేనందున మృత్యుభయమును గలుగదు.

మఱియు చిరకాలముభయపడుటకు హేతువైనట్టియు అప్రామాణికమైన భేదమనెడిపిశాచముచే నేవస్తువు స్పృశింపఁబడదో అనఁగా శ్రుత్యుక్తప్రకారంబుగా బ్రహ్మంబుఏకవస్తువేగాని రెండవవస్తువు కలిగినదని తాత్పర్యము.

మనస్సును అట్టిబ్రహ్మపరంబుగాఁ జేయవలయును. సర్వదుఃఖంబులను నశింపఁజేసెడియాత్మచింత మీవంటిసత్పురుషులకు సుఖంబుగాఁ బొందఁదగినదిగాని మావంటిమందబుద్ధిగలవారలకుఁ బొందశక్యముగాదు ఎందువల్లనంటే.

—○—

ప్రాణచింత.

సకలదృశ్యకల్పన నతిక్రమించినట్టియు నుత్కృష్టమైనకోటి నాశ్రయించినట్టి యీయాత్మపదంబును సామాన్యబుద్ధిగలవారలెట్లు పొందెదరు. అట్లాత్మచింతదుష్ప్రాప్యమైనది కావున నీయాత్మ చింతతో సమానమైన ప్రాణచింతనాచేత నాశ్రయింపఁబడినది.

ఎట్లంటే. ఆయాత్మచింతతో సమానములయినట్టియు నందువల్లనే ఆయాత్మచింతకు సఖులయిన వివిధోపాసనలలో నొకటైనట్టియు సకలదుఃఖంబులను పోగొట్టినట్టియు సకలసౌభాగ్యంబులను వృద్ధిబొందించునట్టియు నీలోకమందు చిరజీవిత్వమునకు కారణమైనప్రాణచింత నాచేత నా-